ఉపనిషత్తులు

# ప్రశ్నోపనిషత్తు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!



మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

గురుభ్యోనమః.

# ప్రశ్నోపనిషత్తు

అనుభూతిప్రకాశ, ఆత్మపురాణ వివరణసహితము.

అథర్వవేదాంతర్గతము.

శ్రీమచ్ఛంకరభగవత్పాదభాష్యము ననుసరించి

శ్రీ కనుపర్తి మార్కండేయశర్మగారిచే

వ్రాయఁబడిన

ఆంధ్రటీకాతాత్పర్యవివరణములుగలది.

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్ వారిచే

ప్రకటితము.

1932.

ముండకోపనిషద్వివరణము నొనర్చినదియు సంగ్రహాముగ నిట తెలుపుచున్నాడను.

## ముండకోపనిషత్తు – ప్రశ్నోపనిషత్తు.

౧. మంత్రాత్మకమగు ముండకోపనిషత్తున [illegible] విద్యలు పరాపరవిభేదముచేత ద్వివిధమనియు, అందపరావిద్య ఋగ్వేదాదికమనియు, మఱియు కర్మరూపము, ఉపాసనారూపమనియు మున్నగు విషయములు "ద్వేవిద్యే వేదితవ్యే ఇతిహాస్మ యద్బ్రహ్మవిదోవదంతి పరాచైవాపరాచ." (ముండ. ౧-౧ ౪,) తత్రాపరా ఋగ్వేదోయజుర్వేదస్సామవేద శ్శిక్షాకల్పో వ్యాకరణం నిరుక్తం ఛందోజ్యోతిషమితి) (ముండ. ౧.౧-౫) అను మంత్రములందు చెప్పఁబడినవి. ఈకర్మోపాసనలు రెంటికి ఫలము వైరాగ్యమూలకముగ బ్రహ్మమును పొందించు యను విషయము ప్రథమప్రశ్నయందు తెలుపఁబడినది.

౨-3. ఉపాసనారూపమగు అపరావిద్యకు [illegible] చిన విషయములు ద్వితీయ, తృతీయప్రశ్నలందు తెలుపఁబడినవి. కర్మరూపమగు అపరావిద్యయొక్క వివరణము కర్మకాండయందే విశేషించి కలదు కావున ఇచ్చట ఉపేక్షింపఁబడినది.

౪. "అథ పరాయయాతదక్షరమధిగమ్యతే" (ముండ. అని ఉపనిషత్ప్రమాప్తివలను చె[illegible]

ను మంత్రద్వయముయొక్క వివరణము చతుర్థప్రశ్నయందు
ెలుపఁబడినది.

౫. ప్రణవో ధను శ్శరో హ్యాత్మా. ముండ. ౨-౨-౪.

అను మంత్రమునందు ప్రతిపాదింపఁబడిన ప్రణవోపాసనము యొక్క వివరణము పంచమప్రశ్నయందు చేయఁబడినది.

౬. ఏతస్మా జ్జాయతే ప్రాణః. ముండ. ౨-౧-3.

అను మంత్రమునందు తెలుపఁబడినవిషయము, మఱికొన్ని ఇతరవిషయములును షష్ఠప్రశ్నయందు తెలుపఁబడినది.

---

శ్రీమన్నారాయణావతారులగు వ్యాసభగవానులవారి చేత ఉపనిషన్మంత్రార్థసమన్వయార్థము రచింపఁబడిన శాస్త్రమును ఉత్తరమీమాంసయని చెప్పెదరు. దీనికే బ్రహ్మసూత్రములనియు పేరు. ఈబ్రహ్మసూత్రములం దీప్రశ్నోపనిషదుక్తములగు కొన్ని మంత్రములు విషయవాక్యములుగ పరిగ్రహింపఁబడియున్నవి.

౧. సూ. శ్రుతోపనిషత్కగత్యభిధానాచ్చ.

బ్రహ్మసూత్రము. (౧-౨-౧౬.) నందు

మం. అథోత్తరేణ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా...న్నపునరావర్తంతే. ప్రశ్నో. ౧-౧౦. మంత్రమున్నూ.

౨. సూ. ఈక్షతికర్మవ్యపదేశాత్సః. బ్రహ్మ. ౧-3-౧3 నందు

మం. ఏతద్వై సత్యకామ పరంచాపరంచ...మన్వేతి.

ప్రశ్న. ౫-౨.

మం. యఃపునరేతం త్రిమాత్రేణ...మీక్షతే. ప్రశ్న ౫-౫.
అను మంత్రములున్నూ

3. సూ. దహరఉత్తరేభ్యః. బ్రహ్మ. ౧-3-౧౪. నందు
మం. సఏతస్మాజ్జీవఘనాత్. ప్రశ్న. ౫-౫. అనుమంత్రమున్నూ

౪. సూ. కారణత్వేనచాకాశాదిషు యథావ్యపదిష్టోక్తేః.
బ్ర. ౧-౪-౧౪ నందు
మం. సప్రాణమసృజతప్రాణాత్ ౬-౪ మంత్రమున్నూ

౫. సూ. అవస్థితి వైశేష్యాదితి చేన్నాభ్యుపగమాద్ధృదిహి.
బ్రహ్మ. ౨-3-౨౪. నందు
మం. హృది హ్యేష ఆత్మా. 3-౬ మంత్రమున్నూ

౬. సూ. అత ఏవచసర్వాణ్యను. బ్రహ్మ. ౪-౨-౨ నందు
మం. తస్మాదుపశాంత తేజాః. 3-౯ మంత్రమున్నూ

౭. సూ. తానిపరే తథా హ్యాహ. బ్రహ్మ. ౪-౨-౧౫.
౮. సూ. అవిభాగేవచనాత్. బ్రహ్మ. ౪-౨-౧౬. } లందు

మం. ఏవమేవాస్యపరిద్రష్టురిమాః......అమృతోభవతి.
ప్రశ్న. ౬-౫. మంత్రమున్నూ పరిగ్రహింపఁబడినవి.

## ప్రశ్నోపనిషత్తు — వివరణగ్రంథములు.

మాతాపితృసహస్రముకంటె వేయిరెట్లు మానవుల యందు హితబుద్ధిగల భగవతియగుశ్రుతి సకలప్రాణులకు అధి

కారతారతమ్యము ననుసరించి తెలుపఁదగిన విషయములను వేదమంత్రముల ద్వారాబోధించియు, మఱల తదర్థమును సాధకులగువారలలో పలువు రెఱుంగఁగలరో లేరో యని తలంచి మంత్రవ్యాఖ్యారూపమగు బ్రాహ్మణభాగమునుకూడ నెట్లు ప్రకటించెనో అట్లే మంత్రబ్రాహ్మణాత్మకమగు వేదార్థము నెఱుంగ అసమర్థులగు వారికి సులభముగ వేదార్థము నెఱుంగుటకు మహర్షియగు వేదవ్యాసులవారు పురాణముల నొనర్చిరను విషయము సుప్రసిద్ధమేకదా, అట్లే పూర్వాశ్రమమునందు మాధవాచార్య నామముచేత విజయనగరసామ్రాజ్యమును దక్షిణహిందుస్థానమునందునిర్మించి వైదికమతమును విమతస్థుల వారికిలోనుగాకుండునటుల కాపాడిన మహానుభావుఁడే యత్యాశ్రమమును స్వీకరించి విద్యారణ్య నామమును ధరించి పంచదశ్యాద్యనేక వేదాంతగ్రంథములను, అష్టోత్తరశతోపనిషత్తులకు వ్యాఖ్యను సలుపుటయేగాక అనుభూతి ప్రకాశికయనువేర శ్లోకరూపముగ ఉపనిషద్వివరణము నొనర్చిరి. అట్లే విద్యారణ్యులవారి గురువులగు శ్రీమచ్ఛంకరానందులవారు ఆత్మపురాణ మనువేర శ్లోకరూపముగ ఉపనిషత్తులకు వివరణము నొనర్చిరి. ఈరెండు గ్రంథముల నింతవఱకు కాంధ్రాక్షరములం దెవ్వరున్నూ ముద్రించియుండక పోవుటచేత వాని నీగ్రంథమునందు కడపటచేర్చితిని. తద్గ్రంథము ద్రాక్షాపాకముగ సకృత్పఠనమాత్రముచేతనే అర్థమును సులభముగ ప్రకటించుచుండుటచేత దీనిని

శ్లాఘించి వ్రాయుట అనావశ్యకము.

౧. అనుభూతిప్రకాశము:— విద్యారణ్యకృతము. ఇందు సప్తమాధ్యాయమునందు ప్రశ్నోపనిషద్వివరణము గలదు.

౨. ఆత్మపురాణము:— శ్రీమచ్ఛంకరానందకృతము. ఇందు సప్తదశాధ్యాయమునందు ప్రశ్నోపనిషద్వివరణము గలదు.

☞ ఈ యధ్యాయములు రెండున్ను ఈగ్రంథాంతమున చేర్పఁబడియున్నవి. చూ. ౧౩౪-౧౫౨ పుటలు.

3. బ్రహ్మగీత = ఇది స్కాందపురాణాంతర్గతమగు సూతసంహితయందు గలదు. ఈబ్రహ్మగీతయందు ౧౨ అధ్యాయములు గలవు. ౭-వ అధ్యాయమునందీప్రశ్నోపనిషద్వివరణము గలదు.

సంస్కృతాంధ్రగ్రంథములను చక్కఁగా సంస్కరింపించి ముద్రించి విద్యావ్యాప్తిని సులభముగ నొనర్చుచున్న శ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారియొక్క అధికారులగు శ్రీయుత వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారు పరమేశ్వరుని యనుగ్రహామువలన ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండ, మాండూక్య, తైత్తిరీయోపనిషత్తులను టీకాతాత్పర్యవివరణములతోడను ముద్రించిరి. శ్వేతాశ్వతరోపనిషత్తులను ముద్రించుచున్నారు. ఛాందోగ్య, బృహదారణ్యకోప

నిషత్తుల నిట్లే ముద్రింపఁగలరు. ఇదివఱకు ఆంధ్ర మహాజనులు శ్రీవావిళ్లవారి ముద్రితగ్రంథములను పరిగ్రహించి ప్రోత్స హించుచున్నట్లే ఇతోఽప్యధికముగ ప్రోత్సాహము నొసర్తు రని విశ్వసించుచున్నాను.

ఆంగీరస సం॥
కా॥ర్తిక శు ౪ బుధవారము.

ఇట్లు,
కనుపర్తి మార్కండేయశర్మ.

# ప్రశ్నోపనిషత్తు

# విషయసూచిక.

## ప్రథమప్రశ్నము - పుటలు ౧-౩౧.


| మంత్రము. | విషయము. | పుట |
|---|---|---|
| | పూర్వ శాంతిపాఠమంత్రములు. | ౧-౪ |
| ౧. మం. | సుకేశాదిమహర్షిషట్కము బ్రహ్మవిద్యాజిజ్ఞాసతో పిప్పలాదమహర్షి సమీపమునకు వచ్చుట. | ౪-౬ |
| ౨. మం. | పిప్పలాదమహర్షి బ్రహ్మవిద్యార్థము శరణుచొచ్చిన మహర్షి షట్కమును ఒక్కసంవత్సరము మఱల బ్రహ్మచర్య పూర్వకముగ గురుకులవాసము చేసిన తరువాత వారికిగల సందేహములను అడుగవలయునని ఆజ్ఞాపించుట. | ౬, ౮ |
| ౩. మం. | సంవత్సరకాలము గురుకులవాసము చేసినతరువాత కాత్యాయనుఁడగు కబంధియనువాఁడు ప్రాణులెవ్వనివల్లనుండి పుట్టుచున్నారని పిప్పలాదమహర్షిని ప్రశ్నించుట. | ౯ |
| ౪. మం. | హిరణ్యగర్భుఁడను ప్రజాపతియే ప్రాణులను సృష్టింపవలయునని తలంచి రయిప్రాణములను మిథునమునుసృజించి తద్ద్వారా ప్రపంచము సృజించెనని పిప్పలాదమహర్షి తెలుపుట. | ౧౦, ౧౧ |
| ౫-౮ మం. | సృష్టికి కారణభూతములగు రయిప్రాణములనుగూర్చి శ్రుతి | |

| మంత్రము. | విషయము. | పుట. |
|---|---|---|
| | యే సూర్యాచంద్రాదిరూప మిథునమునుగూర్చి ఉపన్యసించుట. | ౧౨-౧౭ |
| ౯ మం. | దక్షిణాయన (ధూమాది) మార్గము ఇష్టాపూర్తకర్మలు మున్నగువాని వివరణము. | ౧౭-౨౦ |
| ౧౦ మం. | ఉత్తరాయణ (అర్చిరాది) మార్గము. | ౨౦-౨౨ |
| ౧౧. మం. | సంవత్సరాత్మకుఁడగు ఆదిత్యుని వర్ణనము | ౨౩,౨౪ |
| ౧౨. మం. | మాసాత్మకుఁడగు ప్రజాపతియొక్క వర్ణనము. | ౨౪,౨౫ |
| ౧౩. మం. | అహోరాత్రాత్మక ప్రజాపతివర్ణనము. | ౨౬,౨౭ |
| ౧౪. మం. | అన్నాత్మక ప్రజాపతివర్ణనము. | ౨౭ |
| ౧౫,౧౬. మం. | ప్రజాపతివ్రత ఫలకథనము. | ౨౮-౩౦ |
| | ఈ ప్రశ్నార్థమును తెలిపెడి ఇతరగ్రంథభాగము. | ౩౧ |

## ద్వితీయప్రశ్నము - పుటలు ౩౨-౫౦.

| | | |
|---|---|---|
| ౧. మం. | భార్గవుఁడగు వైదర్భియనువాఁడు ఈదేహమును కాపాడువారెందఱు? వారిలో శ్రేష్ఠుఁడెవ్వఁడు అని పిప్పలాదుని ప్రశ్నించుట. | ౩౨ |
| ౨. మం. | పిప్పలాదుఁడు ఆఖ్యాయికాపూర్వకముగ సమాధానమొసంగఁదలఁచి ఆకాశాది పంచభూతేంద్రియాభిమానదేవతలు మేమే యీ దేహమును కాపాడుచున్నామని పరస్పరము కలహించుట. | ౩౩-౩౫ |
| ౩. మం. | భూతేంద్రియాభిమానిదేవతల కలహమునుగాంచి ప్రాణదేవత మీలో ఎవ్వరున్నూ దేహమును ధరించుటలేదు, నేనే దరించుచున్నానని చెప్పుట. | ౩౬,౩౭ |

| మంత్రము. | విషయము. | పుట. |
|---|---|---|
| ౪. మం. | ప్రాణదేవతచెప్పిన విషయమును భూతేంద్రియాభిమాన దేవతలు విశ్వసింపకపోవుటచేత వారికి విశ్వాసము కలిగించునిమిత్తము ప్రాణదేవత తాను దేహమునుండి బయటికివెళ్ల దలచగనే భూతేంద్రియములు వివశములయి ప్రాణదేవతయందు విశ్వాసముకలిగి ప్రాణదేవతను స్తుతించుట. | ౩౭,౩౮ |
| ౫-౧౩. మం. | భూతేంద్రియాభిమానదేవతలు ప్రాణదేవతను కొనియాడుట. | ౩౮-౫౦ |

## తృతీయప్రశ్నము - పుటలు ౫౧-౬౯.

| మంత్రము. | విషయము. | పుట. |
|---|---|---|
| ౧. మం. | ఆశ్వలాయన గోత్రోత్పన్నుఁడగు కౌసల్యుఁడు ప్రాణదేవత ఎట్లుపుట్టును? ఈ దేహమునం దెట్లు ప్రవేశించును? దేహమునం దెట్లుండును? దేహమునందుండి యెట్లుపోవును, బాహ్యమగు అధిభౌతిక, అధిదైవిక జగత్తుల నెట్లు ధరించును? అధ్యాత్మజగత్తు నెట్లు ధరించును? అని పిప్పలాదుని ౬ ప్రశ్నలనడుగుట. | ౧౫-౧౩ |
| ౨. మం. | కౌసల్యుఁడడిగిన ప్రశ్నలకు ఉత్తరమునొసంగుట. | ౫౩,౫౪ |
| ౩. మం. | కౌసల్యుఁడడిగిన మొదటి రెండుప్రశ్నలకు సమాధానము. | ౫౪-౫౬ |
| ౪,౫,౬.మం. | ,, మూడవప్రశ్నకు సమాధానము. | ౫౬-౬౯ |
| ౭. మం. | ,, నాల్గవప్రశ్నకు సమాధానము. | ౬౧,౬౨ |
| ౮. మం. | ,, ఐదవప్రశ్నకు సమాధానము | ౬౨,౬౪ |
| ౯,౧౦.మం. | ,, ఆఱవప్రశ్నకు సమాధానము. | ౬౪-౬౬ |

మంత్రము. విషయము. పుట.

౧౧,౧౨. మం. ప్రాణవిషయకమగు విజ్ఞానము నెఱింగినవానికి లభించునట్టిఫలము తృతీయప్రశ్నమునకు సంబంధించిన యితర గ్రంథభాగము. ౬౯


## చతుర్థప్రశ్నము - పుటలు ౭౦-౧౦౧.


౧. మం. ౧. గర్గగోత్రోత్పన్నుఁడగు సౌర్యాయణి దేహమునందుగల ఇంద్రియములలో ఏయింద్రియములు నిద్రించుచుండు ను? ౨. ఏ యింద్రియములు మేల్కొనియుండును? ౩. స్వప్నమును చూచువాఁడెవ్వఁడు? ౪. నిద్రాసుఖము ననుభవించువాఁ డెవ్వఁడు? ౫. జాగ్రత్స్వప్నవ్యాపారము లుడిగియున్నసమయమునందు తత్తదింద్రియాధిష్ఠాన దేవతలు ఎచ్చట విశ్రమించియుండును? అని పిప్పలాదుని ప్రశ్నించుట. ౭౦-౭౪

౨. మం. ౧-వ ప్రశ్నకు సమాధానము. ౭౪-౭౭

౩. మం. ౨-వ ప్రశ్నకు సమాధానము. ౭౭-౭౯

౪,౫ మం. ౩-వ ప్రశ్నకు సమాధానము. ౮౩-౯౦

౬. మం. ౪-వ ప్రశ్నకు సమాధానము. ౯౦-౯౨

౭,౮. మం. ౫-వ ప్రశ్నకు సమాధానము. ౯౨,౯౭

౯,౧౦.మం. ఆత్మస్వరూపనిర్ణయాదికము. ౯౭-౧౦౦

౧౧. మం. ఆత్మస్వరూప విజ్ఞానఫలము. ౧౦౦

ఈ ప్రశ్నకు సంబంధించిన ఇతర గ్రంథభాగము. ౧౦౧

మంత్రము. విషయము. పుట.

## పంచమప్రశ్నము - పుటలు ౧౦౨-౧౧౪.

౧. మం. శిబిపుత్త్రుఁడగు సత్యకాముఁడు ప్రణవోపాసనమువలన కలిగెడి ఫలమేమియని పిప్పలాదుని ప్రశ్నించుట. ౧౦౨-౧౦౪

౨. మం. ప్రణవము-(ఓంకారము) పరాపరబ్రహ్మములు రెంటికిని ప్రతీకమనియు, దీనిని ఎట్టిభావముతో ఉపాసించునో అట్టిఫలమును సాధకుఁడు పొందుననియు నిరూపించుట. ౧౦౪-౧౦౬

3. మం. ఏకమాత్రప్రణవోపాసనమువలన కలిగెడి ఫలము. ౧౦౭,౧౦౮

౪. మం. ప్రణవద్వితీయ మాత్రోపాసనమువలన కలిగెడి ఫలము. ౧౦౮,౧౦౯

౫. మం. మాత్రాత్రయసమన్విత ప్రణవోపాసనమువలన కలిగెడి ఫలము. ౧౦౯-౧౧౧

౬,౭. మం. ప్రణవోపాసనమువలన కలిగెడి ఫలము. ౧౧౧

## షష్ఠప్రశ్నము - పుటలు ౧౧౫-౧౧3.

౧. మం. భరద్వాజునిపుత్త్రుఁడగు సుకేశుఁడు షోడశకళుఁడగు పురుషుఁడనఁగా నెవ్వఁడని పిప్పలాదుని ప్రశ్నించుట. ౧౧౫,౧౧౯

౨. మం. ఆ షోడశకళావిశిష్టుఁడగు పురుషుఁ డీదేహమునందే యున్నాఁడని పిప్పలాదుఁడు సమాధానము చెప్పుట.

3. మం. ఏదియున్నప్పుడు నే నీ దేహమునం దుంటున్నాఁడను,

మంత్రము. విషయము. పుట.

ఏదిలేనప్పు డీ దేహమునందుండి నేను బయిటికి వెడలి పోవుచున్నాను అని పరమేశ్వరుఁ డాలోచించుట. ౧౧౯-౧౨౦-౧౨౩.

౪. మం. పరమేశ్వరుఁడు ప్రాణాదిషోడశకళలను సృష్టించుట. ౧౨౩-౧౨౬

౫. మం. షోడశకళలకు పరమేశ్వరునకుఁగల సంబంధము. ౧౨౬-౧౨౯

౬. మం. షోడశకళావిశిష్టుఁడగు పురుషుని తాను జీవించియున్న కాలమునందే సాధకులెఱుంగవలయునని నిరూపించుట. ౧౨౯,౧౩౦

౭. మం. పిప్పలాదుఁడు సమాధానముచెప్పి ఇంతకంటె తెలుసు కొనఁదగిన విశేషములేదని జిజ్ఞాసులయి తనకడకువచ్చిన మహర్షులకు చెప్పుట. ౧౩౦,౧౩౧

౮. మం. పిప్పలాదుఁ డుపదేశించిన బ్రహ్మవిద్యను గ్రహించిన సుకేశాదిమహర్షి షట్కము సంతుష్టాంతరంగముతో ఆచార్యుఁడగు పిప్పలాదుని స్తుతించుట. ౧౩౧,౧౩౨

ఉత్తరశాంతిపాఠము. ౧౩౨

షట్ప్రశ్నకుసంబంధించిన ఇతర గ్రంథభాగము. ౧౩౩

---

౧. శ్రీమద్విద్యారణ్యులవారు ఉపనిషత్తులను వివరణముగ నొనర్చిన అనుభూతిప్రకాశికయను గ్రంథమునందు ప్రశ్నోపనిషత్తునకు వివరణరూపమగు సప్తమాధ్యాయము. ౧౩౪-౧౪౧

| మంత్రము. | విషయము. | పుట. |
|---|---|---|
| ౨. | శ్రీమచ్ఛంకరానందులవారు ఉపనిషత్తులకు వివరణరూపముగ నొనర్చిన ఆత్మపురాణగ్రంథమునందు ప్రశ్నోపనిషత్తునకు వివరణభూతమగు సప్తదశాధ్యాయము. | ౧౮౨-౧౫౨. |

శ్రీ గురుభ్యో నమః హరిః ఓమ్.

# ప్రశ్నోపనిషత్తు.

(అథర్వవేదాంతర్గతము)

## ఆంధ్రటీకాతాత్పర్య వివరణసమన్వితము.

### ప్రథమ ప్రశ్నము.

పూర్వశాంతి పాఠమంత్రములు.

ఓం భద్రం కర్ణేభి శ్శృణుయామ దేవాః
భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః,
స్థిరై రంగై స్తుష్టువాగ్ంస స్తనూభిః
వ్యశేమ దేవహితం యదాయుః. ౧

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః
స్వస్తి నః పూషా విశ్వవేదాః,
స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః
స్వస్తి నో బృహస్పతి ర్దధాతు. ౨

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

పద. భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యేమ అక్షభిః యజత్రాః, స్థిరైః అంగైః తుష్టువాంసః తనూభిః వ్యశేమ దేవహితం యత్ ఆయుః. ౧

స్వస్తి నః ఇంద్రః వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః,
స్వస్తి నః తార్క్ష్యః అరిష్టనేమిః స్వస్తి నః బృహస్పతి దధాతు. ౨
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

టీక. దేవాః = ఓయింద్రాదిదేవతలారా! (వయం = ఆచార్యాంతేవాసులమగుమేము) కర్ణేభిః = మాశ్రోత్రేంద్రియములచేత, భద్రం = శ్రుతిస్మృతివాక్యరూపమగు మంగళశబ్దసమూహమును, శ్రుణుయామ = విందముగాక! (మీయనుగ్రహమువలన యెల్లప్పుడు వేదాంతవాక్యజాతమును ఆలకించుచుందుముగాక. ఇటుల సద్గ్రంథశ్రవణ, తదర్థమనన, తదనురూపాచరణములచేత) యజత్రాః=పూజనీయులమైన(మేము), అక్షభిః=నేత్రములచేత, భద్రం = మంగళప్రదకృత్యజాతమును, పశ్యేమ = చూచెదముగాక. అంగైః=చక్షురాదులును హస్తపాదాదికములును అగు అవయవములచేతను, తనూభిః=అవికలములగు శరీరములచేతను (కూడికొనియున్న మేము), తుష్టువాంసః=మీసంబంధమైన స్తుతినిచేయుచున్నవారమై, దేవహితం=భగవంతునిచేత మాకొసంగఁబడిన, యత్=ఏ, ఆయుః=(౧౧౬ యే,లేక ౧౨౦. సం. పరిమాణమోగల సంపూర్ణమయిన) ఆయుస్సుగలదో, తత్=ఆ (సంపూర్ణమయిన) ఆయుస్సును, వ్యశేమ=(అకాలమృత్యు, రోగ,భయాదికములవలన ఆయుర్విహీనులముగాక) చక్కఁగా పొందెదముగాక. ౧

టీ. వృద్ధశ్రవాః = మహాత్ములచేత శ్రుతిస్మృతిపురాణములందు కొనియాడఁబడిన మహిమగల యింద్రుఁడు,నః=(శిష్యాచార్యులమగు)మాకు, స్వస్తి=(వేదాంతాధ్యయన, శ్రవణ, తదర్థానుష్ఠానములకొఱకు) క్షేమమును,

దధాతు = కలుగఁజేయుఁగాక, విశ్వవేదాః = సర్వము నెఱింగిన, పూషా = పూషయను దేవత, నః=(శిష్యాచార్యులమగు) మాకు, స్వస్తి దధాతు=క్షేమమును కలుగఁజేయుఁగాక. అరిష్టనేమిః=అహింసను సంరక్షించునట్టి, తార్క్ష్యః= గరుడుఁడు, నః = (శిష్యాచార్యులమగు) మాకు, స్వస్తి దధాతు=క్షేమమును కలుగఁజేయుఁగాక. బృహస్పతిః=బృహస్పతి, నః=మాకు, స్వస్తి దధాతు = క్షేమమును కలుగఁజేయుఁగాక. ౨

ఓం=ప్రణవదేవత మాయం దనుగ్రహము కలిగియుండుగాక, శాంతిః (అస్తు) = ఆధ్యాత్మికతాపశాంతి (అగుఁగాక) శాంతిః (అస్తు) = అధిభౌతికతాపశాంతి (అగుఁగాక) శాంతిః (అస్తు) = అధిదైవికతాపశాంతి (అగుఁగాక).

తాత్పర్యము. ఓ యింద్రాదిదేవతలారా! మీయనుగ్రహమువలన యెల్లప్పుడు శిష్యాచార్యులమగు మేము మాచెవులతో శ్రుతిస్మృతిపురాణ సమ్మతమయిన సత్యసిద్ధాంతమునే ఆలకించుచుందుముగాక. ఇట్టి సచ్ఛాస్త్రశ్రవణ, తదర్థమనన, తదర్థాచరణములచేత పవిత్రులమయిన మేము సర్వకాల సర్వావస్థలయందున్నూ సత్కార్యములనే చూచుచుందుముగాక. భగవంతుఁడు మాకనుగ్రహించి యిచ్చియున్న కరచరణాద్యఖిలావయవములు ఆయాకర్మలను చక్కఁగా నిర్వహించుటకు సమర్థములయియుండి అతఁడు మాకొసంగిన సంపూర్ణాయుస్సును అనఁగా ౧౧౬, లేక ౧౨౦ సంవత్సరములు అకాల మరణ, ఆధివ్యాధ్యాది దురవస్థలులేక చక్కఁగా జీవించియుందుముగాక.

శ్రుతిస్మృతిపురాణములందు మిగుల కొనియాడఁబడిన ఇంద్రుఁడు శిష్యాచార్యులమగు మాకు క్షేమమును కలుగఁజేయుఁగాక. అహింసను సర్వదా కాపాడుటయందు సమర్థుఁడగు గరుడుఁడు శిష్యాచార్యులమగుమాకు క్షేమమును కలుగఁజేయుఁగాక. సకలము నెఱింగిన సూర్యుఁడు, లేక పూషయను దేవత శిష్యాచార్యులమగు మాకు క్షేమమును కలుగఁజేయుఁగాక. శిష్యాచార్యులమగు మాకు బృహస్పతి క్షేమమును కలుగఁజేయుఁగాక.

మాకు ఆధ్యాత్మిక, అధిభౌతిక, అధిదైవికములను త్రివిధములయిన తాపములు శమించుఁగాక.

వివరణము:—శాంతిపాఠమంత్రవిషయకమగుచర్చనుగూర్చి మేము ప్రకటించిన ముండకోపనిషద్వివరణముయొక్క ౭, ౮, ౯, ౧౦ పుటలను చూడవలయును.

ప్రథమప్రశ్నము—౧-వ మంత్రము.

మూ. సుకేశా చ భారద్వాజ శ్శైబ్య శ్చ సత్యకామ స్సౌ ర్యాయణీ చ గార్గ్యః కౌసల్యశ్చాశ్వలాయనో భార్గవో వైదర్భిః కబంధీ కాత్యాయన స్తే హైతే బ్రహ్మపరాః బ్రహ్మనిష్ఠాః పరం బ్రహ్మాన్వేషమాణా ఏష హవై త త్సర్వం వక్ష్యతీతి తే హ సమిత్పాణయో భగవంతం పిప్పలాద ముపసన్నాః. ౧

పద. సుకేశా చ భారద్వాజః శైబ్యః చ సత్యకామః సౌర్యాయణీ చ గార్గ్యః కౌసల్యః చ ఆశ్వలాయనః భార్గవః వైదర్భిః కబంధీ కాత్యాయనః తే హ ఏతే బ్రహ్మపరాః బ్రహ్మనిష్ఠాః పరం బ్రహ్మ అన్వేషమాణాః ఏషః హ వై. తత్ సర్వం వక్ష్యతి ఇతి తే హ సమిత్పాణయః భగవంతం పిప్పలాదం ఉపసన్నాః. ౧

టీ. భారద్వాజః = భరద్వాజునిపుత్రుఁడగు, సుకేశాచ = సుకేశుఁడును, శైబ్యః = శిబియనువానిపుత్రుఁడగు, సత్యకామః = సత్యకాముఁడున్నూ, గార్గ్యః=గర్గగోత్రోత్పన్నుఁడగు, సౌర్యాయణీచ = సౌర్యాయణియున్నూ, ఆశ్వలాయనః = అశ్వలాయనునిపుత్రుఁడగు, కౌసల్యః చ = కౌసల్యుఁడున్నూ, వైదర్భిః = విదర్భదేశమునందు జన్మించిన, భార్గవః =

భార్గవుఁడున్ను, కాత్యాయనః = కత్యయనుని మునిమనుమఁడు అగు, కబంధీ చ = కబంధియు, తేహ=ఆప్రసిద్ధులగు, ఏతే=వీరలు, బ్రహ్మపరాః= సగుణ (అపర) బ్రహ్మమునే పరబ్రహ్మమునుగా నిశ్చయించుకొనినవారలయి, బ్రహ్మనిష్ఠాః=ఆయపరబ్రహ్మమునే అనుష్ఠించుచున్నవారలయి, పరం బ్రహ్మ= పరబ్రహ్మమును, అన్వేషమాణాః = ఆబ్రహ్మమెట్టిదో తెలిసికొనవలయునను కోరికగలవారలయి, ఏషః = ఇతఁడు, (అనఁగా పిప్పలాదమహర్షి) తత్సర్వం = అపరబ్రహ్మమును గూర్చి అంతయు, వక్ష్యతి ఇతి హ=చెప్పఁగల వాఁడని (తలంచినవారలయి), తేహ = ఆయూఱురు, సమిత్పాణయః = సమిత్పాణులయి, భగవంతం = భగవానుఁడగు, పిప్పలాదం = పిప్పలాద మహర్షిని, ఉపసన్నాః = సమీపించిరి.

తా. వెనుక ముండకోపనిషత్తునందు చెప్పఁబడిన బ్రహ్మతత్త్వమునే వివరముగ బోధించుటకై ఈప్రశ్నోపనిషద్రూపమగు బ్రాహ్మణము చెప్పఁబడుచున్నది:—

సుకేశాది మహర్షిషట్కము భగవంతుఁడగు పిప్పలాదుని సమిత్పాణులయి శుశ్రూషులయి ప్రశ్నమొనర్చుటయు, వారలకు ఆపిప్పలాదమహర్షి ఈబ్రహ్మవిద్యను బోధించినటుల ఆఖ్యాయికను చెప్పుటయు విద్యాస్తుతినిమిత్తము. అనఁగా తపోవంతులును బ్రహ్మనిష్ఠులును అగు మహానుభావులే మఱల సంవత్సరముకాలము బ్రహ్మచర్యము నాచరించి ఈబ్రహ్మవిద్యను గ్రహించియున్నారు కావున అట్టి తపస్విలురే ఇట్టిబ్రహ్మవిద్యను గ్రహింపఁదగినవారలనియు, పిప్పలాదమహర్షివలె సర్వజ్ఞులగునాచార్యులే బోధింపఁదగినవారుగాని సామాన్యులగు వారలు బోధించుటకుఁగాని గ్రహించుటకుఁగాని అర్హులుకారనియు, విద్యయొక్క ప్రభావము స్పష్టమగుచున్నది. మూలమునందు బ్రహ్మచర్యాది సాధనములుగలవారలని సూచించుటచేత అట్టిసాధనములు గలవారలకే బ్రహ్మవిద్య సాధ్యమనియు సూచితమగుచున్నది. ఈక్రిందఁ

చెప్పఁబడిన సుకేశుఁడుమొదలగు ఆఱుగురుమహర్షులు సగుణబ్రహ్మమునే పరబ్రహ్మమునుగా భావించి ఉపాసించుచున్నవారలయి అట్టి సగుణబ్రహ్మము నిత్యము కాదని ఎఱింగినవారలయి నిత్యమగు పరబ్రహ్మమెట్టిదో తెలిసికొనవలయుననుఅభినివేశముగలవారయి సర్వజ్ఞుఁడగు ఈపిప్పలాదమహర్షి సర్వము (అనఁగా పరబ్రహ్మమును గూర్చినది అంతయు) చెప్పఁగలఁడని భావించి సమిత్పాణులయి భగవానుఁడగు పిప్పలాదమహర్షిని సమీపించిరి.

వివరణము:—'ముండకము, ప్రశ్నము' అనియెడి ఉపనిషత్తులు రెండున్నూ అథర్వవేదాంతర్గతములు. అందు ముండకోపనిషత్తు మంత్రరూపము, ప్రశ్నోపనిషత్తు బ్రాహ్మణరూపము. మంత్రాత్మకమగు ముండకోపనిషత్తునందు "ద్వే విద్యే వేదితవ్యే ఇతి హ స్మ యద్బ్రహ్మవిదోవదంతి పరా చైవాపరా చ" ముండక. ౧. ౧. ౪. అని విద్యలు రెండని చెప్పఁబడియున్నది. ఆవిద్యలు రెండింటియందు అపరావిద్యయనఁగా ఋగ్వేదాదికమనియుఁ, పరావిద్యయనఁగా ఆపరమాత్మను పొందింపఁజేయునట్టిదియనియుఁ "తత్రాపరా ఋగ్వేదో యజుర్వేద స్సామవేద శ్శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛందో జ్యోతిషమితి. అథ పరా యయా తదక్షర మధిగమ్యతే" ముండక. ౧. ౧. ౫. చెప్పఁబడినది.

ఈవిద్యలు రెండింటిలో మఱల అపరావిద్య కర్మరూపమనియుఁ, ఉపాసనారూపమనియుఁ ద్వివిధమయియున్నది. అందు కర్మరూపమగు అపరావిద్య కర్మకాండయందే విశేషముగ వివరింపఁబడియున్నది. కావున దానిని ఇచట మఱల వివరించుట యనావశ్యకము.

ఉపాసనారూపమగు అపరావిద్య ఈయుపనిషత్తుయొక్క ద్వితీయ, తృతీయప్రశ్నములందు స్పష్టముగ వివరింపఁబడును.

ఈకర్మోపాసనలు రెండింటికి ఫలము వైరాగ్యమూలకముగ బ్రహ్మమును పొందుటయేయను విషయము ఈప్రథమప్రశ్నమునందే స్పష్టీకరింపఁబడును.

ముండకమునందు "అథ పరా యయా తదక్షర మధిగమ్యతే" ముండక. ౧. ౧. ౫. మొదలుకొని అయుంపనిషత్సమాప్తివఱకు పరావిద్య చెప్పఁబడినది. ఇచట వానినిగుఱించిన వివరణము ఈప్రశ్నోపనిషత్తుయొక్క ౪, ౫, ౬ ప్రశ్నములందు చెప్పఁబడును.

అందులో "తదేత త్సత్యం, యథా సుదీప్తాత్" ముండక. ౨. ౧. ౧.
"దివ్యో హ్యమూర్తః పురుషః" ,, ౨. ౧. ౨.
అనెడి మంత్రద్వయముయొక్క వివరణము. ౪-వ ప్రశ్నయందున్నూ;

"ప్రణవో ధను శ్శరో హ్యాత్మా" ముండక. ౨. ౨. ౪ అను మంత్రమునందు ప్రతిపాదింపఁబడిన ప్రణవోపాసనావివరణము ౫-వ ప్రశ్నయందున్నూ; "ఏతస్మాజ్జాయతే ప్రాణః" ముండక ౨. ౧. 3. అను మంత్రమునందున్నూ, ఇతరత్రయ చెప్పఁబడిన విషయములయొక్క వివరణము ౬-వ ప్రశ్నయందున్నూ వివరింపఁబడును.

## ప్రథమప్రశ్నము——౨-వ మంత్రము.

మూ. తాꣳహ స ఋషి రువాచ భూయ ఏవ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా సంవత్సరం సంవత్స్యథ యథాకామం ప్రశ్నా న్పృచ్ఛత యది విజ్ఞాస్యామ స్సర్వం హ వో వక్ష్యామ ఇతి.

పద. తాన్ హ సః ఋషిః ఉవాచ భూయః ఏవ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా సంవత్సరం సంవత్స్యథ యథాకామం ప్రశ్నాన్ పృచ్ఛత యది విజ్ఞాస్యామః సర్వం హ వః వక్ష్యామః ఇతి.

టీ. సః ఋషిః=ఆపిప్పలాదమహర్షి, తాన్ హ=ఆమహర్షులనుగూర్చి, ఉవాచహ = ఈచెప్పఁబోవువిధముగాఁ బలికెను. (యూయం = మీరలు)

భూయః౹ఏవ=మఱల, తపసా=ఇంద్రియనిగ్రహముతోడను, బ్రహ్మచర్యేణ=బ్రహ్మచర్యముతోడను, శ్రద్ధయా=శ్రద్ధతోడను, సంవత్సరం=ఒకసంవత్సర కాలము, సంవత్స్యథ=గురుశుశ్రూషాపరులయి ఉండుఁడు. (పిదప) యథా కామం = మీయిష్టానుసారము, ప్రశ్నాన్=ప్రశ్నములను, పృచ్ఛత=అడుగుఁడు. (తత్ = మీరడిగిన ప్రశ్నమునుగూర్చి) విజ్ఞాస్యామః యది=మేము ఎఱింగియున్నయెడల, వః=మీకు, సర్వం హ=అంతయు, వక్ష్యామః ఇతి = చెప్పఁగలమని (ఉవాచ = పలికెను).

తా. ఈవిధముగా బ్రహ్మవిద్యార్థులయి తన్ను సమీపించినట్టియు తపస్వులయినట్టియు సుకేశ, సత్యకామాది ౬ రు మహర్షులను పిప్పలాదమహర్షి చూచినవాఁడయి మీరిదివఱకే బ్రహ్మచర్యాదినియమములుగల తపస్వులయినను మఱల ఒకసంవత్సరమువఱకు జితేంద్రియులయి, బ్రహ్మచర్యనియమము గలవారలయి, ఆస్తిక్యబుద్ధి కలిగి, ఆదరముగలవారలయి నాయాశ్రమమునందు గురుశుశ్రూష సలుపుచు నివసింపుఁడు. ఆ సంవత్సరమంతయు నిటుల పరిపూర్తిచేసినపిదప మీలో ఎవరికి ఏవిషయమై అడుగవలయునను తలంపుగలదో ఆవిషయమును మీరందఱు అడుగవచ్చును. మీరడిగిన విషయము నాకు తెలిసియున్నయెడల ఆవిషయమునుగూర్చి నేను మీకుఁ జెప్పఁగలను అని పిప్పలాదుఁడు బదులుపలికెను. "నాకు తెలిసియున్నయెడల చెప్పెదను" అని చెప్పినది పిప్పలాదునకు అన్ని విషయములు తెలియకగాదు. సర్వజ్ఞుఁడనను గర్వము లేక నమ్రమయిన చిత్తముగలవాఁడు కావున నటుల చెప్పినాఁడని తలంపవలయును.

వివరణము:—పిప్పలాదమహర్షి మీరడిగిన ప్రశ్నలకు సమాధానము నాకు తెలిసినయెడల చెప్పఁగలను అని వినయసంసూచనార్థము చెప్పినాఁడు గాని అజ్ఞానముచేత కాదనియెడి విషయము ఆమహర్షులడిగిన ప్రశ్నలకన్నింటికి సమాధానమును చెప్పుటచేతనే మనము గ్రహింపవచ్చును.

## ప్రథమప్రశ్నము— 3-వ మంత్రము.

మూ. అథ కబంధీ కాత్యాయన ఉపేత్య పప్రచ్ఛ భగవన్!
కుతో హ వా ఇమాః ప్రజాః ప్రజాయంతే? ఇతి. 3

పద. అథ కబంధీ కాత్యాయనః ఉపేత్య పప్రచ్ఛ భగవన్ కుతః హ వై ఇమాః ప్రజాః ప్రజాయంతే ఇతి. 3

టీక. అథ = ఒక సంవత్సరము బ్రహ్మచర్యముచేసినపిదప, కాత్యాయనః = కాత్యాయనుఁడగు, కబంధీ = కబంధి యనువాఁడు, ఉపేత్య = పిప్పలాదుని సమీపించి, భగవన్ = భగవంతుఁడవగు ఓపిప్పలాదమహర్షీ !, ఇమాః ప్రజాః = ఈబ్రాహ్మణాది ప్రజలు, కుతః ప్రజాయంతే = ఎవనివల్ల నుండి పుట్టుచున్నారు, ఇతి=ఇట్లని, పప్రచ్ఛ హ వై = అడిగెను.

తా. పిప్పలాదమహర్షి చెప్పినచొప్పున ఒక సంవత్సరకాలము బ్రహ్మచర్య మొనర్చినపిదప ఆయాఱుగురు మహర్షులలో కత్యాయనుఁడను మహర్షి యొక్కమునిమనుమఁడగు కబంధియనువాఁడు పిప్పలాదమహర్షిని సమీపించి ఓపూజ్యుఁడా ! ఈబ్రాహ్మణాదిప్రజలు ఎవనివల్లనుండి పుట్టుచున్నారు ! అని యడిగెను. (ప్రథమమున పరబ్రహ్మమును తెలిసికొనవలయునను తలంపుతో ఆచార్యుని సమీపించినవారలు ప్రజాపతి సృష్టి నెటుల నొనర్చెనని యడుగుట యసంగతము కాదా ? యనెడి సంశయము కలుగవచ్చును కావున తత్సంశయాపనోదార్థము శ్రుతితాత్పర్యమును పూర్వోత్తర సందర్భముల విచారించి శ్రీమచ్ఛంకరభగవానుఁ డిట్లని చెప్పెను:—) అపర విద్యాకర్మలవల్లను, జ్ఞానకర్మసముచ్చయము వల్లను ఏఫలము లభింపఁ గలదో దానిని చెప్పఁదలచియే శ్రుతి ఇట్టిప్రశ్నమును వైచినదని ఎఱుంగ వలయును.

## ప్రథమప్రశ్నము.—౫-వ మంత్రము.

మూ. ఆదిత్యో హ వై ప్రాణో రయి రేవ చంద్రమా రయి
ర్వా ఏత త్సర్వం యన్మూర్తం చామూర్తం చ తస్మా
న్మూర్తి రేవ రయిః. ౫

పద. ఆదిత్యః హ వై ప్రాణః రయిః ఏవ చంద్రమాః రయిః వై ఏతత్ సర్వం యత్ మూర్తం చ అమూర్తం చ తస్మాత్ మూర్తిః ఏవ రయిః. ౫

టీ. ప్రాణః హవై =(భక్షకుఁడగు) అగ్నియే, ఆదిత్యః = సూర్యుఁడు, రయిః ఏవ = అన్నమే, చంద్రమాః = చంద్రుఁడు, యత్ = ఎయ్యది, మూర్తంచ = స్థూలమున్నూ, అమూర్తంచ = సూక్ష్మమున్నూ (గలదో), ఏతత్ సర్వం = ఇది అంతయు, రయిః వై = రయియే (అన్నమే) గదా. తస్మాత్ = అమూర్తామూర్తవిభాగములో, మూర్తిః ఏవ = మూర్తమయినది (=అనఁగా మూర్తములయిన పృథివ్యప్తేజస్సులు), రయిః=అన్నము. (అని పిప్పలాదఋషి పలికెను.)

తా. (వెనుకటిమంత్రమునందు రయి ప్రాణములు సృజింపఁబడెనని చెప్పఁబడెను. తద్వివరణమును శ్రుతియే చెప్పుచున్నది.) అత్తయనఁగా భక్షకుఁడగు అగ్నియే ఆదిత్యుఁడు, ప్రాణమనఁగా అగ్నియని చెప్పఁబడుచున్నాఁడు. రయి అనఁగా అన్నము, ఆయన్నమే చంద్రుఁడు. అత్త (భోక్త)యు, అన్న(భోజ్య)మును, అగు నీరెండున్నూ ప్రజాపతినిర్మితమే కావున ఏకస్వరూపమే. ప్రజాపతి నిర్మితమయిన ప్రపంచమునందు మూర్తమనియు, అమూర్తమనియు, స్థూలమనియు, సూక్ష్మమనియు నెయ్యది గలదో అది యంతయు రయియే—అనఁగా అత్తయు—భక్షకుఁడును,

అన్నము—భక్ష్యమును అంతయు రయియే. మూర్తములనఁగా పృథివి, జలము, అగ్ని, అమూర్తములనఁగా వాయు, ఆకాశములు, ఈరెంటియు మూర్తామూర్తవిభాగము చేయక గుణమాత్రవివక్షచేత రయియని చెప్పఁబడుచున్నది. మూర్తామూర్తములు రెంటియందున్నూ మూర్తములు (పృథివ్యప్తేజస్సులు) అమూర్తములచేత (అమూర్తములనఁగా ఆకాశవాయువులచేత) భక్షింపఁబడుచుండుటచేత రయి యని అనఁగా అన్నమని చెప్పఁబడుచున్నవి.

ప్రథమప్రశ్నము—౬-వ మంత్రము.

మూ. అథాఽఽదిత్య ఉదయ న్యత్ప్రాచీం దిశం ప్రవిశతి తేన ప్రాచ్యా న్ప్రాణా న్రశ్మిషు సంనిధత్తే యద్దక్షిణాం యత్ప్రతీచీం యదుదీచీం యదధో యదూర్ధ్వం యదంతరా దిశో యత్సర్వం ప్రకాశయతి తేన సర్వా న్ప్రాణా న్రశ్మిషు సంనిధత్తే. ౬

పద. అథ ఆదిత్యః ఉదయన్ యత్ ప్రాచీం దిశం ప్రవిశతి తేన ప్రాచ్యాన్ ప్రాణాన్ రశ్మిషు సంనిధత్తే యత్ దక్షిణాం యత్ ప్రతీచీం యత్ ఉదీచీం యత్ అధః యత్ ఊర్ధ్వం యత్ అంతరా దిశః యత్ సర్వం ప్రకాశయతి తేన సర్వాన్ ప్రాణాన్ రశ్మిషు సంనిధత్తే. ౬

టీ. అథ=పిమ్మట, ఆదిత్యః=ఆదిత్యుఁడు, ఉదయన్ = ఉదయించుచున్నవాఁడయి, యత్=ఏస్వప్రకాశముచేత, ప్రాచీందిశం=ప్రాగ్దిశను, ప్రవిశతి=వ్యాపించుచున్నాఁడో, తేన=అస్వప్రకాశముచేత, ప్రాచ్యాన్, ప్రాణాన్=తూర్పుదిక్కునసుండెడి ప్రాణములను, రశ్మిషు=కిరణములందు, సంనిధత్తే=సన్నివేశము చేయుచున్నాఁడు. యత్ ద

దక్షిణపుదిక్కును, యత్ ప్రతీచీం=ఏస్వప్రకాశముచేత పశ్చిమపుదిక్కును, యత్ ఉదీచీం=ఏస్వప్రకాశముచేత ఉత్తరపుదిక్కును, యత్ అధః=ఏస్వప్రకాశముచేత క్రిందిభాగమును, యత్ ఊర్ధ్వం=ఏస్వప్రకాశముచేత ఊర్ధ్వపుదిశను, యత్ అంతరాదిశః=ఏస్వప్రకాశముచేతను దిక్కోణములను (అనఁగా అవాంతరపుదిశలను), యత్ సర్వం=ఏస్వప్రకాశముచేత సకలప్రపంచమును, ప్రకాశయతి = ప్రకాశింపఁజేయుచున్నాఁడో, తేన = అస్వకీయప్రకాశవ్యాప్తిచేతనే, సర్వాన్ ప్రాణాన్ = సకలదిక్కులందున్న ప్రాణములను, రశ్మిషు=స్వకీయకిరణములందు, సన్నిధత్తే=చేర్చుకొనుచున్నాఁడు.

తా. అమూర్తమగు ప్రాణము సర్వోపభోక్తఅయ్యును, అద్యము అనఁగా భోగ్యరూపమగు ప్రాణరూపుఁడగుచున్నాఁడు. అత్తయు (భోక్త) అద్యము (భోగ్యవస్తువు) అను రెండున్నూ ఒక్కటి యేవిధముగానుండును? అనుటకు సమాధానము చెప్పఁబడుచున్నది:—ప్రాణస్వరూపుఁడగు ఆదిత్యుఁడు ఉదయమును పొందుచున్నవాఁడై—అనఁగా ప్రాణులనేత్రేంద్రియములకు గోచరీభూతుఁడై యెప్పుడు తూర్పుదిక్కును తన కిరణప్రసారముచేత వ్యాపించుచున్నాఁడో ఆవిధమయిన స్వకీయకిరణవ్యాప్తిచేత ఆ దిక్కునందున్న ప్రాణిజాతమును ఆవరించుచున్నాఁడు. అనఁగా స్వప్రకాశముచేత ఆదిక్కునందుఁగల పదార్థములను బాహ్యాంతరములందు స్వకీయకిరణములచేత ప్రకాశింపఁజేయుచున్నాఁడని భావము) అదేవిధముగ దక్షిణము, పశ్చిమము, ఉత్తరము, క్రిందిభాగము, ఊర్ధ్వభాగము, అవాంతరదిక్కులు,తక్కిన సకలప్రదేశములను ఏస్వకీయకిరణప్రవేశముచేత ప్రకాశింపఁజేయుచున్నాఁడో, ఆయాదిక్కులందున్ను విదిక్కులందును అంతటనుగల ప్రాణిజాతమునంతయు స్వప్రకాశవ్యాప్తిచేత స్వకీయకిరణములందే ఆ ప్రాణిజాత[illegible] బాహ్యాంతరములం దుండునటుల చేయు

## ప్రథమప్రశ్నము—౭-వ మంత్రము.

మూ. స ఏష వైశ్వానరో విశ్వరూపః ప్రాణో ఽగ్ని రుదయతే తదేత దృచాఽభ్యుక్తమ్:— ౭

పద. సః ఏషః వైశ్వానరః విశ్వరూపః ప్రాణః అగ్నిః ఉదయతే త ఏతత్ ఋచా అభి ఉక్తమ్. ౭

టీ. సః = ఆ, ఏషః = ఈ, ప్రాణః = ఆదిత్యుఁడే, వైశ్వానరః = వైశ్వానరుఁడును, (సర్వాత్మస్వరూపుఁడు) విశ్వరూపః=విశ్వరూపుఁడును, అగ్నిః=అగ్నియును అగుచున్నాఁడు (అతఁడే భోక్తయు-భక్షకుఁడును అగుచున్నాఁడు). ఉదయతే=ఉదయించుచున్నాఁడు. తత్ ఏతత్ = ఆయావిషయము, (అనఁగా ఆదిత్యుఁడు సర్వాత్మకుఁడను విషయము) ఋచా = మంత్రముచేత, అభ్యుక్తం = చెప్పఁబడినది.

తా. ఈ ప్రత్యక్షముగఁ గనంబడుచున్న ఆదిత్యుఁడే వైశ్వానరుఁడు— అనఁగా సర్వజీవాత్మకుఁడు, విశ్వరూపుఁడు—అనఁగా సర్వప్రపంచాత్మకుఁడు, ఇతఁడే ప్రాణరూపుఁడు, ఇతఁడే అగ్నియునగుచున్నాఁడు. ఇతఁడు ప్రత్యహముదయించుచు అన్నిదిక్కులను స్వాధీనప్రకాశములు గలవానినిగా నొనర్చుచున్నాఁడు. ఈవిషయముఅనఁగా ఆదిత్యుఁడు సర్వాత్మకుఁడను విషయము ఈయుపనిషత్తునందే పైమంత్రముచేతకూడ చెప్పఁబడినది.

వివరణము:—వైశ్వానరశబ్దవ్యుత్పత్తిః—

నరాః=జీవాః, విశ్వేచ తే నరాశ్చ విశ్వానరాః విశ్వానరా ఏవ వైశ్వానరః, సర్వజీవాత్మక ఇత్యర్థః.

అర్థ. నరులనఁగా జీవులు, విశ్వానరాః, అనఁగా జీవులందఱు అని అర్థము. వైశ్వానరుఁడన్నను ఇదేయర్థము. వైశ్వానరుఁడనఁగా సర్వజీవాత్మకుఁడు అని భావము.

విశ్వరూపశబ్దవ్యుత్పత్తి:—
విశ్వ ఏవ రూపో యస్య సః విశ్వరూపః = సర్వప్రపంచాత్మకః.
అర్థ. సకలప్రపంచము ఆత్మగాఁగలవాఁడు.
వైశ్వానర, విశ్వరూపశబ్దములయొక్క అర్థభేద మీవిధముగ ఆనందగిరిటీకయందుఁ గలదు.

ప్రథమప్రశ్నము—౮-వ మంత్రము.

మూ. విశ్వరూపం హరిణం జాతవేదసం
పరాయణం జ్యోతిరేకం తపన్తమ్,
సహస్రరశ్మిశ్శతధా వర్తమానః
ప్రాణః ప్రజానా ముదయత్యేష సూర్యః. ౮

పద. విశ్వరూపం హరిణం జాతవేదసం పరాయణం జ్యోతిః ఏకం తపన్తమ్, సహస్రరశ్మిః శతధా వర్తమానః ప్రాణః ప్రజానాం ఉదయతి ఏషః సూర్యః. ౮

టీ. (బ్రహ్మవేత్తలగువారలు స్వాత్మయగు సూర్యుని) విశ్వరూపం = సర్వప్రపంచాత్మకునిగను, హరిణం = కిరణములుగలవానిగను, జాతవేదసం = జాతప్రజ్ఞునిగను—సర్వజ్ఞునిగను, పరాయణం = సకలజీవులకు ఆశ్రయభూతునిగను, జ్యోతిః = సర్వప్రాణులకు చక్షుర్భూతునిగను, ఏకం = అద్వితీయునిగను, తపంతం = అంతర్బహిస్తాపమును కలుగఁజేయువానిగను తెలుసుకొనుచున్నారు. ఏషః = ఈసూర్యుఁడు, సహస్రరశ్మిః = అనేకకిరణములుగలవాఁడై, శతధా=అనేకవిధములుగా, వర్తమానః=ఉన్నటువంటి, ప్రజానాం=ప్రాణులకు, ప్రాణః=ప్రాణభూతుఁడై, ఉదయతి = ఉదయించుచున్నాఁడు.

తా. బ్రహ్మవేత్తలగువారలు భోక్తయగు నీసూర్యుని విశ్వరూపునిగను, కిరణములు గలవానిగను, ప్రజ్ఞానయుక్తునిగను, సకలప్రాణులకు ఆశ్రయభూతునిగను, జ్యోతిస్స్వరూపునిగను, అద్వితీయునిగను, సకలప్రాణులకు చక్షుర్భూతునిగను, అంతర్బహిస్తాపమును కలుగఁజేయువానిగను, స్వాత్మభూతునిగను భావించుచున్నారు. ఈసూర్యుఁడు మఱియు నెట్టివాఁడనఁగా అనేక కిరణములు కలిగియున్నాఁడు. ఆయా ప్రాణిభేదములతో అనేకవిధములుగా నున్నవాఁడయి, సకలప్రాణులకు ప్రాణభూతుఁడయి ఉంటున్నాఁడు.

వివరణము:—ఈమంత్రముయొక్క పూర్వార్థమంతయు ద్వితీయావిభక్తులును, ఉత్తరార్థము ప్రథమావిభక్తులును కలిగియుండుటచేత అన్వయము కుదురదను తలంపుతో భాష్యకారులవారు క్రొత్తపదములను అధ్యాహారముచేసి వ్యాఖ్యానమొనర్చిరి. తదనుసారము టీకాతాత్పర్యములు వ్రాయఁబడినవి.

ప్రథమప్రశ్నము—౯-వ మంత్రము.

మూ. సంవత్సరో వై ప్రజాపతి స్తస్యాయనే దక్షిణం చోత్తరంచ తద్యేహ వై తదిష్టాపూర్తే కృతమిత్యుపాసతే, తేచాంద్రమసమేవ లోకమభిజయంతే, త ఏవ పునరావర్తన్తే తస్మాదేత ఋషయః ప్రజాకామాః దక్షిణం ప్రతిపద్యంతే, ఏషహవై రయిర్యః పితృయాణః. ౯

పద. సంవత్సరః వై ప్రజాపతిః తస్య అయనే దక్షిణం చ ఉత్తరం చ తత్ యే హ వై తత్ ఇష్టాపూర్తే కృతం ఇతి ఉపాసతే తే చాంద్రమసం ఏవ లోకం అభిజయంతే తే ఏవ పునః ఆవర్తంతే తస్మాత్ ఏతే ఋషయః ప్రజాకామాః దక్షిణం ప్రతిపద్యంతే ఏషః హ వై రయిః యః పితృయాణః.

టీ. తత్ = రయిప్రాణాత్మకమగు ఆమిథునము, సంవత్సరః=సంవత్సరము, ప్రజాపతిః వై = ప్రజాపతి స్వరూపముగదా, తస్య = ఆసంవత్సర స్వరూపుఁడగు ప్రజాపతికి, దక్షిణం చ ఉత్తరం చ = దక్షిణము ఉత్తరము అనునవి రెండున్నూ, అయనే=మార్గములు. యేహ=ఎవ్వరు? ఇష్టాపూర్తే = ఇష్టాపూర్తములను, కృతం ఇతి=కార్యభూతములగువానిని, తత్ ఉపాసతే= ఆమిథునమును ఉపాసించుచున్నారో, తే=వారు, చాంద్రమసం = చంద్ర సంబంధమయిన, లోకం ఏవ=లోకమునే, అభిజయంతే=పొందుచున్నారు. తే ఏవ=ఆచంద్రలోకమును పొందినవారలే, పునః ఆవర్తంతే = (ఇష్టాపూర్తకర్మాచరణముచేత సంభవించిన పుణ్యఫలానుభవము అయిపోయిన తరువాత) ఆచంద్రలోకమునుండి తిరిగివచ్చుచున్నారు. తస్మాత్ = అందువలన, ప్రజాకామాః = ప్రజాకాములగు, ఏతే = ఈ, ఋషయః=ఋషీశ్వరులు, దక్షిణం=దక్షిణాయనమార్గముచేత ప్రాప్యుఁడగుచంద్రుని, ప్రతిపద్యంతే = పొందుచున్నారు. పితృయాణః = దక్షిణాయన మార్గోపలక్షితుఁడగు, ఏషః హ = ఈచంద్రుఁడే, రయిః వై = అన్నస్వరూపుఁడుగదా.

తా. ఎయ్యదిమూర్తమో అది రయియనియు, రయియనఁగా అన్నము-భోజ్యమనియు, దీనినే చంద్రునిగాఁ దలంచవలయుననియు, అదేవిధముగా ఎయ్యది అమూర్తమో అది ప్రాణము—భోక్తయనియు, దీనినే ఆదిత్యునిగా భావించవలయుననియు, ఇటుల సూర్యచంద్రాత్మకమగు మిథునమును ప్రజాకాముఁడగు ప్రజాపతి సృష్టించెననియు ఇదివఱకు చెప్పఁబడినది. ఏకరూపమగు ఆమిథునమునుండి నానావిధమయిన సృష్టి యెటుల ఉత్పన్నమాయెనను ప్రశ్నమునకు సమాధాన మీమంత్రమునందు చెప్పఁబడుచున్నది:—

సంవత్సరాత్మకమగు కాలమే ప్రజాపతి (సంవత్సరము ప్రజాపతి నిర్మిత మెట్లగుచున్నదనఁగా) అహోరాత్రములయొక్క సముదాయమే

సంవత్సరము. ఈ సంవత్సరము సూర్యచంద్రులయొక్క సంచారవిశేషము వలన నేర్పడుచున్న తిథులయొక్క సమూహము గదా. రయిప్రాణాత్మకు లగు—భోజ్య, భోక్త్రాత్మకులగు సూర్యచంద్రులను మిథునముచేత నిర్వర్తిత మగుటచేత సంవత్సరముకూడ రయిప్రాణాత్మకమనియే చెప్పఁబడుచున్నది. సంవత్సరాత్మకుఁడగు ప్రజాపతికి సంచారమార్గములు దక్షిణ మనియు ఉత్తరమనియుం రెండుఁగలవు. అందు ఆఱుమాసములు దక్షిణాయనము, ఆఱుమాసములు ఉత్తరాయణమనియుం గ్రహించునది. ఇవి సంవత్సరాత్మకుఁడగు ప్రజాపతియొక్క సంచారమార్గములు. ఈ దక్షిణ, ఉత్తర, మార్గద్వయము కేవలకామ్యకర్మల నాచరించు వారలకును, జ్ఞానసహితమయిన కర్మల నాచరించువారలకును కలుఁగఁగల లోకములకు వారివారిని పొందింపఁజేయుచున్నవి. ఎట్లనఁగా బ్రాహ్మణాదులగు ఆయావర్ణములవారు ఇష్టాపూర్తములగు నేకార్యములను ఆచరించుచున్నారో వారలు మిథునాత్మకుఁడగు ప్రజాపతికి అంశభూతుఁడును, రయి—అన్నాత్మకుఁడును అగు చంద్రునియొక్క లోకమును పొందుచున్నారు. ఆచంద్రలోకమునందు స్వకృతపుణ్యఫలభోగావసానకాలమునందు ఈమనుష్యలోకమునో, లేక ఇంతకంటె హీనతరమయిన మఱొక లోకమునో పొందుచున్నారు. అనఁగా మనుష్యులుగానో పశుపక్ష్యాదులుగానో పుట్టుచున్నారు. అన్నాత్మకుఁడగు ప్రజాపతినిగూర్చి సకాములయి ఇష్టాపూర్తకర్మల నాచరించిన వారలు స్వర్గాదిపుణ్యలోకసౌఖ్యము లనుభవింతురని యెఱింగిన శ్రోత్రియులును, ప్రజాకాములును అగు గృహస్థులు తమతమ పుణ్యకర్మలకు తగిన చంద్రలోకమును పొందుచున్నారు. పితృయాణమన్నను పితృయాణోపలక్షితుఁడగు చంద్రుఁడన్నను అంతయు రయి—అన్నముఁ, భోగ్యజాతమని భావము.

**వివరణము:—ఇష్టాపూర్తకర్మల వివరము.**

**ఇష్టములు:**—శ్లో. అగ్నిహోత్రం తపః స్సత్యం వేదానాం చానుపాలనమ్,
ఆతిథ్యం వైశ్వదేవం చ ఇష్ట మిత్యభిధీయతే.

అర్థ. అగ్నిహోత్రము తపస్సు సత్యము వేదాధ్యయనము అతిథిపూజ వైశ్వదేవాచరణము (ఈకర్మలు) ఇష్టము లనంబడును.

పూర్తములు:—శ్లో. వాపీకూపతటాకాది దేవతాయతనాని చ,
అన్నప్రదాన మారామః పూర్త మిత్యభిధీయతే.

అర్థ. దిగుడుబావులు, బావులు, చెరువులు మున్నగువానిని త్రవ్వించుట, దేవాలయములు కట్టించుట, అన్నదానము, వనములు వేయుట, ఇవి పూర్తకర్మ లనంబడును.

ఈ ప్రశ్నోపనిషత్తు బ్రాహ్మణరూపమను విషయము ప్రథమమంత్ర భాష్యప్రారంభమునందే చెప్పఁబడియున్నది. కావున అపరావిద్యయొక్క వివరణమునుగూర్చిన మంత్రములయొక్క విషయ మిచట స్పష్టీకరింపఁబడినదని యెఱుంగవలయును. అనఁగా ముండకోపనిషత్తుయొక్క ద్వితీయ ఖండము ౧-వ మంత్రము మొదలు, ౧౦-వ మంత్రమువఱకు చెప్పఁబడిన ౯ మంత్రములయొక్క సార మిట సంగృహీతము. అందలి ౧౦-వ మంత్ర మీవిధముగాఁ గలదు.

మం. ఇష్టాపూర్తం మన్యమానా వరిష్ఠం నాన్యచ్ఛ్రేయో వేదయంతే ప్రమూఢాః, నాకస్యపృష్ఠేతే సుకృతే ౽ను భూత్వేమం లోకం హీనతరం వావిశంతి.

౧ ముండకము, ౨-వ ఖండము, ౧౦-వ మంత్రము.

ప్రథమప్రశ్నము—౧౦-వ మంత్రము.

మూ. అథోత్తరేణ తపసా బ్రహ్మచర్యేణశ్రద్ధయా,విద్యయా ౽౽త్మాన మన్విష్యా ౽౽దిత్య మభిజయంతే, ఏతద్వై ప్రాణానా మాయతన మేత దమృత మభయ మేత త్పరాయణ మేతస్మా న్న పునరావర్తన్త ఇత్యేష నిరోధ స్తదేష శ్లోకః ౧౦

పద. అథ ఉత్తరేణ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయా ఆత్మానం అన్విష్య ఆదిత్యం అభిజయంతే ఏతత్ వై ప్రాణానాం ఆయతనం ఏతత్ అమృతం అభయం ఏతత్ పరాయణం ఏతస్మాత్ న పునః ఆవర్తంతే ఇతి ఏషః నిరోధః తత్ ఏషః శ్లోకః. ౧౦

టీ. అథ=తరువాత, తపసా = ఇంద్రియనిగ్రహరూపమగు తపస్సుచేతను, బ్రహ్మచర్యేణ = బ్రహ్మచర్యవ్రత పరిపాలనముచేతను, శ్రద్ధయా= (వేదవాక్య గురూపదేశాదికమునందుఁగల) విశ్వాసముచేతను, విద్యయా= ఆత్మవిషయక జ్ఞానముచేతను, ఆత్మానం = ప్రాణస్వరూపుఁడగు ఆత్మను, అన్విష్య = విచారణపూర్వకముగా తెలిసికొని, ఉత్తరేణ = ఉత్తరాయణమార్గముగా, ఆదిత్యం=సూర్యుని-సూర్యలోకమును, అభిజయంతే=పొందుచున్నారు. ఏతత్ = ఈసూర్యరూపము—లేక సూర్యలోకరూపమనునది, ప్రాణానాం = సకలప్రాణులకును, ఆయతనం వై = స్థానభూతముగదా, ఏతత్ = ఇదియే, అమృతం = నాశరహితమయినది, ఏతత్ = ఇది, అభయం = భయరహితమయినది. (చంద్రలోకమువలె పునరావృత్తి భయములేనిదనుట) ఏతత్ = ఇదియే, పరాయణం = శ్రేష్ఠమయినగతి, ఏతస్మాత్=ఈయాదిత్యలోకమునుండి, న పునః ఆవర్తంతే=తిరిగివచ్చి పుట్టఁజాలరు. ఇతిఏషః = ఈవిధమయిన ఈఉత్తరాయణమార్గము, నిరోధః= (అజ్ఞానులగువారలకు) అడ్డుగానుండునది, తత్=అవిషయమై, ఏషశ్లోకః= ఈచెప్పఁబోవుమంత్రము (గలదు).

తా. (వెనుకటిమంత్రమునందు ప్రాణరూపుఁడగు ప్రజాపతియొక్క దక్షిణోత్తర అయన రూపమగు మార్గద్వయమునందు దక్షిణాయనమార్గగతిః తద్గతిచేత పుణ్యలోకములను పొందెడివారు పుణ్యఫలానుభవానంతరము పొందునట్టి పరిస్థితియు వర్ణింపఁబడినది. ఈమంత్రమునం దుత్తరాయణ

మార్గస్థితి వర్ణింపఁబడుచున్నది.—) ఉత్తరాయణ మార్గముచేత ప్రజాపతి యొక్క అంశరూపుఁడగు ఆదిత్యుని పొందెడివారలు ఇంద్రియజయముగల వారై బ్రహ్మచర్యవ్రతమును పరిపాలించువారై వేదశాస్త్రగురూపదేశాదికమునందు శ్రద్ధావంతులయి ఆత్మజ్ఞానసమన్వితులయి యుండవలయును. స్థావరజంగమాత్మకమగునీ ప్రపంచమునకు ఆదిత్యుఁడే ఆత్మభూతుఁడని యెఱింగినవారలు ఉత్తరాయణమార్గముచేత ఆదిత్యుని పొందుచున్నారు. ఇంద్రియనిగ్రహాది గుణగణవిశిష్టులగువారలు ఉత్తరాయణమార్గముచేత, పొందెడి ఆదిత్యలోకము-సకలప్రాణులకుస్థానభూతమయినది. మఱియు అమృతము—అనఁగా వినాశరహితము. (దక్షిణాయనమార్గము కొంతకాలమే స్వర్గాదిపుణ్యలోకఫలసుఖమును కలుగఁజేయును. కావున సుఖానుభవానంతరము నశించును. ఉత్తరాయణముచేత పొందఁబడెడి సూర్యలోకము తద్భిన్నమై శాశ్వతముగానుండును కావున అమృతమనుటయే యుక్తము) కావుననే భయవర్జితము. (దక్షిణాయనమార్గానుసారముగ ప్రాప్తించునట్టి చంద్రలోకమునుండి మఱల అధోలోకమునకు దిగిరావలసిన స్థితిగలదు. ఈసూర్యలోకమును పొందెడి వారలకు పునరావృత్తిరూపభయము లేదు.) ఈ సూర్యలోకమే జ్ఞానవంతులకున్నూ, జ్ఞానపూర్వకముగ ఉపాసనలు సలుపువారికిన్నీ శ్రేష్ఠమయినగతి అయి వెలయుచున్నది. కేవలకర్మఠులగు వారలు చంద్రలోకమును పొంది అచటినుంచి పుణ్యఫలానుభవానంతరము మనుష్యలోకమునో అంతకంటె హీనలోకమునో పొందెదరుగాని జ్ఞానులున్నూ, జ్ఞానపూర్వకముగ ఉపాసనల నొనర్చువారున్నూ అట్టిపునరావృత్తిని పొందరు. కేవల కర్మఠులగువారలకు సంవత్సరాత్మకుఁడగు ప్రాణుని - అనఁగా ఆదిత్యలోకమును పొందశక్యముకాదు. కర్మఠులగువారలకు కాలాత్మయగు సంవత్సరప్రజాపతి పొందశక్యముకాదు. ఈవిషయమై పైమంత్రమునం దిట్లు చెప్పఁబడనున్నది.

ప్రథమప్రశ్నము—౧౧-వ మంత్రము.

**మూ.** పంచపాదం పితరం ద్వాదశాకృతిం
దివ ఆహుః పరే అర్ధే పురీషిణమ్,
అథేమే అన్య ఉపరే విచక్షణం
సప్తచక్రే షడర ఆహు రర్పిత మితి. ౧౧

పద. పంచపాదం పితరం ద్వాదశాకృతిం దివః ఆహుః పరే అర్ధే పురీషిణమ్, అథ ఇమే అన్యే ఉపరే విచక్షణం సప్త చక్రే షడరే ఆహుః అర్పితం ఇతి. ౧౧

టీ. (సంవత్సరాత్మకుఁడగు నీయాదిత్యుని, కాలవిదులగు కొందఱు) పంచపాదం=పంచసంఖ్యగల ఋతువులే పాదములుగా గలవానిగను,(ఇచట హేమంతశిశిరఋతువులను ఒక్కఋతువుగ గ్రహించి ఋతువులు ౫ దు అని వ్యవహరించినారని ఎఱుంగునది) పితరం = స్థావర జంగమాత్మకమగు సకలలోకమునకు కారణభూతుఁడగుటచేత జనకునిగను, ద్వాదశాకృతిం = పండ్రెండుమాసములే ఆకారముగాఁ గలవానిగను, దివః=ద్యులోకముకంటె, పరే=ఊర్ధ్వమయిన, అర్ధే=స్థానమునందు, పురీషిణం=ఉదకములు కలిగియుం న్నవానిగను, ఆహుః=పలికెదరు. అథ=తరువాత, పరే=శ్రేష్ఠులయిన, ఇమే ఉ=ఈ విద్వాంసులే, విచక్షణం=నిపుణుఁడగు—సర్వజ్ఞుఁడగు నీయాదిత్యుని, సప్తచక్రే=ఏడుగుఱ్ఱముల రూపముగల ఏడుచక్రము గలిగినట్టియు, షడరే=ఆఱుఋతువులే ఆకులుగాఁగల కాలచక్రమునందు, అర్పితం=అర్పించబడినవానిగా, ఆహుః=చెప్పుచున్నారు.

తా. అయిదు ఋతువులే పాదములుగా గలవాఁడు సంవత్సరాత్మకుఁడగు ఆదిత్యుఁడు. పాదములచేత ప్రాణులెట్లు సంచరింతురో అట్లే సంవత్సరాత్మకుఁడగు పురుషుఁడు ఋతువులచేత సంచరించుచుండును. ఋతు

వులు ౬ అని ప్రసిద్ధియుండఁగా ౫ దు ఋతువులనుట అసంగతమని కొందఱకు తోఁచవచ్చునుగాని ఇట్లు చెప్పుట హేమంతశిశిరఋతువులు రెండును ఒక్కటేయను కల్పనము ననుసరించిచెప్పఁబడినది. స్థావరజంగమాత్మకమగు ప్రపంచమున కంతటికిని ఆదిత్యుఁడు జనయిత—ఉత్పాదకుఁడు కావున పితయగుచున్నాఁడు. ద్వాదశమాసములందు వేఱ్వేఱు ఆకారములు కలిగియున్నవాఁడు కావున ద్వాదశాకృతి యనియు, ద్యులోకముకంటె ఎత్తయినస్థానమునందు మూఁడవదియగు అంతరిక్షలోకమునందు జలములు కలిగియుండువానిగను కాలవేత్తలు తలంచుచున్నారు. ఆయంతరిక్షలోకమునందున్న ఆదిత్యునే మఱికొందఱు మహానుభావులు సర్వజ్ఞునిగను, సంతతము నడచుటయే స్వభావముగాఁగల ఏడుగుఱ్ఱముల చేతను, ఆఱు అరముల (బండిఆకులు) చేతను, ఇచట షడృతువులే బండికుండ యొక్క ఆకులుగా పరిగ్రహింపఁబడినది. ఇట్టి కాలచక్రమునందు నీజగమంతయుం అర్పితమయియున్నదని పలుకుచున్నారు. సంవత్సరాత్మకమగు నీకాలపురుషుఁడు పంచపాదములు ద్వాదశాకృతులు గలవాఁడైనను, లేక సప్తచక్రములు షడక్షరములు గలవాఁడైనను ఇతనియందు అనఁగా కాలాత్ముఁడును, చంద్రాదిత్యలక్షణుఁడును అగు ప్రజాపతియందు జగత్కారణ మణఁగియున్నది.

### ప్రథమప్రశ్నము—౧౨-వ మంత్రము.

మూ. మాసో వై ప్రజాపతి స్తస్య కృష్ణపక్ష ఏవ రయి
శ్శుక్లః ప్రాణ స్తస్మా దేతే ఋషయశ్శుక్ల ఇష్టం కుర్వంతీ
తర ఇత రస్మిన్. ౧౨

పద. మాసః వై ప్రజాపతిః తస్య కృష్ణపక్షః ఏవ రయిః శుక్లః ప్రాణః తస్మాత్ ఏతే ఋషయః శుక్లే ఇష్టం కుర్వంతి ఇతరః ఇతరస్మిన్.

టీ. మాసః=(సంవత్సరమునకు అవయవభూతమగు) మాసమే, ప్రజాపతిః=ప్రజాపతి, తస్య=ఆమిథునాత్మకుఁడగుమాసరూప ప్రజాపతికి, కృష్ణపక్షః ఏవ=కృష్ణపక్షమే, రయిః=అన్నము, (అన్నస్వరూపుఁడగు చంద్రుఁడు) శుక్లః=శుక్లపక్షము, ప్రాణః=ప్రాణము (భోక్తయగు ఆదిత్యుఁడు),తస్మాత్ = అందువలన, ఏతే ఋషయః = శుక్లపక్షరూపమగు ప్రాణము నెఱింగిన మహాత్ములు, శుక్లే=శుక్లపక్షమునందు, ఇష్టం కుర్వంతి=యాగాదుల నొనర్చుచున్నారు. ఇతరే=ప్రాణస్వరూపము నెఱుంగనివారలు, ఇతరస్మిన్=ఇతరమయిన కృష్ణపక్షమునందే, ఇష్టం కుర్వంతి = యాగాదికము నాచరించుచున్నారు.

తా. సృష్టికి సాధనభూతమును, మిథునరూపమును అగునది ఎవనియందు గలదో అతఁడే ప్రజాపతి. అతనిని సంవత్సరాత్మకునిగా భావించి వెనుకటి మంత్రమునందు చెప్పఁబడినది. ఈమంత్రమునందు సంవత్సరావయవమగు మాసముగా చెప్పఁబడుచున్నది. మాసస్వరూపమయి సృష్టిసాధనరూపమిథునాత్మకుఁడగు ప్రజాపతికి కృష్ణపక్షమే రయి అనఁగా అన్నము. ఇదియే చంద్రరూపము. ఇదియొకభాగము. శుక్లపక్షము ప్రాణము. అనఁగా భోక్తయగు ఆదిత్యుఁడు ప్రాణవేత్తలగు వారలు శుక్లపక్షాత్మకుఁడగు ఆత్మనే అంతట చూచుచున్నారు. వారు యాగాదికమునుకూడ శుక్లపక్షమునందే ఆచరించుచున్నారు. శుక్లపక్షాత్మకుఁడగు ఆత్మనెఱింగినవారలు కృష్ణపక్షమునందు యాగాదికము నాచరించినను ప్రాణవ్యతిరేకముగ కృష్ణపక్షబుద్ధియే వారికి లేదు కావున వారు శుక్లపక్షమునం దాచరించిన యాగాదికమువలన కలిగెడిఫలమే వారికి కలిగెడిని. ప్రాణాత్మదర్శనము లేనివారలకు సర్వదా కృష్ణపక్షమే కావున వారు శుక్లపక్షమునందు యాగాదికర్మలనాచరించినను కృష్ణపక్షమునందు యాగము నాచరించిన వారేయగుచున్నారు.

ప్రథమప్రశ్నము—౧౩-వ మంత్రము.

మూ. అహోరాత్రో వై ప్రజాపతిస్తస్యాహరేవ ప్రాణో రాత్రిరేవ రయిః ప్రాణం వా ఏతే ప్రస్కందంతి యే దివా రత్యా సంయుజ్యంతే బ్రహ్మచర్యమేవ తద్యద్రాత్రౌ రత్యా సంయుజ్యంతే. ౧౩

పద. అహోరాత్రః వై ప్రజాపతిః తస్య అహః ఏవ ప్రాణః రాత్రిః ఏవ రయిః ప్రాణం వా ఏతే ప్రస్కందంతి యే దివా రత్యా సంయుజ్యంతే బ్రహ్మచర్యం ఏవ తత్ యత్ రాత్రౌ రత్యా సంయుజ్యంతే. ౧౩

టీక. అహోరాత్రః = పగలురాత్రియును, ప్రజాపతిఃవై=ప్రజాపతియేగదా, తస్య=ఆయహోరాత్రరూపుఁడును మిథునాత్మకుఁడును అగు ప్రజాపతికి, అహఃఏవ=పగలే, ప్రాణః=భోక్తయగుఅగ్ని, రాత్రి ఏవ=రాత్రియే, రయిః=అన్నము, యే=ఎవ్వరు? దివా=పగటియందు, రత్యా=సంభోగకారణమగుస్త్రీతో, సంయుజ్యంతే = కూడుకొనుచున్నారో, ఏతే=వీరలు, ప్రాణంవా=అహోరూపమగు ప్రాణమునే—జీవునే, ప్రస్కందంతి=శోషింపఁజేయుచున్నారు. యత్ = ఎయ్యది, రాత్రౌ=రాత్రియందు, రత్యా = సంభోగకారణమగుస్వభార్యలో, సంయుజ్యంతే = కూడుకొనుచున్నారో, తత్=అది, బ్రహ్మచర్యం ఏవ=బ్రహ్మచర్యమే (యగుచున్నది).

తా. (వెనుకటిమంత్రమునందు సంవత్సరావయవమగు మాసాత్మక ప్రజాపతియొక్క స్వరూపవివరణము చెప్పఁబడినది. ఈమంత్రమునందు మాసావయవరూపమగు అహోరాత్రాత్మక స్వరూపముగఁ జెప్పఁబడుచున్నది:—) అహోరాత్రరూపమగు మిథునమునందు అహస్సు—పగలే ప్రాణరూపమగు అగ్ని, భోక్తయనంబడును. రాత్రియే రయి—అనఁగా

అన్నము పగలు ప్రాణస్వరూపము కావున ఎవ్వరు పగలు స్త్రీసంగమము నొనర్తురో అట్టిమూఢులప్రాణములు శిథిలములయి పోవుచున్నవి. కావున పగలు స్త్రీసంగమము చేయఁగూడదని ప్రాసంగికముగ దివాసంభోగము నిషేధింపఁబడినది. రాత్రియందు స్వస్త్రీసంగమము చేయఁబడినయెడల అది బ్రహ్మచర్యముతో సమానము కావున స్వభార్యయందు ఋతుకాలగమనము ప్రశస్తమని చెప్పఁబడినది. ఇదియు ప్రాసంగికముగ విధియని గ్రహింపవలయును. ఆయహోరాత్రాత్మకుఁ డగు ప్రజాపతి వ్రీహియవాద్యాత్మకుఁడుగా నగుచున్నాఁడు.

ప్రథమప్రశ్నము.—౧౪-వ మంత్రము.

**మూ.** అన్నంవై ప్రజాపతిస్తతోహవై తద్రేతస్తస్మా దిమాః ప్రజాః ప్రజాయంతే. ఇతి ౧౪

పద. అన్నం వై ప్రజాపతిః తతః హ వై తత్ రేతః తస్మాత్ ఇమాః ప్రజాః ప్రజాయంతే. ఇతి. ౧౪

టీ. అన్నంవై = వ్రీహియవాద్యాత్మకమగు అన్నమే, ప్రజాపతిః= ప్రజాపతి, తతః=ఆయన్నమునుండియే, తత్ =ఆ, రేతః=రేతస్సు, (ప్రజాయతే=పుట్టుచున్నది) తస్మాత్ =ఆరేతస్సువల్లనుండియే, ఇమాః ప్రజాః=ఈ ప్రజలు, ప్రజాయంతే=పుట్టుచున్నారు.

తా. ఇటుల ప్రాణాదిక్రమముగ పరిణామమును పొందిన వ్రీహియవాద్యాత్మకమగు అన్నమే ప్రజాపతి యగుచున్నాఁడు. ఎట్లనఁగా తినఁబడిన ఆయన్నమునుండియే ప్రాణులయొక్క పుట్టుకకు బీజభూతమగు రేతస్సు కలుగుచున్నది. ఆరేతస్సునుండియే—అనఁగా స్త్రీయందుంచబడిన ఆరేతస్సువల్లనుండియే, మనుష్యపశ్వాదిలక్షణమగు ప్రాణిసమూహము పుట్టుచున్నది. ఇటుల చంద్రాదిత్యరూపమగు మిథునాదిక్రమమునుండి అహోరాత్రాంతమయిన మిథునమువలన అన్న, రక్తరేతోద్వారములచేత ప్రాణిసమూహమంతయు పుట్టుచున్నదని నిర్ణీతమయినది.

ప్రథమప్రశ్నము—౧౩-వ మంత్రము.

మూ. తద్యే హ వై తత్ప్రజాపతివ్రతం చరంతి తే మిథున ము త్పాదయంతే తేషామేవైష, బ్రహ్మలోకో యేషాం త పో బ్రహ్మచర్యం యేషు సత్యం ప్రతిష్ఠితమ్. ౧౩

పద. తత్ యే హ వా ఏతత్ ప్రజాపతివ్రతం చరంతి తే మిథునం ఉత్పాదయంతే, తేషాం ఏవ ఏషః బ్రహ్మలోకః యేషాం తపః బ్రహ్మచర్యం యేషు సత్యం ప్రతిష్ఠితమ్. ౧౩

టీ. తత్=అందువలన, యే=ఏగృహస్థాశ్రములు, ఏతత్=ఈ, ప్రజాపతివ్రతం=ప్రజాపతివ్రతమును, (అనఁగా ఋతుకాలమునందు రాత్రియందు స్వభార్యాగమనమును చేయుచున్నారో? తే=ఆగృహస్థులు, మిథునం=పుత్త్రపుత్త్రికలను, ఉత్పాదయంతే = పుట్టించుచున్నారు. తేషాంఏవ=అట్టి వారలకే, ఏషః=ఈ, బ్రహ్మలోకః=బ్రహ్మలోకము, ఏషాం=ఎవ్వారికి, తపః=తపస్సున్నా, బ్రహ్మచర్యం = బ్రహ్మచర్యమున్నా, యేషు = ఎవ్వారియందు, సత్యంప్రతిష్ఠితం=సత్యము ప్రతిష్ఠితమో, తేషాంఏవ=వారలకే, ఏషః బ్రహ్మలోకః=పితృయాణలక్షితమగు చంద్రసంబంధమయిన బ్రహ్మలోకము అగుచున్నది.

తా. వెనుక చెప్పఁబడినప్రకారము ఏగృహస్థాశ్రములు పూర్వోక్తమయిన ప్రజాపతివ్రతమును—అనఁగా ఋతుకాలమునందు రాత్రులందు స్వభార్యాగమనము చేయుంట యనువ్రతమును అనుష్ఠించుచుందురో వారికి పుత్త్రపుత్త్రికా సంతానరూపమగు మిథునము కలుగును. ఇది వారలకు దృష్టఫలము. ఈదృష్టఫలమే గాక అదృష్టఫలముకూడఁ గలదని చెప్పఁబడుచున్నది:- ఇష్టాపూర్తకర్మల నొనర్చినవారలకు పితృయాణలక్షణమగు ఏచంద్రలోక

సౌఖ్యానుభవముగలదో అట్టి బ్రహ్మలోక సౌఖ్యానుభవము సత్యశీలురై తపోవంతులయి ఋతుకాలమునందుమాత్రమే స్వభార్యాగమనము చేయుచు ఋతువ్యతిరిక్తకాలమునందు స్వభార్యయందుకూడ బ్రహ్మచర్యమును పరిపాలించువారలకు కలుగును. (మూలమునందు చెప్పఁబడిన 'బ్రహ్మలోక' పదము పితృయాణ సాధ్యమగు చంద్రలోకపరముగ ప్రకరణము ననుసరించి యిట భాష్యమునందు వ్యాఖ్యాతమైనది.)

ప్రథమప్రశ్నము—౧౬-వ మంత్రము.

మూ. తేషా మసౌవిరజో బ్రహ్మలోకో న యేషుజిహ్మ మనృ
తం న మాయా. ౧౬

ఇత్యథర్వవేదీయ ప్రశ్నోపనిషది ప్రథమః ప్రశ్నః.

పద. తేషాం అసౌ విరజః బ్రహ్మలోకః న యేషు జిహ్మం అనృతం న మాయా. ౧౬

టీక. యేషు=ఎవ్వరియందు, జిహ్మ=కౌటిల్యము, న=లేదో, అనృతం=అసత్యము, మాయా=మాయయు, న=లేదో, తేషాం=వారికే. అసౌ=ఈ, విరజః=పాపములేని, బ్రహ్మలోకః=బ్రహ్మలోకము.

తా. (ఇదివఱకు గతమంత్రమునందు చంద్రోపలక్షితమగు బ్రహ్మలోకము చెప్పఁబడినది. ఈమంత్రమునందు ఆదిత్యోపలక్షితమగు బ్రహ్మలోకవిషయము ప్రతిపాదింపఁబడుచున్నది:—) ఏబ్రహ్మలోకము ఆదిత్యాత్మకమో, ఉత్తరాయణమార్గప్రాప్యమో ప్రాణాత్మకమో అది విరజము—అనఁగా శుద్ధము. చంద్రబ్రహ్మలోకమువలె వృద్ధిక్షయాది కళంకసహితముకాదో, అట్టి బ్రహ్మలోకమును పొందువార లెవ్వరనఁగా బ్రహ్మచర్య, వానప్రస్థ, సన్యాసాశ్రమస్థులగు అధికారులకే ఆదిత్యోపలక్షితమగు

బ్రహ్మలోకము ప్రాప్తించును. జిహ్మము, అసత్యము, మాయ యనుదుర్గుణములు ఎవ్వరియందు లేవో అట్టివారలకే ఆయా దిత్యోపలక్షితమగు బ్రహ్మలోకమని చెప్పుటచేత బ్రహ్మచర్య, వానప్రస్థ, సన్న్యాసాశ్రమలందు జిహ్మ, అనృత, మాయాదిగుణము లుండవలసిన నిమిత్తమే లేదు. గృహస్థాశ్రమముల విషయ మట్టిదికాదు, వారి కెప్పుడున్నూ పరస్పరము విరుద్ధములుగనుండు అనేకవిధవ్యవహారములతోటి సంబంధము తప్పకయుండును ఆయాసందర్భముల ననుసరించి కొందఱితో కుటిలత్వము అనఁగా వక్రభావమును సలుపుట సంభవించును. గృహస్థులగు వారలకు ఆటపాటలందు నర్మసంభాషణాదికములం దొకప్పు డసత్యము చెప్పవలసివచ్చును. అదేవిధముగా మాయాసంబంధమయిన వ్యవహారమున్నూ సలుపక తప్పదు. మాయయనఁగా లోపల ఒకటి పెట్టుకొని బయిటికి తద్భిన్నముగ సంచరించుట, దీనినే మిథ్యాచారమనియు చెప్పుదురు. గృహస్థవ్యతిరిక్తులగు బ్రహ్మచర్య, వానప్రస్థ, సన్న్యాసాశ్రములందు కౌటిల్య, అనృత, మాయావ్యవహారము లుండుటకు అవకాశము లేదు కావున వారికి వారిసాధనానురూపమగు విశుద్ధమగు బ్రహ్మలోకము కలిగితీరును. జ్ఞానయుక్తముగ సత్కర్మానుష్ఠానము చేయు వారలకు మాత్రమే విశుద్ధమగు బ్రహ్మలోకము కలుగును. జ్ఞానయుక్తముగ కాక కేవల కర్మఠులయిన వారలకు మాత్రము చంద్రలక్షణమగు బ్రహ్మలోకము కలిగితీరును.

వివరణము:— బ్రహ్మచారి,వానప్రస్థ సన్న్యాసాశ్రములకు ఆదిత్యోపలక్షితమగు బ్రహ్మలోకము ప్రాప్తించునని చెప్పినవిషయము, పరమహంసవ్యతిరిక్తులగు కుటీచక, బహూదక హంసలను సన్న్యాసాశ్రమప్రవిభేదముగల వారి విషయముగాని పరమహంసాశ్రమము గలవారి విషయము మాత్రముకాదని గ్రహించునది. పరమహంసాశ్రములకు బ్రహ్మలోకమునందుకూడ విరక్తియే కావున వారికి బ్రహ్మలోకప్రాప్త్యభిలాషయే లేదు.

☞ అనుభూతి ప్రకాశము:— ప్రశ్నోపనిషద్వివరణము అనుభూతిప్రకాశమునందు ౭-వ అధ్యాయము. ౧౦౦ శ్లోకములు కలిగియున్నది. ఈ ప్రథమప్రశ్నముయొక్క వివరణము ౧—౨౦ శ్లోకములలో వివరింపఁబడినది. గ్రంథాంతమునందీ శ్లోకములను గాంచునది.

ఆత్మపురాణము:— ప్రశ్నోపనిషద్వివరణము ఆత్మపురాణమునందు ౧౭-వ అధ్యాయము. దీనియందు దాదాపు ౧౫ శ్లోకములు గలవు. ఈ ప్రథమప్రశ్నవివరణము ౫౦ శ్లోకములలో వివరింపఁబడినది. గ్రంథాంతమునందీ శ్లోకములను గాంచునది.

ప్రశ్నోపనిషత్తునందు ప్రథమప్రశ్నము సటీకము సమాప్తము.

శ్రీగురుభ్యో నమః హరిః ఓమ్.

# ప్రశ్నోపనిషత్తు

(అథర్వవేదాంతర్గతము)

## ఆంధ్రటీకాతాత్పర్య వివరణసమన్వితము.

---

## ద్వితీయ ప్రశ్నము.

**మూ. అథ హైనం భార్గవో వైదర్భిః పప్రచ్ఛ భగవన్ కత్యేవ**
**దేవాః ప్రజాం విధారయన్తే కతర ఏత త్ప్రకాశ**
**యంతే? కః పున? రేషాం వరిష్ఠ ఇతి. ౧**

పద. అథ హ ఏనం భార్గవః వైదర్భిః పప్రచ్ఛ భగవన్ కతి ఏవ దేవాః ప్రజాం, విధారయన్తే కతరే ఏతత్ ప్రకాశయంతే కః పునః ఏషాం వరిష్ఠః ఇతి. ౧

టీ. అథ=కబంధుఁడను మహర్షి యడిగిన ప్రశ్నమునకు పిప్పలాద మహర్షి సమాధానము చెప్పినపిదప, ఏనం=ఈపిప్పలాదుని, వైదర్భిః = విదర్భునిపుత్త్రుఁడగు, భార్గవః=భార్గవుఁడనుమహర్షి, భగవన్ = ఓభగవంతా! కతిఏవదేవాః=ఎందఱు దేవతలు, ప్రజాంవిధారయంతే = దేహమును విశేషముగా ధరించుచున్నారు? కతరే=ఎందఱు, ఏతత్=దీనిని, ప్రకాశయంతే=

ప్రకాశింపఁజేయుచున్నారు? ఏషాం=వీరిలో, కఃపునః = ఎవ్వఁడు, వరిష్ఠః ఇతి=శ్రేష్ఠుఁడుఅని, పప్రచ్ఛహ=అడిగెను.

తా. (కబంధమహర్షి యడిగిన ప్రశ్నమునకు సమాధానముగా పిప్పలాదమహర్షి ప్రజాపతిమొదలుకొని ప్రజాసృష్టివఱకు ఉండెడిభేదములను తెలియపఱిచినాఁడు) ఆతెలియపఱుచునపుడు ప్రజాపతియే ఉపభోక్తయగు ప్రాణమనియు చెప్పియున్నాఁడు. ఈప్రాణమే ప్రజాపతియనియు ఉపభోక్త యనియు ఈదేహమునందే బాగుగా నిరూపించి చెప్పుటకుఁగాను ఈప్రశ్నము ఆరబ్ధమయినది:—కబంధుఁ డడిగినప్రశ్నమునకు పిప్పలాదుఁడు సమాధానము చెప్పినతరువాత విదర్భునిపుత్త్రుఁడగు భార్గవుఁడనుమహర్షి ఈవిధముగా ప్రశ్నమునొనర్చెను:—౧. ఓపూజ్యుఁడవగు పిప్పలాదమహర్షీ! ఎందఱుదేవతలు ఈదేహమును చక్కఁగా భరించుచున్నారు?

౨. బుద్ధీంద్రియ కర్మేంద్రియ ప్రవిభక్తమయిన యీదేహమును ఎందఱుదేవతలు స్వమాహాత్మ్యప్రకటనపూర్వకముగా ప్రకాశింపఁజేయుచున్నారు?

౩. కార్యకారణలక్షణభూతులగు వీరిలో ప్రధానమెవ్వఁడు? అని మూఁడుప్రశ్నములను అడిగెను.

ద్వితీయప్రశ్నము—౨-వ మంత్రము.

మూ. తస్మైసహోవాచాకాశోహవా ఏషదేవో వాయురగ్ని
రాపః పృథివీ వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రంచ, తే ప్రకాశ్యాభి
వదన్తి వయ మేతద్బాణమవష్టభ్యవిధారయామః. ౨

పద. తస్మై సః హ ఉవాచ ఆకాశః హ వై ఏష దేవః వాయుః అగ్నిః ఆపః పృథివీ వాక్ మనః చక్షుః శ్రోత్రం చ, తే ప్రకాశ్య అభివదన్తి వయం ఏతత్ బాణం అవష్టభ్య విధారయామః. ౨

టీ. తస్మై=ఆభార్గవునికొఱకు, సః=ఆపిప్పలాదుఁడు, ఉవాచహ=ఈ విధముగా బదులు పలికెను:—ఏషః=ఈ, దేవః ఆకాశః హ=ప్రకాశించు నట్టి ఆకాశాభిమాని దేవతయు, వాయుః, అగ్నిః, ఆపః, పృథివీ=వాయువు, అగ్ని, జలములు, భూమి, వీని యభిమానదేవతలున్ను, వాక్ మనః చక్షుః శ్రోత్రంచ = వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రాభిమాన దేవతలున్ను, తే=వారందఱు, వయం=మేము, ఏతత్ =ఈ, బాణం=దేహమును, అవష్టభ్య=పట్టుకొని, విధారయామః ఇతి=ధరించుచున్నామని, ప్రకాశ్య అభివదంతి = స్పష్టముగాఁ జెప్పుచున్నారు.

తా. ఈవిధముగా ప్రశ్నము నడిగినభార్గవునకు పిప్పలాదమహర్షి సమాధానము చెప్పఁదలఁచి ఆఖ్యాయికారూపమున వివరించుచున్నాఁడు:— ఆకాశ, వాయు, అగ్ని, జలము, పృథివి, యను శరీరారంభకములగు పంచమహాభూతాభిమాని దేవతలున్ను, వాగాది కర్మేంద్రియాభిమాని దేవతలున్ను చక్షుశ్శ్రోత్రాది జ్ఞానేంద్రియాభిమానిదేవతలున్ను, మనో బుద్ధ్యభిమాని దేవతలున్ను — అనఁగా కార్యకరణలక్షణరూపులగు ఆ దేవతలందఱు మేమే ఎక్కువ మేమే ఎక్కువ అని తమతమ శ్రేష్ఠత్వమును స్పర్థాపూర్వకముగ నిటులపలుకుచున్నారు. ఎట్లనఁగా— మేమే ఈకార్య కరణసంఘాతాత్మకమగుశరీరమును ప్రాసాదాదికమును స్తంభము వహించి యున్నటుల వహించినవారలమయి పడిపోకుండా బాగుగ ధరించి యున్నాము. ఈదేహమును నేనొక్కఁడనే పడిపోకుండా ధరించుచున్నానని ఒక్కొక దేవతయుం తలచుచున్నదని భావము.

వివరణము.—మూలమునందుఁగల "ఆకాశోహవా ఏషదేవః" అను చోట గలదేవశబ్దము సర్వత్ర గ్రహించి అర్థమును చెప్పుకొనవలయును. లేని

యెడల వాయ్వాదిభూతములు, ఇంద్రియములు జడములు కావున అభివద నాదిరూపమగు చేతనవ్యవహారము సిద్ధింపనే సిద్ధింపదు. ఇట్టి తావులందంతట,

సూ. అభిమాని వ్యపదేశస్తు విశేషానుగతిభ్యాం, బ్ర-సూ. ౨-౧-౫.

అనున్యాయము ననుసరించి అభిమాని దేవతాగ్రహణము శాస్త్రసమ్మతమని ఎఱుంగునది.

ఆకాశము అవకాశప్రదానముచేతను, వాయువు ప్రాణనముచేతను ఇటుల శరీరధారణమునం దేకదేశమును తాము నలుపుచున్నను తామే శరీరధారణమునంతయును నలుపుచున్నటుల ఒక్కొకరు పలుకుచున్నారని భావము.

బాణశబ్దవ్యుత్పత్తి:—

౧. వాతి కుత్సితంగంధం వహతీతి బాణః=చెడువాసన గలదికావున శరీరము బాణ మనంబడును. వకారబకారములకు అభేదము.

౨. వణతి వినాశంగచ్ఛతీతి, వణం, వణమేవవాణం, బాణం, వబయోరభేదః. నశించునది యని భావము.

3. బాణవత్ దేశాత్ దేశాంతరం గచ్ఛతీతివాబాణం=బాణము వలె ఒకచోటినుండి మఱొకచోటికి పోవునది కావున బాణమనంబడును.

ఆకాశాదిభూతపంచకము శరీరాకారముగా పరిణమించుచున్నది కావున కార్యలక్షణమనంబడును.

జ్ఞానకర్మేంద్రియములు జ్ఞానసాధనభూతము లగుచున్నవి కావున కరణలక్షణము లనంబడును.

ద్వితీయప్రశ్న — 3-వ మంత్రము.

**మూ.** తాꣳవరిష్ఠః ప్రాణఉవాచ మామోహమాపద్యథాహ
మేవైతత్పంచధాఽఽత్మానం ప్రవిభజ్యైతద్బాణ మవ
ష్టభ్య విధారయామీతి తేఽశ్రద్ధధానా బభూవుః. 3

పద. తాన్ వరిష్ఠః ప్రాణః ఉవాచ మా మోహం ఆపద్యథ అహం ఏవ ఏతత్ పంచధా ఆత్మానం ప్రవిభజ్య ఏతత్ బాణం అవష్టభ్య విధార యామి ఇతి తే అశ్రద్ధధానాః బభూవు. 3

టీక. వరిష్ఠః=శ్రేష్ఠమగుప్రాణము, తాన్=ఆప్రకారము మేమే శరీరమును భరింపుచున్నారమని పలుకుచున్న ఆకాశాదిభూతములను ఇంద్రియములనుగూర్చి, ఉవాచ=ఈచెప్పఁబోవువిధముగా పలికెను. (యూయం=మీరు) మోహం=అభిమానమును, మాఆపద్యథ=పొందకుఁడు, అహం ఏవ=నేనే, ఆత్మానం=నన్ను, పంచధా=ఐదువిధములుగా, ప్రవిభజ్య = విభజించుకొని, ఏతత్ బాణం=ఈశరీరమును, అవష్టభ్య=పట్టుకొని, విధారయామి = ధరించుచున్నాను, ఇతి=ఇట్లనిపలికెను, తే=ఆభూతపంచక ఇంద్రియాభిమానిదేవతలు, అశ్రద్ధధానాః=నమ్మకములేనివారలు, బభూవుః=అయిరి.

తా. ఈశరీరమును మేమే భరింపుచున్నాము, మేమే భరింపుచున్నారమని ఒకరితోనొకరు పోట్లాడుకొనుచున్న భూతపంచకమును, జ్ఞానకర్మేంద్రియములను వరిష్ఠమగు ప్రాణముగాంచినదయి మీకేల ఈయవివేకము? అభిమానమును పరిత్యజింపుఁడు. ఈదేహమును మీలో ఎవ్వరును భరించుటలేదు. నేనే నన్ను ఐదుగా ప్రాణాపానాది వృత్తిభేదములు కలుగునటుల విభజించుకొని ఈదేహమును భరించుచున్నాను అని పలుకఁగా ప్రాణముచెప్పినవాక్యమునందు ఆకాశాద్యభిమానిదేవతలకు నమ్మకము లేకపోయెను—అనఁగా నేను అవకాశప్రదానముచేత దేహమును భరించుచున్నానని ఆకాశాభిమాని

దేవతయు, అట్లే వాయ్వాద్యభిమానిదేవతలును మేమే యీదేహమును ధరించుచుండఁగా ఈ ప్రాణమువచ్చి తానే యీదేహమును ధరించుచున్నట్లున్ను మన మేమియు ధరించుటలేనట్లున్ను చెప్పినమాట విశ్వసనీయము కాదని తలంచెనని భావము.

ద్వితీయప్రశ్నము—౪-వ మంత్రము.

మూ. సోఽభిమానాదూర్ధ్వ ముత్క్రామత ఇవ తస్మిన్నుత్క్రామత్యథేతరే సర్వఏవోత్క్రామంతే తస్మింశ్చ ప్రతిష్ఠమానే సర్వఏవ ప్రతిష్ఠన్తే, తద్యథామక్షికా మధుకరరాజాన ముత్క్రామంతం సర్వాఏవోత్క్రామంతే తస్మింశ్చప్రతిష్ఠమానే సర్వాఏవప్రాతిష్ఠన్త ఏవం వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రంచతే ప్రీతాఃప్రాణం స్తున్వంతి ౪

పద. సః అభిమానాత్ ఊర్ధ్వం ఉత్క్రామతే ఇవ తస్మిన్ ఉత్క్రామతి అథ ఇతరే సర్వే ఏవ ఉత్క్రామంతే తస్మిన్ చ ప్రతిష్ఠమానే సర్వే ఏవ ప్రతిష్ఠంతే తత్ యథా మక్షికాః మధుకరరాజానం ఉత్క్రామంతం సర్వాః ఏవ ఉత్క్రామంతే తస్మిన్ చ ప్రతిష్ఠమానే సర్వాః ఏవ ప్రాతిష్ఠంతే ఏవం వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రం చ తే ప్రీతాః ప్రాణం స్తున్వంతి. ౪

టీక. సః=ఆప్రాణము, అభిమానాత్=రోషమువలన, ఊర్ధ్వం=పైకి, ఉత్క్రామతే ఇవ=ఎగురఁబోయెను, తస్మిన్-ఆప్రాణము, ఉత్క్రామతి=లేచుచుండఁగా, అథ=తరువాత, ఇతరే=ఇతరులగు, సర్వఏవ = అందఱు, ఉత్క్రామంతే=లేచిపోవుచున్నారు, తస్మిన్=ఆప్రాణము, ప్రతిష్ఠమానేచ=ఊరకయుండఁగా, సర్వఏవ=అందఱు, ప్రతిష్ఠన్తే=ఊరకనిలిచియుంటున్నారు, తత్ యథా=ఆవిషయమెట్లనఁగా, సర్వాః ఏవ మక్షికాః = తేనటీగలు

అన్నియును, ఉత్క్రామంతం=ఎగిరిపోవుచున్న, మధుకరరాజానం=తేనెటీగల రాజునను సరించి, ఉత్క్రామంతే = ఎగిరిపోవుచున్నవి, తస్మిన్=ఆ తేనెటీగల రాజు, ప్రతిష్ఠమానేచ = నిలిచియుండఁగా, సర్వాఏవ=తేనెటీగలు అన్నియు, ప్రాతిష్ఠన్త = నిలిచియుంటున్నవి, ఏవం=ఇదేవిధముగా, వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రంచ=వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రములను ఇంద్రియములును, పంచభూతములును (ప్రాణను ననుసరించుచున్నవి.) తే = ఆపంచభూతములు వాగాదీంద్రియములు (ప్రాణమాహాత్మ్యమును స్వయముగా తెలిసికొనుటవలన, ప్రీతాః=ప్రీతిగలవై, ప్రాణం=ప్రాణమును, స్తున్వంతి=కొనియాడుచున్నవి.

తా. ప్రాణము తాను యథార్థవిషయమును చెప్పినను తనమాట యందు వాగాదీంద్రియములకు విశ్వాసము లేకపోవుటచేత ప్రాణము రోషముగలదయి దేహమునుండి బయలువెడలి వెడలకముందే వాగాదీంద్రియములకు సంభవించిన గతి దృష్టాంతపూర్వకముగ విశదీకరింపఁబడుచున్నది:—ప్రాణము దేహమునుండి బయలువెడలుట కుపక్రమింపఁగనే వాగాదీంద్రియములు సైతము తేనెటీగలు అన్నియుం తమ రాజయిన పోతుటీగ వెడలిపోవునెడల దానిని వెన్నాడి ఎటులపోవునో అది నిలిచియున్నయెడల దాని ననుసరించి ఎటుల నిలిచియుండునో ఆదేవిధముగా ఆప్రాణముతోడనే బయలువెడలుటకు సిద్ధపడగా ఆవాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రాదీంద్రియములు ప్రాణము చెప్పినమాటలందు తమ కింతకుముందున్న అపనమ్మకము తప్పని తెలిసికొన్నవయి ప్రాణమాహాత్మ్యమిట్టిది గదా యని తెలిసికొని ప్రీతికలిగి ప్రాణమునిట్లు కొనియాడుచున్నవి.

ద్వితీయప్రశ్నము—౫-వ మంత్రము.

మూ. ఏషోఽగ్ని స్తపత్యేష సూర్యఏషపర్జన్యో మఘవానేష
వాయురేష పృథివీ రయి ర్దేవః స్స దసచ్చామృతం చ
యత్. ౫

పద. ఏషః అగ్నిః తపతి ఏషః సూర్యః ఏషః పర్జన్యః మఘవాన్ ఏషః వాయుః ఏషః పృథివీ రయిః దేవః సత్ అసత్ చ అమృతం చ యత్. ౫

టీ. ఏషః=ఈప్రాణము, అగ్నిః=అగ్నిస్వరూపమయి, తపతి=ప్రజ్వలించుచున్నది, ఏషః=ఈప్రాణము, సూర్యః=సూర్యస్వరూపమయి, (ప్రకాశతే = ప్రకాశించుచున్నది.) ఏషః=ఈప్రాణము, పర్జన్యః=మేఘస్వరూపమయి, (వర్షతి=వర్షించుచున్నది) ఏషః=ఈప్రాణము, మఘవా=ఇంద్రస్వరూపమయి (పాలయతి=ప్రజలను పరిపాలించుచున్నది.)ఏషః=ఈప్రాణము, వాయుః=ఆవహప్రవహాదిభేదముగల వాయుస్వరూపమయి (వహతి=మేఘములను జ్యోతిశ్చక్రాదికమును, వహించుచున్నది.) ఏషః = ఈప్రాణము, పృథివీ = భూస్వరూపమయి (ధారయితా = సకలమగు జగత్తును ధరించుచున్నది. ఏషః దేవః=ఈప్రాణము, రయిః=చంద్రస్వరూపమయి, (పోషయతి=సర్వమును పోషించుచున్నది.) యత్ = ఏయది, సత్=మూర్తమో, అసత్ చ=అమూర్తమో, అమృతం=దేవతలకు స్థితిభూతమగుఅమృతమో, (తత్=అదియు,) ఏషః=ఈప్రాణమే.

తా. ౧. ఈప్రాణమే అగ్నిస్వరూపమయి ప్రజ్వలించుచున్నది.

౨. ఈప్రాణమే సూర్యస్వరూపమయి ప్రకాశించుచున్నది.

౩. ఈప్రాణమే మేఘస్వరూపమున అంతట వర్షించుచున్నది.

౪. ఈప్రాణమే ఇంద్రస్వరూపమున సకలప్రాణులను పరిపాలించుచున్నది.

౫. ఈప్రాణమే ఆవహప్రవహాదిభేదములుగల వాయుస్వరూపముగలదై మేఘములను జ్యోతిశ్చక్రాదికములను వహించుచున్నది.

౬. ఈప్రాణమే పృథివీస్వరూపముగలదయి ఈజగత్తునంతయు ధరించుచున్నది.

౭. ఈప్రాణమే చంద్రస్వరూపము గలదయి సకల జగత్తును పోషించుచున్నది.

౮. వేయేల ఏయది మూర్తవస్తువో, ఏయది అమూర్తవస్తువో, ఏయది అమృతమో ఆదియంతయు నీప్రాణమే గాని మఱొకటి కాదు.

ద్వితీయప్రశ్నము.—౬-వ మంత్రము.

**మూ.** అరా ఇవరథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠితం,
ఋచో యజూంషిసామాని యజ్ఞఃక్షత్రం బ్రహ్మ చ.

పద. అరాః ఇవ రథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠితం, ఋచః యజూంషి సామాని యజ్ఞః క్షత్రం బ్రహ్మ చ. ౬

టీ. రథనాభౌ=రథముయొక్క నాభియందు, అరాఇవ = బండియాకులవలెనే, ప్రాణే=ప్రాణమునందు, ఋచః యజూంషి సామాని = ఋగ్యజుస్సామమంత్రములును, యజ్ఞః=తన్మంత్రసాధ్యమగు యజ్ఞమున్ను, క్షత్రం= సర్వమును పరిపాలింప సమర్థుఁడగు క్షత్రియుఁడున్ను, బ్రహ్మచ=ఆయజ్ఞాది కర్మలనాచరించుటకు అధికృతుఁడగు బ్రాహ్మణుఁడున్ను, సర్వం=శ్రద్ధాది నామాంతములగు పంచదశకళలున్ను, ప్రతిష్ఠితం = స్థితికాలమునందు ఉంచఁబడినవి.

తా. బండిచక్రముయొక్క మధ్యప్రదేశమునందు బండియొక్క ఆకులన్నియు ఏవిధముగా ప్రతిష్ఠితములయి యుండునో ఆదేవిధముగా

శ్రద్ధాదినామాంతములగు సర్వము ప్రాణమునందే స్థితికాలమునందు ప్రతిష్ఠి తములయినవి. ఆదేవిధముగా ఋక్కులు, యజుస్సులు, సామములను త్రివిధ మంత్రములున్నూ తన్మంత్రసాధ్యమగు యజ్ఞమున్నూ సర్వమును పరిపాలించుసామర్థ్యముగల క్షత్రియజాతియు, తద్యజ్ఞాదికర్మాచరణమునం దధికృతుఁడగు బ్రాహ్మణుఁడును వీరందఱు ప్రాణముయొక్క స్వరూపములే. శ్రద్ధాది నామాంతములు ౧౬ కళలు అని ఈఉపనిషత్తుయొక్క ఆఱవప్రశ్నమునందు ౪-వ మంత్రమునందు ముందు చెప్పఁబడియున్నది:—

శ్రద్ధ, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి, ఇంద్రియములు, మనస్సు, అన్నము, వీర్యము, తపస్సు, మంత్రములు, కర్మ, లోకములు, నామము అని కళలు పదునైదు.

వివరణము:—ప్రపంచమునందుఁగల సకలకర్మలు, తత్సామర్థ్యము, తత్సాధనము, తత్కర్మ ఇవియన్నియు ప్రాణము నవలంబించియున్నవనియు, ఇవన్నియు జడవస్తువులనియు, ప్రాణమే వీనికి చైతన్యము నొసంగుచు ఆధారమును స్థితికర్తయు నాశనకర్తయు నగుచున్నదని భావము.

## ద్వితీయప్రశ్నము—౭-వ మంత్రము.

**మూ. ప్రజాపతి శ్చరసి గర్భే త్వమేవ ప్రతిజాయసే,తుభ్యం ప్రాణప్రజా స్త్విమా బలిం హరంతి యః ప్రాణైః ప్రతితిష్ఠసి. ౭**

పద. ప్రజాపతిః చరసి గర్భే త్వం ఏవ ప్రతిజాయసే,తుభ్యం ప్రాణ ప్రజాః తు ఇమాః బలిం హరంతి యః ప్రాణైః ప్రతితిష్ఠసి.

టీక. ప్రాణ=ఓప్రాణమా, త్వం ఏవ=నీవే, ప్రజాపతిః=ప్రజాపతి స్వరూపుఁడవు, త్వంఏవ=నీవే, గర్భే=గర్భమునందు, చరసి=సంచరించు

చున్నావు. (త్వంఏవ=నీవే) ప్రతిజాయసే=తండ్రికి తల్లికి సమానరూపుఁడ వయి పుట్టుచున్నావు.

ప్రాణ=ఓప్రాణమా, యః=ఏనీవు, ప్రాణైః = చక్షురాదీంద్రియముల తోడ, ప్రతితిష్ఠసి=సర్వశరీరములందు ప్రతిష్ఠితుఁడవయి ఉన్నాఁడవో(అతః= కావున) ఇమాః=ఈ, ప్రజాః=మనుష్యాదులు, తుభ్యం=నీకొఱకు, బలిం= అన్నాదిరూపమగుబలిని, హరంతి=చక్షురాదిద్వారముగా ఇచ్చుచున్నారు.

తా. ఓప్రాణమా! నీవే విరాట్స్వరూపుఁడవు. ఓప్రాణమా! నీవే పితృ గర్భమున రేతోరూపమునను, మాతృగర్భమున పుత్రరూపమునను చరించు చున్నాఁడవు, పిదప ఆపితృమాతృలకు ఏకరూపుఁడవయి నీవే పుట్టుచున్నాఁ డవు. నీవు ప్రజాపతిస్వరూపుఁడవగుటచేత పితృమాతృరూపత్వము సర్వదేహ దేహ్యాకృతిత్వము నీకు సిద్ధించియే యున్నది. నీవు చక్షురాదీంద్రియము లన్నింటితోడ సర్వశరీరములందు ప్రతిష్ఠితుఁడవయి యుంటున్నాఁడవు కావున ఈ మనుష్యాదులందఱు చక్షురాదిద్వారములచేత నీకు అన్నాది రూపమగు బలినొసంగుచున్నారు. నీవు భోక్తవు కావున నీకు తక్కినదంత యు భోజ్యమగుచున్నదని భావము.

ద్వితీయప్రశ్నము—౮-వ మంత్రము.

**మూ. దేవానామసి వహ్నితమః పితౄణాం ప్రథమాస్వధా,**
**ఋషీణాం చరితంసత్య మథర్వాంగిరసా మసి.**

పద. దేవానాం అసి వహ్నితమః పితౄణాం ప్రథమా స్వధా, ఋషీణాం చరితం సత్యం అథర్వాంగిరసాం అసి.

టీక. (ఓప్రాణమా నీవు) దేవానాం=ఇంద్రాదిదేవతలకు, వహ్నితమః= హవిస్సులను పొందించువాఁడవు, అసి=అగుచున్నాఁడవు, పితౄణాం=పితరు

లకు, ప్రథమా=మొదటిదగు, స్వధా=స్వధాకారము, అసి=అగుచున్నాఁడవు, అథర్వాంగిరసాం = అథర్వాంగిరసములకు, (అథర్వమనఁగా ముఖ్యమయిన ప్రాణము, అంగిరసములనఁగా అవయవములు) ఋషీణాం=చక్షురాదీంద్రియ ములకు, సత్యం=సత్యమగు, చరితం=చరితము, అసి=నీవే అగుచున్నావు.

తా. ఓప్రాణమా ! ఇంద్రాదిదేవతలకు హవిస్సును పొందించుదానవు నీవే యగుచున్నావు.

పితరులకు యజ్ఞాదికర్మల నాచరించుటకుముందుగా నాందీముఖశ్రాద్ధము నాచరించియే తరువాత దేవతలకు హవిస్సు నొసంగుచున్నారు కావున అట్టిస్వధ ప్రథమస్వధయగును. అట్టిస్వధను పితరులకు చేర్చుదానవున్నూ నీవే.

మఱియు ఋషులనఁగా చక్షురాదీంద్రియములకున్నూ, అంగిరసము లనంబడు అవయవములకున్నూ అథర్వయనంబడు ముఖ్యప్రాణమునకున్నూ దేహధారణాద్యుపకారలక్షణమగు సత్యము నీవే యగుచున్నావు.

వివరణము:—"వహాసాద్వహ్నిః" అను వ్యుత్పత్తి ననుసరించి వహ్ని యనఁగా పొందింపఁజేయునదియని యౌగికార్థము ఇచట గ్రహింపఁబడినది. యజ్ఞాదిదైవకర్మలందు నాందీశ్రాద్ధము అవశ్యము ప్రథమమున కర్తవ్య మగుటచేతను ఆనాందీశ్రాద్ధమందు పితరులకు స్వధాకారము ఇవ్వవలసి యుండుటచేతను ప్రథమత్వము యుక్తమే యగుచున్నది. 'ఋషగతౌ' అను ధాతువు గత్యర్థకము కావున గత్యర్థకములగు ధాతువులన్నియు జ్ఞానార్థకము లగును కావునను ఋషిశబ్దమిట జ్ఞానజనకచక్షురాదీంద్రియవాచక మగు చున్నది.

ప్రాణాభావే అంగానాం శోషదర్శనాత్ తేషాం అంగిరస్త్వం= ప్రాణములేనియెడల అవయవములు శుష్కించిపోవుచున్నవి కావున ఇట అవయవములు అంగిరసము లనంబడును.

"ప్రాణోఽవా అథర్వా" అని శ్రుతియే చెప్పుచున్నది కావున ముఖ్య ప్రాణము అథర్వ మనంబడును.

ద్వితీయప్రశ్నము—౯-వ మంత్రము.

మూ. ఇంద్ర_స్త్వం ప్రాణతేజసా రుద్రో౽సిపరిరక్షితా,
త్వమ_న్తరిక్షేచరసి సూర్య_స్త్వం జ్యోతిషాం పతిః. ౯

పద. ఇంద్రః త్వం ప్రాణ తేజసా రుద్రః అసి పరిరక్షితా, త్వం అన్తరిక్షే చరసి సూర్యః త్వం జ్యోతిషాం పతిః. ౯

టీ. ప్రాణ=ఓప్రాణమా, త్వం=నీవు, ఇంద్రః = పరమేశ్వరుఁడవు, (త్వం=నీవు) తేజసా=సంహారసామర్థ్యము చేత, రుద్రః అసి=(జగమును సంహారించుచున్నవాఁడవు) రుద్రుఁడవగుచున్నాఁడవు.(త్వం=నీవు) పరిరక్షితా=(సౌమ్యమగు విష్ణ్వాదిరూపము చేత జగత్తును) సంరక్షించువాఁడవు (అసి = అగుచున్నాఁడవు.) త్వం=నీవు, సూర్యః=సూర్యుఁడవయి, అంతరిక్షే=అంతరిక్షమునందు, చరసి=(ఉదయాస్తములఁ బొందుచు) చరించుచున్నాఁడవు, త్వం=నీవే, జ్యోతిషాం=సకలతేజస్సులకు, పతిః=అధిపతివి.

తా. ఓప్రాణమా నీవే పరమేశ్వరుఁడవు, నీవే సంహారసామర్థ్యమున జగత్తును సంహరించినవాఁడవయి రుద్రుఁడవనంబడుచున్నాఁడవు, నీవే సౌమ్యమగు విష్ణ్వాదిరూపమున జగత్తును సంరక్షించువాఁడవు అగుచున్నాఁడవు. నీవే ఆకాశమునందు ఉదయాస్తమయములనందుచు ఎల్లపుడు సంచరించుచున్న సూర్యుఁడవగుచున్నాఁడవు. నీవే సకల జ్యోతిస్సులకు అధిపతివగుచున్నాఁడవు.

వివరణము:—ఇదివఱకు ౫-వ మంత్రమునందు ఈప్రాణమును మఘవయను శబ్దముతో ఇంద్రుఁడని వివరింపఁబడినది. ఈమంత్రమునందు ఇంద్రుడనఁగా 'ఇది పరమైశ్వర్యే' అను ధాతువువలన ఈశబ్దము పుట్టినది కావున పరమేశ్వరుఁడని యర్థము గ్రహించునది.

ద్వితీయప్రశ్నము—౧౦-వ మంత్రము.

**మూ॥ యదాత్వమభివర్షస్యథేమాః ప్రాణతేప్రజాః,**
**ఆనందరూపాస్తిష్ఠన్తి కామాయాన్నం భవిష్యతీతి.**

పద. యదా త్వం అభివర్షసి అథ ఇమాః ప్రాణతే ప్రజాః, ఆనందరూపాః తిష్ఠంతి కామాయ అన్నం భవిష్యతి ఇతి.

టీ. (ప్రాణ=ఓప్రాణమా,) త్వం=నీవు, యదా=ఎప్పుడు, అభివర్షసి=పర్జన్యరూపుఁడవయి వర్షించుచున్నాఁడవో, అథ = అప్పుడు, ఇమాః ప్రజాః=ఈప్రజలు, ప్రాణతే = జీవించుచున్నారు, కామాయ = స్వేచ్ఛగా, అన్నం=అన్నము, భవిష్యతి = కలుగఁగలదు, ఇతి=ఇట్లని, ఆనందరూపాః=ఆనందస్వరూపులయి, తిష్ఠన్తి=ఉంటున్నారు.

తా. ఓప్రాణమా నీవు ఎప్పుడు మేఘస్వరూపమును వహించి వర్షించుచున్నాఁడవో అప్పుడే ఈప్రజలు జీవించుచున్నారు. (మఱియు) ఇఁక తమకు ఇచ్ఛానుసారము అన్నము కలుగఁగలదను అభిప్రాయముగలవారలయి ఆనందస్వరూపులయి ఉంటున్నారు.

మఱొకవిధమగు పదవిభాగాదికము.

పద. యదా త్వం అభివర్షసి అథ ఇమాః ప్రాణ తే ప్రజాః, ఆనందరూపాః తిష్ఠంతి కామాయ అన్నం భవిష్యతి ఇతి.

టీ. ప్రాణ=ఓప్రాణమా, త్వం=నీవు, యదా=ఎప్పుడు, అభివర్షసి=మేఘస్వరూపుఁడవయి వర్షించుచున్నాఁడవో, అథ=అప్పుడు, **తే=నీయొక్క, ఇమాః=ఈ, ప్రజాః=ప్రజలు, ఆనందరూపాః=నీవు వర్షించుటచే, ఆనంద**

స్వరూపులయి, కామాయ=స్వేచ్ఛగా, అన్నం=అన్నము, భవిష్యతి ఇతి = కలుగఁగలదని, తిష్ఠన్తి=ఉంటున్నారు.

తా. ఓప్రాణమా! నీవు ఎపుడు మేఘస్వరూపుఁడవయి వర్షించుచున్నాఁడవో అప్పుడు నీస్వరూపభూతులయినట్టియు, నీయన్నముచేత సంవర్ధితులయినట్టియుం ప్రజలు నీవు వర్షించుటను చూచినంతమాత్రముచేతనే ఆనందస్వరూపులయి (తమకిక) స్వేచ్ఛగా అన్నము లభింపఁగలదను అభిప్రాయముతో సుఖము పొందినవారివలెనే ఉంటున్నారు.

ద్వితీయప్రశ్నము—౧౧-వ మంత్రము.

మూ. వ్రాత్యస్త్వం ప్రాణైకఋషిరత్తా విశ్వస్యసత్పతిః, వయ
మాద్యస్యదాతారఃపితా త్వం మాతరిశ్వనః. ౧౧

పద. వ్రాత్యః త్వం ప్రాణ ఏకఋషిః అత్తా విశ్వస్య సత్పతిః, వయం ఆద్యస్య దాతారః పితా త్వం మాతరిశ్వ నః. ౧౧

టీక. ప్రాణ=ఓప్రాణమా! త్వం=నీవు, 'వ్రాత్యః=సంస్కారవిహీనుఁడవు, ఏకఋషిః=ఏకఋషియను పేరుగల అగ్నివయి,అత్తా=(సకలహవిస్సును) భక్షించుచున్నవాఁడవు, విశ్వస్య = సకలప్రపంచమునకు, సత్పతిః = సత్పతివి, (ప్రాణ=ఓప్రాణమా,) వయం= మేము, ఆద్యస్య=భక్షింపఁదగినహవిస్సును, దాతారః=(నీకు) ఇచ్చెడివారము, మాతరిశ్వ=ఓప్రాణమా, త్వం= నీవు, నః=మాకు, పితా=తండ్రివి.

తా. ఓప్రాణమా! నీవే ప్రథమమున పుట్టినవాఁడవగుటచేత మఱొక ఆచార్యాది సంస్కర్తయగువాఁడు లేకపోవుటవలన అసంస్కృతుఁడవగుటచేత వ్రాత్యుఁడ వగుచున్నాఁడవు. (ఇచట లోకమునందు సంస్కారవిహీనుఁ

దగువానికి వ్రాత్యుఁడనునామము సుప్రసిద్ధము. అదేవిధముగా ప్రాణము ప్రథమమున జనించినది, ఆప్రాణముపుట్టినప్పుడు మఱొకఁడు లేడు కావున తత్సంస్కర్త లేకపోవుటచేత ప్రాణమునకు వ్రాత్యశబ్దము ప్రయోగింపఁబడినది.) స్వభావముగానే శుద్ధుఁడని యభిప్రాయము.

ఓప్రాణమా! నీవే అథర్వణులందు ప్రసిద్ధమగు ఏకఋషియను పేరు గలవాఁడవయి సకలవిధములగు హవిస్సులను భక్షించువాఁడవగుచున్నాఁడవు. నీవే సమస్తప్రపంచమునకు సత్ప్రభువగుచున్నావు. ఓప్రాణమా మేము నీకు ఆదనీయమగు హవిస్సు నొసంగువారల మగుచున్నాము. ఓప్రాణమా! నీవే మాకు తండ్రివగుచున్నాఁడవు.

పైమంత్రమునందు నాల్గవపాదమునందు అర్థాంతరము:—

పద. పితా త్వం మాతరిశ్వనః.

టీక. (ఓప్రాణమా!) త్వం=నీవే, మాతరిశ్వనః=వాయువునకు, పితా=తండ్రివి.

తా. ఓప్రాణమా! నీవే వాయువునకు తండ్రివి. కావున సకలప్రపంచమునకు తండ్రివనుట సిద్ధించుచున్నది.

ద్వితీయప్రశ్నము—౧౨-వ మంత్రము.

మూ. యా తేతనూర్వాచిప్రతిష్ఠితా యాశ్రోత్రేయాచచక్షుషి, యాచమనసిసంతతా శివాంతాంకురు మోత్క్రమీః. ౧౨

పద. యా తే తనూః వాచి ప్రతిష్ఠితా యా శ్రోత్రే యా చ చక్షుషి, యా చ మనసి సంతతా శివాం తాం కురు మా ఉత్క్రమీః. ౧౨

టీ. (ఓప్రాణమా!) యా=ఏ, తనూః = నీసంబంధమయినతనువు, వాచి = వాక్కునందు, ప్రతిష్ఠితా=(వక్తృత్వరూపమున) ప్రతిష్ఠితమయి యున్నదో, యా=ఏతనువు, శ్రోత్రే = శ్రోత్రమునందు, (ప్రతిష్ఠితా=ఆకర్ణిం చుటయను రూపమున ప్రతిష్ఠితమయియున్నదో) యాచ=ఏతనువు, చక్షు షి=నేత్రమునందు, (ప్రతిష్ఠితా=చూచుట యనురూపమునఁ బ్రతిష్ఠితమయి యున్నదో,) యాచ=ఏయది, మనసి=మనస్సునందు, సంతతా = సంకల్పవిక ల్పాదివ్యాపారరూపమున సంగతమయియున్నదో, తాం = ఆతనువును, శివాం=శాంతమయినదానినిగా, కురు=చేయుము, మాఉత్క్రమీః=ఉత్క్ర మణమును చేయకుము.

తా. ఓప్రాణమా! ఏప్రాణసంబంధమయిన తనువు వాక్కునందు వ క్తృత్వరూపమున ప్రతిష్ఠితమయి వాగ్వ్యాపారమును చేయుచున్నదో, ఏనీసంబంధమయిన తనువు శ్రోత్రేంద్రియమునందుండి (వ్యానరూపమున) ఆకర్ణనము నొనర్చుచున్నదో— అనఁగా వినుచున్నదో, ఏనీ తనువు నేత్రమునందుండి (ప్రాణరూపమున) చూచుచున్నదో, ఏనీసంబంధ మయిన తనువు మనస్సునందుండి (సమానరూపమున) సంకల్పవికల్పాదిరూ పమున సమనుగతమయి యున్నదో, అట్టి నీతనువును శాంతమయినదానినిగా నొనర్పుము. ఓప్రాణమా!) నీవు అట్టి శరీరమునుండి వెడలిపోకుము—అనఁగా నీవువెడలిపోయినయెడల(ఈవాగాద్యాత్మకమగు) శరీరము అయోగ్యమగును కావున అటులఁ జేయకుము.

వివరణము:—ఈప్రాణమే ఆయాయింద్రియములందు ఆయాప్రా ణాదిరూపమున నుండుననుటకుఁ గల శ్రుతిప్రమాణము.

శ్రు. సప్రాణ స్తచ్చక్షుః; సవ్యాన స్తచ్ఛ్రోత్రం;
సోఽపాన స్సావా క్సమాన స్తన్మనః.

ప్రాణోత్క్రమణమయినయెడల అపానాద్యాత్మకమును వాగాదిరూపమును అగు శరీరము కార్యాయోగ్యము అగుచున్నదని భావము. ౧౩

ద్వితీయప్రశ్నము—౧౩-వ మంత్రము.

మూ. ప్రాణస్యేదం వశే సర్వం త్రిదివే యత్ప్రతిష్ఠితం,
మాతేవపుత్రాన్రక్షస్వశ్రీశ్చప్రజ్ఞాం విధేహినఇతి.౧౩

ఇత్యథర్వవేదీయ ప్రశ్నోపనిషది ద్వితీయః ప్రశ్నః.

---

పద. ప్రాణస్య ఇదం వశే సర్వం త్రిదివే యత్ ప్రతిష్ఠితం,మాతా ఇవ పుత్రాన్ రక్షస్వ శ్రీః చ ప్రజ్ఞాం చ విధేహి నః ఇతి. ౧౩

టీ. ఇదం=ఈ, సర్వం=సర్వము, ప్రాణస్య=ప్రాణముయొక్క, వశే=అధీనమునందు, ప్రతిష్ఠితం=ప్రతిష్ఠితమయి యున్నది. త్రిదివే=స్వర్గమునందు, యత్=ఏయదిగలదో (అదియు ప్రాణముయొక్క ఆధీనమే) కావున ఓప్రాణమా! నీవు, మాతా=తల్లి, పుత్రాన్ ఇవ = పుత్రులనువలె, నః=మమ్ములను, రక్షస్వ=రక్షింపుము, నః=మాకు, శ్రీః చ=సంపదలను, ప్రజ్ఞాం చ=ప్రజ్ఞను,విధేహి=కలుగఁజేయుము. ఇతి=ఇట్లని (వాగాదీంద్రియములు ప్రాణమును ప్రార్థించెను.)

తా. ఓప్రాణమా! ఈభూలోకమునందుఁగల ఉపభోగవస్తుజాలమంతయు నీయధీనమునందే యున్నది. మఱియు స్వర్గలోకమునందు దేవాదులకు ఉపయోగలక్షణమగునది ఏదిగలదో దానికంతయు నీవే రక్షకమగుచున్నావు. కావున నీవే తల్లి తనపుత్రులను సంరక్షించునటుల మమ్ములను సంరక్షింపుము. ఓప్రాణమా! బ్రాహ్మ్యసంబంధమయినట్టియు క్షత్రియసంబంధమయినట్టియు సంపదలన్నియు నీవుండుటచేతనే కలుగుచున్నవి. కావున

అట్టివానిని మాకుఁ గలుగఁజేయుము. ఇట్లని వాగాదీంద్రియములు ప్రాణము ను సర్వాత్మకమునుగా కొనియాడినవి కావున ప్రాణమే ప్రజాపతియనియుం విషయభోక్తయనియుం (పరిష్ఠమనియుం) సిద్ధాంత మొనర్పఁబడినది.

వివరణము:— బ్రాహ్మ్యసంపదలనఁగా ఋగ్యజుస్సామ రూపము లగు మంత్రములు.— శ్రు. 'ఋచస్సామానియజూంషి, సాహి శ్రీరమృతా సతాం.'

క్షత్రియసంపదలనఁగా ధనాద్యైశ్వర్యరూపములను విషయము ప్రసిద్ధమే గదా.

అనుభూతిప్రకాశము ౨-వ అధ్యాయమునందు ౧౧-౩౪-వ శ్లోకములయం దీప్రశ్నార్థము వివృతమయినది. ఆత్మపురాణము ౧౨-వ అధ్యాయమునం దీప్రశ్నార్థము వివృతమయినది.

ప్రశ్నోపనిషత్తునందు ద్వితీయప్రశ్నము సటీకము సమాప్తము.

శ్రీ గురుభ్యో నమః హరిః ఓమ్.

# ప్రశ్నోపనిషత్తు

(అథర్వవేదాంతర్గతము)

## ఆంధ్రటీకాతాత్పర్య వివరణసమన్వితము.

## తృతీయ ప్రశ్నము.

తృతీయ ప్రశ్నము—౧-వమంత్రము.

మూ. అథ హైనం కౌసల్యశ్చాశ్వలాయనః పప్రచ్ఛ భగవన్కుత ఏష ప్రాణో జాయతే కథమాయాత్యస్మిఞ్ఛరీర ఆత్మానం వా ప్రవిభజ్య కథం ప్రాతిష్ఠతే కేనోత్క్రమతే కథం బాహ్య మభిధత్తే కథ మధ్యాత్మమితి. ౧

పద. అథ హ ఏనం కౌసల్యః చ ఆశ్వలాయనః పప్రచ్ఛ భగవన్ కుతః ఏషః ప్రాణః జాయతే కథం ఆయాతి అస్మిన్ శరీరే ఆత్మానం వా ప్రవిభజ్య కథం ప్రాతిష్ఠతే కేన ఉత్క్రమతే కథం బాహ్యం అభిధత్తే కథం అధ్యాత్మం ఇతి. ౧

టీ. అథహ=వైదర్భియడిగిన ప్రశ్నమునకు పిప్పలాదమహర్షి సమాధానము చెప్పినపిదప, ఆశ్వలాయనః=ఆశ్వలాయనుని గోత్రోత్పన్నుఁడగు,

కౌసల్యః=కౌసల్యమహర్షి, "భగవన్=ఓమహాత్మా! ఏషప్రాణః=ఈప్రాణము, కుతః=కాయతే=దేనివలనఁ బుట్టుచున్నది. అస్మిన్ శరీరే = ఈశరీరమునందు, కథంఆయాతి=ఎట్లు వచ్చుచున్నది? ఆత్మానం=తనను, ప్రవిభజ్య=విభజించి, కథం ప్రాతిష్ఠతే=ఏవిధముగా ఉంటున్నది? కేన = ఏవృత్తివిశేషముచేత, ఉత్క్రమతే=(ఈశరీరమునుండి) బయటకు వెడలిపోవుచున్నది.కథం=ఏవిధముగా, బాహ్యం=బాహ్యమగు అధిభూత అధిదైవతములను, అభిధత్తే = ధరించుచున్నది? ఇతి=ఇట్లని, పప్రచ్ఛ = (పిప్పలాదమహర్షిని) యడిగెను.

తా. (వెనుకటి ప్రశ్నమునందు ప్రాణమే ప్రజాపతియనియు,విషయ భోక్తయనియు మున్నగు విషయములు నిర్ధారితములయినవి. కావున ఇఁక ప్రాణముయొక్క ఉత్పత్త్యాదివిషయము లీ ప్రశ్నమునందు ప్రశ్నప్రతి వచనపూర్వకముగ చెప్పఁబడుచున్నవి:—) వాగాదింద్రియములు ప్రాణము ఇట్టిమహిమలు గలదనియు, ప్రజాపతియనియు, విషయభోక్తయనియు, (తెలిసికొనినవని చెప్పుటచేతనే) తన్మాహాత్మ్యము నెఱింగినవారలయినను ప్రాణము సావయవము కావున కార్యమేయని తలంచి అశ్వలాయనుని గోత్రోత్పన్నుఁడగు కౌసల్యమహర్షి ఈక్రింది ప్రశ్నముల నడుగుచున్నాఁడు.

౧. ప్రశ్న.—ఓపిప్పలాదమహర్షీ ! వరిష్ఠమని నిర్ణయింపఁబడిన ప్రాణము ఏకారణమువల్లనుండి పుట్టుచున్నది?

౨. ప్రశ్న.—అపుట్టినప్రాణము ఏవృత్తివిశేషముతోడ ఈశరీరమునందు ప్రవేశించుచున్నది ?

3. ప్రశ్న.—శరీరమును ప్రవేశించినదై తనను ఏవిధముగా విభాగము చేసికొని ఏప్రకారముగా శరీరము నవలంబించియుంటున్నది ?

౪. ప్రశ్న.—ఎట్టి వృత్తివిశేషములో ఈశరీరమునుండి లేచిపోవుచున్నది ?

౫. ప్రశ్న.—బాహ్యమగు ఆధిభూత ఆధిదైవత జగత్తును ఎటుల ధరించుచున్నది?

౬. ప్రశ్న.—ఆధ్యాత్మమగు జగత్తును ఎటుల ధరించుచున్నది ? అని ఈయాఱుప్రశ్నములను కౌసల్యుఁ డడిగెను.

వివరణము:—ఇంద్రియవిషయములగు శబ్దాదులు ఆధిభూతములనంబడును. ఇంద్రియాదివిషయములను ప్రకాశింపఁజేయునట్టి దేవతలు ఆధిదైవతము లనంబడును.

శ్రోత్రాదీంద్రియములు అధ్యాత్మము లనంబడును.

ఈవిషయమును గుఱించి శ్రీమద్విద్యారణ్యులవారు రచించిన అనుభూతి ప్రకాశికయందు మిగుల స్పష్టముగ వివరింపఁబడియున్నది కావున ఆ శ్లోకముల నిటనుదహరించుచున్నాఁడను:—

శ్లో. కౌసల్యః ప్రాణవిషయాన్ షట్ ప్రశ్నానకరోత్స్ఫుటం. ౩౪
1ప్రాణోఽయంకుత ఉత్పన్నః? 2కథమేష వపు ర్వ్రజేత్ ?
3స్వరూపం ప్రవిభజ్యైష కథం దేహేఽవతిష్ఠతే? ౩౫
4కేనవృత్తి విశేషేణ దేహాదుత్క్రాంతి మాప్నుయాత్ ?
5కథం బాహ్యం జగద్ధత్తే? 6తస్యాధ్యాత్మధృతిః కథం ?
ఉపాస్తిశ్రద్ధయా సర్వం విశేషం పృష్టవా నితి. ౩౬

అనుభూతిప్రకాశము, సప్తమాధ్యాయము.

### తృతీయప్రశ్నము—౨వ మంత్రము.

**మూ.** తస్మై సహోవాచాతిప్రశ్నాన్పృచ్ఛసి బ్రహ్మిష్ఠోఽసీతి తస్మాత్తేఽహం బ్రవీమి. ౨

పద. తస్మై సః హ ఉవాచ అతిప్రశ్నాన్ పృచ్ఛసి బ్రహ్మిష్ఠః అసి ఇతి తస్మాత్ తే అహం బ్రవీమి. ౨

టీ. సః=ఆపిప్పలాదమహర్షి, తస్మై=ఆకౌసల్యమహర్షికొఱకు, ఉవాచహ=(ఈచెప్పఁబోవువిధముగా) పలికెను. అతిప్రశ్నాన్=మిగుల దురుత్తరములగు, ప్రశ్నాన్=ప్రశ్నములను, పృచ్ఛసి=అడుగుచున్నాఁడవు, బ్రహ్మిష్ఠః=బ్రహ్మవిదుఁడవు, ఇతి=ఇట్లనిఁ (నేను సంతుష్టుఁడనైతిని), తస్మాత్=కావున అహం=నేను, తే=నీకు, బ్రవీమి=చెప్పుచున్నాఁడను.

తా. (ఈవిధముగా కౌసల్యుఁడు అడిగినపిదప ఆచార్యుఁడగు పిప్పలాదమహర్షి ఇట్లని చెప్పఁదొడఁగెను.)

ప్రాణమే ఇట్టిదని తెలిసికొనుట చాలకష్టము కావున ఆప్రశ్నమే మిగుల విషమ ప్రశ్నము. (ఇట్లుండఁగా ఆప్రాణముయొక్క జన్మాదివిషయకములగు)ఆఱుప్రశ్నలను అడుగుచున్నాఁడవుకావున ఇయ్యవి అతి ప్రశ్నములగుచున్నవి ఇట్టివిషమప్రశ్నముల నీవడుగుచున్నాఁడవు. నీవు అపరబ్రహ్మమును మాత్రమే గాక ముఖ్యబ్రహ్మమునుగూడ ఎఱిఁగినవాఁడవని నాకు సంతసము కలుగుచున్నది కావున నేను నీవడిగినదానికి సమాధానమును చెప్పుచున్నాఁడను. ఆలకింపుము.

వివరణము:—అతిప్రశ్నలనఁగా ఇదివఱకు అడిగినవారి ప్రశ్నలకంటె మిగుల గూఢమగువిషయమునుగూర్చి యడిగినవనియుఁ, వా రడిగిన ప్రశ్నలందులేని గూఢమగురహస్య మిందుఁగలదనియుఁ, నీవు వారికంటె బ్రహ్మమును మిగుల చక్కఁగా నెఱింగియున్నవాఁడవు కావున మిగుల కఠిన ప్రశ్నమయినను నీయొక్క ప్రోత్సాహము నిమిత్తము ఉత్తరము చెప్పుచున్నాఁడననియుఁ భావము.

తృతీయప్రశ్నము—3-వ మంత్రము.

**మూ. ఆత్మన ఏషప్రాణో జాయతే, యథైషాపురుషేచ్ఛాయై**
**తస్మిన్నేత దాతతం, మనోకృతే నాయాత్యస్మి ఞ్ఛరీరే.**

పద. ఆత్మనః ఏషః ప్రాణః జాయతే యథా ఏషా పురుషే ఛాయా ఏతస్మిన్ ఏతత్ ఆతతం మనోకృతేన ఆయాతి అస్మిన్ శరీరే. 3

టీ. ఏషః ప్రాణః=ఈప్రాణము, ఆత్మనః=ఆత్మవల్లనుండి, జాయతే= పుట్టుచున్నది. యథా = ఏవిధముగా, పురుషే = పురుషునియందు, ఛాయా = నీడ కలుగుచున్నదో, తథా = ఆవిధముగా, ఏతస్మిన్ = ఈ యాత్మయందు, ఏతత్ =(ఛాయాస్థానమగు) ఈ ప్రాణమనెడితత్త్వము, ఆతతం = సమర్పితమగుచున్నది.

(ఏతత్ = ఈప్రాణతత్త్వము) మనోకృతేన = మనఃకృతమగు సంకల్పవికల్పాదికము చేత నిష్పన్నమయినకర్మమే నిమిత్తముగాఁ గలిగినదై, అస్మిన్ శరీరే = ఈ శరీరమునందు, ఆయాతి = వచ్చుచున్నది.

తా. (కౌసల్యుఁడడిగిన ఆఱుప్రశ్నములలో మొదటి రెండుప్రశ్నములకు పిప్పలాదమహర్షి సమాధానమును చెప్పుచున్నాఁడు:—)

౧. ఈప్రాణము సత్యస్వరూపుఁడును అక్షరుఁడును అగు పరమపురుషునివల్లనుండియే పుట్టుచున్నది. ఇందులకు దృష్టాంతము:—లోకమునందు శిరఃపాదాద్యవయవవిశిష్టుఁ డగుపురుషునివల్లనుండి తన్నిమిత్తముగా వానినీడ ఎటులపుట్టుచున్నదో అదేవిధముగా ఛాయాస్థానీయమును అసత్యమును అగు ప్రాణాఖ్యమగుతత్త్వము సత్యస్వరూపుఁ డగుపురుషునియందు—అనఁగా బ్రహ్మమునందు సమర్పిత మగుచున్నది.

౨. మనస్సంకల్పవికల్పములగు ఇచ్ఛాదినిమిత్తములచేత ఆచరింపఁబడెడి పుణ్యపాపకర్మలచేత ఈశరీరమునందు ఆప్రాణము ప్రవేశించుచున్నది.

వివరణము:—పురుషునియొక్క నీడవలన పురుషునియం దేవిధమగు వికారము ఎటులలేదో అదేవిధముగా పరమాత్మయొక్క ఛాయామాత్రమగుప్రాణమునందుకూడ ఏమియు వికారము కలుగఁజాలదు. ఈవిషయ

మునుగూర్చి ఏతన్మంత్రవివరణరూప మగు విద్యారణ్యమహామునికృత అనుభూతిప్రకాశగ్రంథమునుండి కొన్నివాక్యముల నుదాహరించుచున్నాఁడను:—

శ్లో. తుష్టో గురురువాచైషాం ప్రశ్నానాం స్పష్టముత్తరం. ౩౭
పరమాత్మన ఉత్పన్నః ప్రాణ ఆత్మాత్వవిక్రియః,
అవికృత్యైవ దేహం స్వం దేహచ్ఛాయా యథోచితా. ౩౮
ఛాయా ఽనృతైవ దృష్టాచే త్ప్రాణో౽ప్యాత్మని కల్పితః,
యథా దర్పణదీప్త్యాది ర్ఛాయోపాధిస్తథా౽౽త్మనః. ౩౯
పూర్వకల్పే కృతంకర్మ మనసా యత్తదేవ హి,
ప్రాణస్య స్థూలదేహేషు సమాగమనకారణం. ౪౦

తృతీయ ప్రశ్నము — ౪-వ మంత్రము.

మూ. యథాసమ్రాడేవాధికృతా న్వినియుఙ్క్తే ఏతాన్గ్రా
మా నేతాన్గ్రామా నధితిష్ఠస్వే త్యేవమేవైష ప్రాణ
ఇతరా న్ప్రాణా న్పృథక్పృథగేవ సంనిధత్తే. ౪

పద. యథా సమ్రాట్ ఏవ అధికృతాన్ వినియుంక్తే ఏతాన్ గ్రామాన్ ఏతాన్ గ్రామాన్ అధితిష్ఠస్వ ఇతి ఏవం ఏవ ఏషః ప్రాణః ఇతరాన్ ప్రాణాన్ పృథక్ పృథక్ ఏవ సంనిధత్తే. ౪

టీ. సమ్రాట్ = సార్వభౌముఁడగు భూపాలుఁడు, అధికృతాన్ = ఆయా ఉద్యోగస్థులను, ఏతాన్ గ్రామాన్ ఏతాన్ గ్రామాన్ = ఈ ఈ గ్రామములను, అధితిష్ఠస్వ = పొందియుండుము, ఇతి యథైవవినియుంక్తే = అని ఏవిధముగా అధికృతులను ఆజ్ఞాపించుచున్నాఁడో, ఏవంఏవ = ఈ ప్రకారముగానే, ఏషః ప్రాణః = ఈ ముఖ్యప్రాణము, ఇతరాన్ ప్రాణాన్ = ఇతరములగు ప్రాణ

ములను-చక్షురాదీంద్రియములను, పృథక్ పృథక్ ఏవ = వేఱ్వేఱుగా, సంనిధత్తే=నియోగించుచున్నది.

తా. ఓకౌసల్యుఁడా! లోకమునందు సార్వభౌముఁడగు భూపాలుఁడు ఆయాగ్రామము లందున్నవారిని పరిపాలించునిమిత్తము ఉద్యోగస్థులను తానే ఏవిధముగా ఏర్పఱుచుచున్నాఁడో ఎట్లనఁగా ఈగ్రామమును నీవు పరిపాలింపుము. ఈగ్రామమును నీవు పరిపాలింపుము అని; అదే విధముగా ఈముఖ్యప్రాణము ఇతరములగు ప్రాణాపానాదిప్రాణములను చక్షురాదీంద్రియములను ఆయాస్థానములందు వేఱువేఱుకార్యములను వానికి ఆజ్ఞాపించి నియమించుచున్నది.

తృతీయప్రశ్నము—౫-వ మంత్రము.

మూ. పాయూపస్థేఽపానంచక్షుశ్శ్రోత్రే ముఖనాసికాభ్యాం
ప్రాణః స్వయం ప్రాతిష్ఠతే మధ్యేతుసమానః, ఏష
హ్యేతద్ధుత మన్నం సమం నయతి తస్మాదేతా స్సప్తా
ర్చిషో భవంతి. ౫

పద. పాయూపస్థే అపానం చక్షుశ్శ్రోత్రే ముఖనాసికాభ్యాం ప్రాణః స్వయం ప్రాతిష్ఠతే మధ్యే తు సమానః, ఏషః హి ఏతత్ హుతం అన్నం సమం నయతి తస్మాత్ ఏతాః సప్తార్చిషః భవంతి. ౫

అవ. (ముఖ్యప్రాణము ఈవిభాగము నెటుల నొనర్చుచున్నదను విషయ మీమంత్రమునందు చెప్పఁబడుచున్నది —)

టీక. అపానం = అపానవాయువు (రూపమున) పాయూపస్థే=పాయూపస్థలయందు (ఉండి మలమూత్రములను విడుచుచున్నది.) ప్రాణః= ప్రాణవాయువు, స్వయం =తాను, చక్షుశ్శ్రోత్రే = చక్షుశ్శ్రోత్రములందు

(ఉండి) ముఖనాసికాభ్యాం = ముఖనాసికాద్వారములనుండి (బయలువెడలుచు)స్వయం ప్రాతిష్ఠతే=స్వయముగా ప్రభువువలె, ఉంటున్నది, మధ్యే తు = ప్రాణాపానస్థానములయొక్క మధ్యభాగమునందు—అనఁగా నాభియందు, సమానః = సమానవాయువు, (ఉంటున్నది).

ఏషఃహి = ఈసమానవాయువు, హుతం = జఠరాగ్నియందు హుతమొనర్చిన, ఏతత్ అన్నం = ఈయన్నమును, సమం = సమముగా, నయతి = (ఆయానాడులనుగూర్చి) పొందించుచున్నది, తస్మాత్=ఆయుదరాగ్నివల్లనుండి, ఏతాః = ఈ, సప్తార్చిషః = సప్తజ్వాలలు, భవంతి = పుట్టుచున్నవి.

తా. (ముఖ్యప్రాణవాయువు) పాయూపస్థేంద్రియములందు మలమూత్రములను విసర్జించుచున్న అపానవాయువును తనయొక్క భేదమయిన దానిని ఉండునటుల నియోగించుచున్నది.

ఆదేవిధముగా ముఖనాసికామార్గములనుండి ప్రాణము స్వయముగా బయలువెడలుచున్నదయి తాను సార్వభౌమునివలె చక్షుశ్శ్రోత్రములందు ఉంటున్నది.

ప్రాణాపానస్థానములకు మధ్యభాగమునందు అనఁగా నాభియందు సమానవాయురూపమున తా నుంటున్నది ఉదరాగ్నియం దుంచఁబడినఅన్నము, త్రాఁగబడినజలము మున్నగువాని సమానవాయువు ఆయానాడులకు సమానముగా పంచియిచ్చుచున్నది కావున సమాన మనంబడుచున్నది. భుజింపఁబడినయన్నము, త్రాగఁబడినజలము(ఇవియే) ఇంధనముగాఁగల ఉదరాగ్ని వల్లనుండి హృదయదేశమును పొందిన సప్తజ్వాలలు కలుగుచున్నవి. అనఁగా ప్రాణముద్వారా దర్శనశ్రవణాదిలక్షణములగు శీర్షణ్యము లగు ఇంద్రియములనుండి విషయములను ప్రకాశింపఁజేయుచున్నది.

వివరణము:—భుజించునట్టి యన్నమును చెప్పఁదలఁచి "హుత మన్నం" అని చెప్పియుండుటవలన, అన్నమును హవిస్సునుగాను, జాఠరాగ్నిని ఆహవనీయాగ్నిగను, భుజించునపుడు అన్నమును నోటియందుంచుకొనుటనుహోమముగను, ఉదరాగ్నియందు హుతమయిన అన్నరసపరిపాకమువల్లనుండి అన్ననాడీద్వారములగుండా హృదయమును పొందినదానివల్లనుండి పుట్టిన దర్శనాదిజ్ఞానము లేడింటిని సప్తజ్వాలలుగను గ్రహించునది.

రెండునేత్రములును, రెండుశ్రోత్రములును, రెండు నాసికారంధ్రములును, ముఖము ఈఏడును శీర్షణ్యములగును. శీర్షణ్యములనఁగా శీర్షమునందు పుట్టినవని యర్థము.

జఠరాగ్నియందు వేయఁబడిన అన్నరసబలముచేతనే దర్శనాది జ్ఞానములు కలుగుచున్నవి. అగ్నిజ్వాలలు సైతము అగ్నియందు వేయఁబడిన సమిధాదులు మండుటచేతనే కలుగుచుండుటయు లోకప్రసిద్ధమే గదా. కావుననే వానిని జ్వాలలనిచెప్పుటయు తగుననుట.

ఈ ౪, ౫, మంత్రములందు మూఁడవప్రశ్నమునకు సమాధానము చెప్పఁబడినది.

తృతీయప్రశ్నము—౬-వ మంత్రము.

మూ. హృది హ్యేష ఆత్మా అత్రైతదేకశతం నాడీనాం తాసాం
శతం శతమేకైకస్యాం ద్వాసప్తతి ర్ద్వాసప్తతిః ప్రతి
శాఖానాడీసహస్రాణి భవంత్యాసు వ్యానశ్చరతి. ౬

పద. హృది హి ఏషః ఆత్మా అత్ర ఏతత్ ఏకశతం నాడీనాం తాసాం శతం శతం ఏకైకస్యాం ద్వాసప్తతిః ద్వాసప్తతిః ప్రతిశాఖానాడీసహస్రాణి భవంతి ఆసు వ్యానః చరతి. ౬

టీ. హృది=పుండరీకాకార మాంసపిండమగు హృదయమునందు, ఏషః ఆత్మా=ఈజీవాత్మ (ఆస్తే=ఉంటున్నాడు) అత్ర=ఈహృదయపుండరీకము నందు, నాడీనాం = నాడులయొక్క, ఏకశతం = నూటఒకటి (భవతి=అగు చున్నది.) తాసాం = ఆనూటఒకనాడులలో, ఏకైకస్యాం=ఒక్కొకనాడి యందు, శతంశతం=నూరేసినాడులు, భవంతి=అగుచున్నవి, ద్వాసప్తతిః ద్వాసప్తతిః=(ఒక్కొకశాఖానాడికి) ౭౨ వేలు, ౭౨ వేలుగా, ప్రతిశాఖా నాడీసహస్రాణి=ప్రతిశాఖానాడీసహస్రములు, భవంతి=అగుచున్నవి, ఆసు= ఈనాడులందు, వ్యానః=వ్యానవాయువు, చరతి = సంచరించుచున్నది.

తా. ఓకౌసల్యుఁడా ఈజీవాత్మ పద్మాకారమాంసపిండరూపమగు హృద యాకాశమునందు ఉంటున్నాఁడు. ఈహృదయమునందు నూటఒక ప్రధాననాడు లున్నవి. ఒక్కొక ప్రధాననాడికి నూరేసినూరేసి శాఖానాడు లున్నవి. ఒక్కొకశాఖానాడికి డెబ్బదిరెండేసివేలు ప్రతిశాఖానాడు లున్నవి. ఈనాడులందు (ముఖ్యప్రాణభేదమగు) వ్యానవాయువు సంచ రించుచున్నది. వ్యానమనఁగా వ్యాపించునదియని యర్థము.

సూర్యునివల్లనుండి కిరణములు వెలుపలికి ఎటుల వ్యాపించుచున్నవో అవిధముగా హృదయమునుండి అంతట వ్యాపించునట్టి నాడులనుండి వ్యాన వాయువు దేహమునందంతట వ్యాపించుచున్నది. (ఈప్రాణవాయువు సామా న్యముగ దేహమునందంతట వ్యాపించియున్నను) విశేషముగ సంధిస్థాన ములు, మెడ, మర్మప్రదేశములందున్నదయి ప్రాణాపానవృత్తులు లేకయున్న పుడు పుట్టుచున్నది. (బరువుమోయుట, ధనుస్సునువంచుట మున్నగు) వీర్యవత్తమము లగుకార్యముల నొనర్చును.

వివరణము:—

| | |
|---|---|
| హృదయమునందున్న ప్రధాననాడులు. | ౧౦౧ |
| ఒక్కొక ప్రధాననాడికి నూరేసిశాఖానా డులు అగుటచేత ౧౦౧ శాఖానాడులు. | ౧౦౧౦౦ |

| | |
|---|---|
| ఒక్కొక్క శాఖానాడికి ౭౨౦౦౦ వేలు ప్రతిశాఖానాడులగుటచేత శాఖానాడులగు ౧౦౧౦౦ నాడులకు ౭౨౦౦౦ వేలతో హెంచగా వచ్చిన ప్రతిశాఖానాడులు. | ౭౨౭౨౦౦౦౦౧. |
| ఈ ప్రధాననాడులు, శాఖానాడులు ప్రతిశాఖానాడులుకలసి మొత్తము | ౭౨౭౨౧౦౨౦౧ |

అనఁగా డెబ్బదిరెండుకోట్లు, డెబ్బదిరెండులక్షలు, పదివేలు, ఇన్నూటఒకనాడులు అగుచున్నవి.

ఈ ప్రధాన, శాఖా, ప్రతిశాఖానాడులందు వ్యానవాయువు సంచరించును. ఉచ్ఛ్వాసనిశ్వాసములగు ప్రాణాపానవృత్తులు లేకయుండునపుడు వ్యానవృత్తిపుట్టి బరువుమోయుట మున్నగుకార్యముల నొనర్చును. గొప్ప గొప్ప బరువుమోయుట మున్నగునవి చేయునపుడు ఉచ్ఛ్వాసనిశ్వాసములు లేకయుండుట అనుభవసిద్ధమేగదా.

☞ ఈ ౪, ౫, ౬ మంత్రములచేత 3-వ ప్రశ్నమునకు సమాధానము చెప్పఁబడినది.

తృతీయప్రశ్నము—౭-వ మంత్రము.

మూ. అథైకయోర్ధ్వఉదానః పుణ్యేన పుణ్యంలోకం నయతి,
పాపేన పాప ముభాభ్యామేవ మనుష్యలోకం. ౭

పద. అథ ఏకయా ఊర్ధ్వః ఉదానః పుణ్యేన పుణ్యం లోకం నయతి పాపేన పాపం ఉభాభ్యాం ఏవ మనుష్యలోకం. ౭

టీ. అథ = తరువాత, ఉదానః = ఉదానవాయువు, ఏకయా = ఆనూటఒక ప్రధాననాడులలో ఒక్కటియగు సుషుమ్నానాడిచేత, ఊర్ధ్వః

ఊర్ధ్వగమనముగలదయి, పుణ్యేన = శాస్త్రవిహితమగు పుణ్యకర్మచేత, పుణ్యంలోకం = దేవాదిస్థానలక్షణమగు పుణ్యలోకమును,నయతి=పొందించుచున్నది, పాపేన=శాస్త్రనిషిద్ధమయిన పాపకర్మచేత, పాపం=తిర్యగ్యోన్యాదిలక్షణమగునరకమును, (పొందించుచున్నది.) ఉభాభ్యాంఏవ=సమానప్రధానములగు పుణ్యపాపకర్మలు రెండింటిచేత, మనుష్యలోకం=మనుష్యలోకమును (పొందించుచున్నది.)

తా. ఆ నూటఒక ప్రధాననాడులలో సుషుమ్నయను పేరుగల ఒకనాడికలదు. ఉదానవాయువు ఆసుషుమ్నానాడిలోదకలసి ఊర్ధ్వగమనముగలదయి శాస్త్రవిహితములగు పుణ్యకర్మల నెక్కువగ నాచరించిన వారిని దేవాదిస్థానలక్షణమగు పుణ్యలోకమును పొందించుచున్నది. శాస్త్రనిషిద్ధములగు పాపకర్మల నెక్కువగ సలిపినవారిని పశుపక్ష్యాది జన్మములను పొందుట యనెడినరకమును పొందించుచున్నది. పుణ్యపాపముల రెంటిని సమానముగా నాచరించినవారిని మఱల మనుష్యలోకమునే పొందించుచున్నది.

వివరణము:—ఇది నాల్గవప్రశ్నమునకు సమాధానము.

తృతీయప్రశ్నము—౮-వ మంత్రము.

మూ. ఆదిత్యోహవై బాహ్యఃప్రాణ ఉదయత్యేష హ్యేనం
చాక్షుషం ప్రాణమనుగృహ్ణానః పృథివ్యాంయాదేవతా
సైషాపురుషస్యాపాన మవష్టభ్యాంతరా యదాకాశస్స
సమానో వాయు ర్వ్యానః. ౮

పద. ఆదిత్యః హ వై బాహ్యః ప్రాణః ఉదయతి ఏషః హి ఏనం చాక్షుషం ప్రాణం అనుగృహ్ణానః, పృథివ్యాం యా దేవతా సా ఏషా పురు

షస్య అపానం అవష్టభ్య అంతరా యత్ ఆకాశః సః సమానః వాయుః వ్యానః. ౮

టీ. ఆదిత్యః=సూర్యుఁడు, బాహ్యఃప్రాణః=బాహ్యప్రాణమయి, ఉదయతిహవై = ఉదయించుచున్నాఁడుగదా. ఏషఃహి=ఈసూర్యుఁడే, చాక్షుషం=ఆధ్యాత్మికమగు నేత్రసంబంధమగు, ప్రాణం = ప్రాణమును, అనుగృహ్ణానః=అనుగ్రహించుచున్నవాఁడు, పృథివ్యాం=భూమియందు, యా దేవతా= (అపృథివ్యభిమానినియయి ఏదేవతగలదో) సాఏషా=ఆఈదేవత, పురుషస్య= పురుషునియొక్క, అపానం = అపానవృత్తిని, అవష్టభ్య=ఆకర్షించి (అనుగృహ్ణానా = అనుగ్రహించుచున్నది) అంతరా = ద్యావాపృథ్వులకు మధ్యభాగమునందు, యత్=ఏ, ఆకాశః=ఆకాశస్థమగువాయువుగలదో, సః=ఆ, సమానః = సమానమనియెడివాయువు, (సమానం అనుగృహ్ణానః వర్తతే = దేహమునందున్న సమానవాయువు ననుగ్రహించుచున్నది, వ్యానః వాయుః= (సామాన్యముగ వెలుపలనుండెడి) వ్యానవాయువు, (వ్యానం అనుగృహ్ణానః వర్తతే = దేహమునందలి వ్యానవాయువు ననుగ్రహించుచున్నది.)

తా. సుప్రసిద్ధుఁడగుసూర్యుఁడు అధిదైవతమగు బాహ్యప్రాణము అగుచున్నాఁడు. ఆ ఈసూర్యుఁడు ఉదయించుచున్నవాఁడయి ఆధ్యాత్మికమును చాక్షుషమును అగుప్రాణమును ప్రకాశరూపముచేత అనుగ్రహించుచు—అనఁగా ఆయాపదార్థములను గాంచుటకు నేత్రమునకు సామర్థ్యమును కలుగజేయుచు—ఉన్నాఁడు.

ఆదేవిధముగ పృథివ్యభిమానినియగుదేవత (యగు అగ్ని) పురుషునియొక్క అపానవృత్తిని అవలంబించి—అనఁగా దానిని వశముచేసికొని పైకిఁబోనీయక క్రిందికిలాగుచు దేహమును తానుధరించుచు అనుగ్రహించుచున్నది. పృథివ్యభిమానిని యగుదేవత ఈవిధముగా అనుగ్రహమును చేయక పోయినయెడల మనయీదేహము గురుత్వమగుటవలన క్రిందపడిపోయియుండును, లేదా పైకి లేచిపోయియుండును.

భూమ్యంతరిక్షములకు మధ్యభాగమునం దేయాకాశముగలదో ఆయాకాశమునందుండువాయువు సమాన మనంబడును. (ఇచట మూలము నందు 'యత్ ఆకాశః' అనిమాత్రమేయున్నను 'మంచాః క్రోశంతి' యను వాక్యమునందు మంచమునందుండు పురుషులు ఎటుల గ్రహింపఁబడుచున్నారో ఆదేవిధముగా ఆకాశశబ్దముచేత ఆకాశస్థమగు వాయువు గ్రహింపఁబడుచున్నది.) ఆ సమానవాయువు శరీరమునందుండు సమానవాయువు నను గ్రహించుచున్నది. బాహ్యసమానవాయువు పృథివ్యంతరిక్షముల మధ్య భాగమునందుండు ఆకాశమునం దెటులనుండునో ఆదేవిధముగా శరీరాంతరస్థాకాశమధ్యవర్తిత్వము సమానవాయువునకు సమానమగుచున్నది. సామాన్యముగ వెలుపల అంతట ఏవాయువు వ్యాపించియున్నదో అదివ్యాప్తిసామాన్యమువలన వ్యాన మనంబడుచున్నది. ఆదివ్యానవాయువు నను గ్రహించుచున్నదని ఎఱుంగవలయును.

వివరణము:—ఆశ్వలాయన కులోత్పన్నుఁడగు కౌసల్యుఁ డడిగిన ప్రశ్నమునందుగల 'కథం బాహ్య మభిధత్తే' అను ఉపప్రశ్నమునకు పిప్పలాదమహర్షి చెప్పినసమాధాన మిది యని యెఱుంగునది.

తృతీయప్రశ్నము—౯-వ మంత్రము.

మూ. తేజో హ వా ఉదాన స్తస్మా దుపశాంత తేజాః, పునర్భవ మింద్రియై ర్మనసి సంపద్యమానైః. ౯

పద. తేజః హ వై ఉదానః తస్మాత్ ఉపశాంతతేజాః, పునః భవం ఇంద్రియైః మనసి సంపద్యమానైః. ౯

టీ. తేజః హవై = బాహ్యముగా ఏతేజస్సుగలదో అయ్యది, ఉదానః = ఉదానమని చెప్పఁబడుచున్నది, తస్మాత్ = అందువలన, ఉపశాంతతేజాః = శాంతించిన తేజస్సుగలవాఁడు, మనసి = మనస్సునందు,

సంపద్యమానైః = ప్రవేశించుచున్న, ఇంద్రియైః = ఇంద్రియములతోడ, పునః భవం=జన్మాంతరమును—లేక శరీరాంతరమును, (పొందుచున్నాఁడు.)

తా. వెలుపల సూర్యచంద్రాగ్న్యాది తేజస్సామాన్య మెయ్యదిగలదో అట్టి తేజము శరీరమునందుఁ గలతేజస్సును స్వకీయ తేజస్సుచేతను అనుగ్రహించుచున్న దనియభిప్రాయము. స్వాభావికముగా తేజస్స్వభావము బాహ్య తేజస్సును అనుగ్రహించుచుండుట సహజము. పురుషుఁ డట్టితేజస్సుచేత అనుగృహీతుఁ డెప్పుడుకాఁడో అప్పుడతఁడు ఉపశాంత తేజుఁడు—అనఁగా మరణించిన వాఁ డనంబడును. ఉపశాంత తేజుఁ డనఁగా శాంతించినస్వాభావికమయిన తేజస్సుగలవాఁడని భావము. అట్టివానినే ఆయుర్విహీనునిగ—చావనున్న వానినిగ నెఱుంగునది. అట్టివాఁడు వాగాదీంద్రియములన్నియు మనస్సునందు ప్రవేశింపఁగా అట్టియింద్రియములతోడ కూడియున్న మనస్సుతో మఱొక దేహమును—అనఁగా జన్మాంతరమును పొందుచున్నాఁడు.

వివరణము:—వెనుకటిమంత్రమునందు 'ఆదిత్యోహవై బాహ్యః ప్రాణః' అని ఆదిత్యతేజస్సు అనుగృహీతమయి, అని చెప్పఁబడినది. ఈ మంత్రమునందు తేజస్సామాన్యము నిర్దేశింపఁబడినది కావున పునరుక్తిలేదు.

తృతీయప్రశ్నము—౧౦-వ మంత్రము.

మూ. యచ్చిత్తస్తేనైష ప్రాణ మాయాతి ప్రాణ స్తేజసా
యుక్తః,సహాఽఽత్మనా యథా సంకల్పితంలోకంనయతి.

పద. యచ్చిత్తః తేన ఏషః ప్రాణం ఆయాతి ప్రాణః తేజసా యుక్తః, సహ ఆత్మనా యథా సంకల్పితం లోకం నయతి. ౧౦

టీ. ఏషః=ఈజీవుఁడు, యచ్చిత్తః=(మరణకాలమునందు) ఏచిత్తము గలవాఁడు అగుచున్నాఁడో, తేన=ఆచిత్తములోడనే, ప్రాణం=ముఖ్యప్రాణ

వృత్తిని, ఆయాతి=పొందుచున్నాఁడు. ప్రాణః=ప్రాణము, తేజసా=తేజస్సు చేత, యుక్తః = కూడుకొన్నదై, సహాత్మనా = భోక్తయగు ఆజీవునితోడ, యథాసంకల్పితం = సంకల్పమునను సరించి యేర్పడిన, లోకం = శరీరమును, నయతి = పొందించుచున్నది.

తా. జీవుఁడు మరణకాలమునందు ఎట్టిసంకల్పముగలవాఁడైయుం డునో అట్టి సంకల్పముగల చిత్తముతోడనే ఇంద్రియములతోడ ముఖ్య ప్రాణవృత్తిని పొందుచున్నాఁడు. మరణకాలమునందు ఇంద్రియవృత్తు లన్నియు క్షీణించినవాఁడై ముఖ్యమయిన ప్రాణవృత్తిచేతనే ఉండునని భావము. కాఁబట్టియే మరణకాలమునందు సమీపవర్తులగు బంధువులు మర ణోన్ముఖుఁడగువాఁడు ఇంద్రియచేష్టలను ఆచరింపకపోయినను ఊపిరిని విడుచుచున్నయెడల బ్రతికియున్నాఁడనియే పలుకుచుందురు. అట్టి ముఖ్య ప్రాణము ఉదానవృత్తితోఁగూడినదై భోక్తయగు జీవాత్మను అంత్యకాలము నందుఁగల చిత్తసంస్కారానుసారము పుణ్యపాపఫలానుభవార్థ మేర్పడిన శరీరమును పొందింపఁజేయుచున్నది.

వివరణము:—కౌసల్యుఁడడిగిన 'కేనోత్క్రామతే'అను ప్రశ్నమున కిది సమాధానము.

తృతీయప్రశ్నము—౧౧-వ మంత్రము.

మూ. య ఏవం విద్వాన్ప్రాణం వేద న హాఽస్య ప్రజా హీయ తేఽమృతో భవతి తదేష శ్లోకః. ౧౧

పద. యః ఏవం విద్వాన్ ప్రాణం వేద న హా అస్య ప్రజాః హీయతే అమృతః భవతి తత్ ఏషః శ్లోకః. ౧౧

టీ. యః = ఏ, విద్వాన్ = విద్వాంసుఁడు, ఏవం = ఈవిధముగా, ప్రాణం = ప్రాణమును, వేద = తెలిసికొనుచున్నాఁడో, అస్య = ఈ (విధ

ముగా ప్రాణమునుగూర్చి తెలిసికొన్న) విద్వాంసునియొక్క, ప్రజాః = పుత్ర పౌత్రాదిరూపసంతానము, నహీయతే=నశింపదు. అమృతః=(దేహ పాతానంతరము ప్రాణసాయుజ్యమును పొందినవాఁడయి) మరణరహితుఁ డగుచున్నాఁడు. తత్ = ఆవిషయమునుగూర్చి, ఏషః శ్లోకః = ఈమంత్ర ము చెప్పఁబడుచున్నది.

తా. ఎవ్వఁడీవిధముగా ప్రాణమునుగూర్చి యెఱుంగునో (—అనఁగా ప్రాణము నాశరహితుఁడగు పరమాత్మనుండి పుట్టుచున్నది, మనఃకృతములగు ధర్మాధర్మములననుసరించి శరీరమును ధరించుచున్నది, శరీరధారణానంతరము తనను ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానములను అయిదువిధములుగా విభాగించుకొని, అపానమును పాయూపస్థలందును, స్వస్వరూపమయిన ప్రాణమును చక్షుశ్శ్రోత్రములందును, నాభియందు సమానమును, వ్యానమును నాడీసమూహమునందును, ఉదానమును సుషుమ్నానాడియందును ఉంచుచున్నది. ఆదిత్య, పృథివీదేవతాకాశవాయుతేజోరూపములయిన ప్రాణాపానవ్యాన సమానోదానములయొక్క అనుగ్రహములచేతను, అధ్యాత్మస్వరూపములగు చక్షుర్వాక్ శ్రోత్రమనశ్శరీరములను గ్రహించుచు అధిభూతములగు శబ్దస్పర్శరూపరసగంధాదులను ధరించును. ఆప్రాణమే ఉదానవృత్తితో భోక్తయగు జీవునితోఁగూడినదై యీజీవుని ఈదేహపాతానంతరమునందు మఱొకదేహమును పొందింపుచున్నది. అదియే శ్రేష్ఠుఁడగు ప్రజాపతి, భోక్తయునని ప్రాణమునుగూర్చి యెఱింగిన) వాఁడు ఐహికాముష్మికఫలములరెంటిని పొందును. ఈవిధముగా ప్రాణము నెఱింగినవానియొక్క పుత్రపౌత్రాదిరూపసంతతి యెల్లప్పుడు విచ్ఛిత్తి లేకయుండును. ఇది ఐహికఫలము. దేహపాతానంతరము ప్రాణసాయుజ్యమును పొందినవాఁడయి అమృతుఁడు—నాశనరహితుఁ డగును. ఈవిషయమును చెప్పెడిమంత్రమొకటి చెప్పఁబడుచున్నది.

తృతీయప్రశ్నము—౧౨-వ మంత్రము.

మూ. ఉత్పత్తి మాయతిం స్థానం విభుత్వం చైవ పంచధా,
అధ్యాత్మం చైవప్రాణస్య విజ్ఞాయా మృతమశ్నుతే.

ఇత్యథర్వవేదీయ ప్రశ్నోపనిషది తృతీయః ప్రశ్నస్సమాప్తః.

---

పద. ఉత్పత్తిం ఆయతిం స్థానం విభుత్వం చ ఏవ పంచధా,
అధ్యాత్మం చ ఏవ ప్రాణస్య విజ్ఞాయ అమృతం అశ్నుతే. ౧౨

టీ. (విద్వాన్ = సాధకుఁడగు విద్వాంసుఁడు, ప్రాణస్య = ప్రాణ నామకుఁడగు పరమాత్మయొక్క, ఉత్పత్తిం = పుట్టుకను, ఆయతిం = ఆ ప్రాణముయొక్క ఆగమనమును, స్థానం=ఈశరీరమునందు ప్రాణమునకుఁ గల స్థానమును, పంచధా = ఐదువిధములయిన, విభుత్వం చ = వ్యాపకత్వమును, అధ్యాత్మంచైవ=శరీరసంబంధమయిన (ఉనికిన్నీ), విజ్ఞాయ=తెలిసి కొని, అమృతత్వం = అమృతత్వమును, అశ్నుతే = పొందుచున్నాఁడు.

తా. సాధకుఁడగు ఏవిద్వాంసుఁడు ప్రాణరూపుఁడగు పరమాత్మయొక్క పుట్టుకను మనఃకృతములగు పుణ్యాపాపానుసారము ఆయాశరీరములందు ప్రాణము ప్రవేశించుటను పాయూపస్థాదిపంచవిధస్థానములందు అపానాది వృత్తిపంచకమును సార్వభౌమునివలె స్థాపించుటను, ఆదిత్యాదిరూపములతో బాహ్యమునందును, చక్షురాదిరూపములతో అధ్యాత్మము (శరీరము)నం దుండుటను ఎఱింగినవాఁడు అమృతత్వమును పొందుచున్నాఁడు. "విజ్ఞాయామృత మశ్నుతే, విజ్ఞాయామృతమశ్నుతే" అని రెండుపర్యాయములు చెప్పుట ప్రశ్నసమాప్తిద్యోతకము.

వివరణము:—ఆదియందే ఈప్రశ్నోపనిషత్తు బ్రాహ్మణభూతమని భాష్యకారులచేత వ్యాఖ్యాతమయియున్నదిగదా. ముండకోపనిషత్తునందు

అపరావిద్యనుగూర్చియు,పరావిద్యనుగూర్చియు సంగ్రహముగఁ జెప్పఁబడిన విషయము ఈప్రశ్నోపనిషత్తునందు ౧, ౨, ౩ ప్రశ్నములందు వివరింపఁబడినదని పాఠము లెఱుంగుదురుగాక.

అనుభూతిప్రకాశము:— ఈ ప్రశ్నకు సంబంధించినవిషయము అనుభూతిప్రకాశము ౬-వ అధ్యాయమునందు ౩౮-౪౮ శ్లోకములందు వ్యాఖ్యాతము.

ఆత్మపురాణము:—ఈతృతీయప్రశ్నార్థము ఆత్మపురాణ ౧౬-వ అధ్యాయమునందు వ్యాఖ్యాతము.

ప్రశ్నోపనిషత్తునందు తృతీయప్రశ్నము సమాప్తము.

శ్రీగురుభ్యో నమః హరిః ఓమ్.

# ప్రశ్నోపనిషత్తు

(అథర్వవేదాంతర్గతము)

## ఆంధ్రటీకాతాత్పర్యవివరణసమన్వితము.

## చతుర్థప్రశ్నము.

---

చతుర్థప్రశ్నము—౧-వమంత్రము.

మూ. అథ హైనం సౌర్యాయణీ గార్గ్యః పప్రచ్ఛ:—భగవ
న్నేతస్మిన్ పురుషే కాని స్వపన్తి? కాని జాగ్రతి? కతర ఏష
దేవస్స్వప్నాన్పశ్యతి? కస్యైతత్సుఖం భవతి? కస్మిన్ను
సర్వే సమ్ప్రతిష్ఠితా భవన్తీతి? ౧

పద. అథ హ ఏనం సౌర్యాయణీ గార్గ్యః పప్రచ్ఛ; భగవన్ ఏతస్మిన్ పురుషే కాని స్వపన్తి కాని జాగ్రతి కతరః ఏషః దేవః స్వప్నాన్ పశ్యతి కస్య ఏతత్ సుఖం భవతి కస్మిన్ ను సర్వే సంప్రతిష్ఠితాః భవంతి ఇతి. ౧

టీ. అథహ=ఆశ్వలాయనుని కులోత్పన్నుఁడగు కౌసల్యుని ప్రశ్నానంతరము, గార్గ్యః=గర్గ గోత్రోత్పన్నుఁడగు, సౌర్యాయణీ=సౌర్యాయణియను

ఋషి, ఏనం=ఈపిప్పలాదమహర్షినిగూర్చి, పప్రచ్ఛ=(ఈచెప్పఁబోవువిధముగా) ప్రశ్నమొనర్చెను:—"భగవన్ =పూజ్యుఁడవగు ఓపిప్పలాదమహర్షీ! ఏతస్మిన్ పురుషే=(శిరఃపాణ్యాద్యవయవములు గల) ఈపురుషునియందు, కాని=ఎయ్యవి, స్వపంతి=నిద్రించుచున్నవి. కాని=ఏయవి, జాగ్రతి=మేల్కొని స్వస్వవ్యాపారమును చేయుచున్నవి? కతరః=ఏ,ఏషః=ఈ, దేవః=దేవుఁడు, స్వప్నాన్=స్వప్నములను, పశ్యతి=చూచుచున్నాఁడు? ఏతత్=ఈ, సుఖం=(సుషుప్తి) సుఖము, కస్య=ఎవ్వనికి? కస్మిన్ను=ఎవ్వనియందు, సర్వే=అందఱు, సంప్రతిష్ఠితాః = ఒక్కటిగా ఉంచఁబడినవారు, భవంతి=అగుచున్నారు" ఇతి=ఈవిధముగా (ప్రశ్నమొనర్చెనని అన్వయము.)

తా. ఇదివఱకు చెప్పఁబడిన ప్రథమ, ద్వితీయ, తృతీయప్రశ్నములందు అజ్ఞానవిషయమును, సాధ్యసాధనలక్షణమును, అనిత్యమును అగు సంసారరూపమగు సకలవిషయము చెప్పఁబడెను. చెప్పఁబోవు చతుర్థ, పంచమ, షష్ఠప్రశ్నములందు సాధ్యసాధనలక్షణరహితమును, అప్రాణమును—అనఁగా కర్మేంద్రియములకు గోచరింపనిదియును, అమనోగోచరమును—అనఁగా జ్ఞానేంద్రియములకుకూడ గోచరింపనిదియును, అతీంద్రియవిషయమును, మంగళకరమయినదియును, శాంతమయినదియును, వికారరహితమయినదియును, అక్షరమును, సత్యమును, పరావిద్యచేత పొందఁదగినదియును, పురుషశబ్దవాచ్యమును, బాహ్యాభ్యంతరములందు అజమునుఅగు తత్త్వమును గూర్చి శ్రుతి ప్రతిపాదించుచున్నది:—

మంత్రాత్మకమగు ముండకోపనిషత్తు ద్వితీయముండకము ప్రథమ ఖండప్రారంభమునందు:—

"యథా సుదీప్తా త్పావకా ద్విస్ఫులింగా స్సహస్రశః ప్రభవంతేసరూపాః,
తథాఽక్షరాద్వివిధాస్సోమ్యభావాః ప్రజాయంతే తత్రచైవాపియంతి."

ముండక. ౨. ౧. ౧.

అర్థ. మండుచున్న అగ్నినుండి విస్ఫులింగములు—మిణుగురులు ఏ విధముగా బయలువెడలుచున్నవో, అట్లే అక్షరస్వరూపుఁడగు పరమాత్మనుండియే సకలభావములు—అనఁగా ప్రాణులు పుట్టుచున్నారనియు, మఱల ఆపరమాత్మయందే విలీనులగుచున్నారనియు చెప్పఁబడినది.

౧. అక్షరమునుండి బయలువెడలుచున్నవని చెప్పినభావము లేవి?

౨. అందుండి బయలువెడలి వెలుపలికివచ్చినవి మఱల దానియందే యెటుల లీనమగును?

3. ఆయక్షరమనునది యెట్టిలక్షణము గలది?

అనువిషయమును వివరింపఁదలఁచి దానికితగిన ప్రశ్నలను గార్గ్యుఁడగు సౌర్యాయణి అడిగినటుల తద్వ్యాజమున శ్రుతి ప్రకటించుచున్నది:—

౧. ఓభగవంతుఁడా! శిరస్సు, హస్తము మున్నగు అవయవములు కలిగియున్న యీపురుషునియందు ఏయేఇంద్రియములు నిద్రించుచుండును?

౨. ఈపురుషుఁడు మేల్కొనియున్నప్పుడు ఏయేఇంద్రియములు మేల్కొనియుండును—అనఁగా తమతమవ్యాపారముల నొనర్చుకొనుచుండును.

3. కార్యకరణలక్షణాత్మకులగు వారిరువురిలో ఏదేవుఁడు స్వప్నములను గాంచుచున్నాఁడు—(స్వప్నమనఁగా జాగ్రద్దశయందు ఆయాపదార్థములనుగాంచుచు తత్పదార్థదర్శనమునుండి నివృత్తుఁడయినపురుషుఁడు శరీరాంతర్భాగమునందు జాగ్రత్కాలమునందువలెనే ఆయాపదార్థములను గాంచుట యగుచున్నది. అట్టిస్వప్నము కార్యలక్షణుఁడగు దేవునిచేత అనుభవింపఁబడుచున్నదా? లేక కరణలక్షణుఁడగు ఒకానొకదేవునిచేత అనుభవింపఁబడుచున్నదా? అని అభిప్రాయము.

౪. జాగ్రత్స్వప్నవ్యాపారములు నిలిచిపోయినపిదప ఆయావిర

హితమును నిర్బాధమును అగు సుఖము (నిద్రయందు) అనుభవింపఁబడు చున్నదిగదా? అట్టిసుఖము ననుభవించువాఁ డెవ్వఁడు?

౫. జాగ్రత్స్వప్నవ్యాపారములు శమించియున్నకాలమునందు నీ జాగ్రత్స్వప్నవ్యాపారములనుండి ఉపరమించినవారలై దేనియందు ఏకీభూతులయి సుప్రతిష్ఠితులయి ఉంటున్నారు? (ఏకీభూతులనుటకు వివరణము:—) నానావిధములగు పుష్పములరసమును సేకరించి తేనెను మధుమక్షికము లేర్పాటుచేయుచున్నవి. అట్లే సముద్రమునందు వివిధనదీజలములు చేరుచున్నవి. ఈపుష్పములరస మీవిభాగమునం దున్నది, ఈపుష్పరస మీచోటగలదు అని తేనెఁజూచి యెటులచెప్పుటకు శక్యముగాదో, సముద్రమునందీచోట నీనదీజలమున్నది, ఈచోట నీనదీతీర్థమున్నదని చెప్పుటకు ఎటులశక్యముకాదో అట్లే యేపురుషునియందు కలిసిపోయియున్నారు? అని ప్రశ్నము.

పూర్వ:— కొడవలి మున్నగుఆయుధములతో పనిచేయువాఁడు ఆపనిముట్లను ఒకచోటపెట్టి తానుచేయుచున్న పైరుకోతలుమున్నగుస్వవ్యాపారములనుండి విముఖుఁడైయున్నవానివలె ఆయాఇంద్రియములు తమతమపనులనుమాని విడివిడిగ నిర్వ్యాపారముగ నుండుటయే ప్రశ్నార్థముండవలయునుగాని నిద్రించుచున్నవానియొక్క ఇంద్రియములన్నియు ఒక్కనియం దేకీభావమును పొందుచున్నవని తలంచి యెవనియందు చేరుచున్నవని యడుగుటకు అవకాశమే లేదుగదా.

సమా:—నీవనుమాట యుక్తమయినదే. ఏకత్ర సమావేశమయిన యింద్రియములు స్వామినిమిత్తమయినవనియు,;అవి పదార్థమయినవనియు అనువిషయము జాగ్రద్దశయందు సర్వానుభవముగా నున్నది. కావున నిద్రయందున్నూ సంహతములయిన యింద్రియములు ఒకానొకనియందు అధీన

ములయి యుండవలయుననుట న్యాయసిద్ధము గావున అట్టిప్రశ్నము నడుగుట శంకానురూపమే గాని విరుద్ధము కాజాలదు.

ఈ శరీరేంద్రియసమ్మేళనము సుషుప్తి ప్రళయకాలములందు ఎవ్వనియందు లీనమయిపోవుచున్నదని తెలిసికొనఁదలఁచినవానికి అట్టివాఁ డెవ్వఁడనువిషయము నెఱుంగఁదలఁచినప్పుడు ఎవనియందు అవియన్నియు ప్రతిష్ఠితములయి యున్నవనియడుగుటయే న్యాయ్యము.

వివరణము:—అడిగినవి ౫ ప్రశ్నములు. ఆప్రశ్నములయొక్క స్వరూపమును ఆనందగిరి యిట్లు వివరించియున్నాఁడు:—

౧. తత్ర ఆద్యప్రశ్నేన జాగరితస్యధర్మీపృష్టః.

౨. ద్వితీయేన అవస్థాత్రయేఽపి శరీరలక్షణం కస్య ధర్మ ఇతిపృష్టం.

౩. తృతీయేన స్వప్నస్య ధర్మీపృష్టః.

౪. చతుర్థేన సుషుప్తిధర్మీపృష్టః.

౫. పంచమప్రశ్నేన అవస్థాత్రయవినిర్ముక్తం, అవస్థాత్రయపర్యవసానభూమిరూపం తురీయమక్షరం పృష్టమితి వివేకః.

అనుభూతిప్రకాశకాకారుఁ డీ అయిదుప్రశ్నల నిట్లు నిరూపించెను:-

శ్లో. గార్గ్యస్తు పరవిద్యార్థం పంచప్రశ్నా నవోచత. ౫౪
కానిస్వపన్తి[1]; కాన్యత్ర జాగ్రతి[2]; స్వప్నదృక్చకః[3];
సుప్తౌ సుఖం భవేత్కస్య[4]; జగత్కస్మి న్ప్రలీయతే[5]. ౫౫
అనుభూతిప్రకాశము—౭-వ అధ్యాయము.

౪-వ ప్రశ్నము—౨-వ మంత్రము.

మూ. తస్మై సహోవాచ యథా గార్గ్య మరీచయోఽర్కస్య
అస్తం గచ్ఛతః సర్వా ఏతస్మిం స్తేజోమండల ఏకీభవంతి,

తాః పునః పునరుదయతః ప్రచరంత్యేవం హవై తత్స
ర్వం పరే దేవే మనస్యేకీభవతి, తేనతర్హ్యేషపురుషోన
శృణోతి నపశ్యతి నజఘ్రతి నరసయతే నస్పృశతే నాభి
వదతే నాఽఽదత్తే నాఽఽనందయతే నవిసృజతే నేయా
యతే స్వపితీత్యాచక్షతే. ౨

పద. తస్మై సః ఉవాచ యథా గార్గ్య మరీచయః అర్కస్య అస్తం గచ్ఛతః సర్వాః ఏతస్మిన్ తేజోమండలే ఏకీభవంతి తాః పునః పునః ఉదయతః ప్రచరంతి ఏవం హ వై తత్ సర్వం పరే దేవే మనసి ఏకీభవతి తేన తర్హి ఏషః పురుషః న శృణోతి న పశ్యతి న జఘ్రతి న రసయతే న స్పృశతే న అభివదతే న ఆదత్తే న ఆనందయతే న విసృజతే న ఇయాయతే స్వపితి ఇతి ఆచక్షతే. ౨

టీ. తస్మై = ఆసౌర్యాయణికొఱకు, సః = ఆపిప్పలాదమహర్షి, ఉవాచహ = (ఇట్లని) పలికెను—గార్గ్య = ఓగార్గ్యుఁడా! (అనఁగా గర్గగోత్రోత్పన్నుఁడవగు ఓ సౌర్యాయణీ! యథా = ఏప్రకారముగా, అస్తం గచ్ఛతః = అస్తమించుచున్న, అర్కస్య = సూర్యునియొక్క, సర్వాః మరీచయః=కిరణములన్నియు, ఏతస్మిన్ = ఈ, తేజోమండలే = తేజోమండలమునందు, ఏకీభవంతి = ఏకీభవించుచున్నవో, తాః పునః = ఆకిరణములు, ఉదయతః పునః=మఱలఉదయించుచున్నసూర్యునివల్లనుండి, ప్రచరంతి=అంతటా ఎట్లు వ్యాపించుచున్నవో,ఏవంహవా=ఇదేవిధముగా, ఏతత్సర్వం=ఇదియంతయు, పరే=శ్రేష్ఠమయినట్టియు, దేవే = ప్రకాశించుచున్నట్టియు, మనసి = మనస్సునందు, ఏకీభవంతి = ఏకీభవించుచున్నవి. తేన తర్హి = అందుచేతనే, ఏషపురుషః = ఈపరమపురుషుఁడు, నశృణోతి = వినుటలేదు. నపశ్యతి = చూచుటలేదు. నజఘ్రతి = వాసనచూడడములేదు.

నరసయతే = రుచిచూచుటలేదు. నస్పృశతే=తాఁకుటలేదు. నఅభివదతే= పలుకుటలేదు. న ఆదత్తే = తీసికొనుటలేదు. న ఆనందయతే=ఆనందించుట లేదు. న విసృజతే= విసర్జించుటలేదు. న ఇయాయతే=నడచుటలేదు. స్వపితి ఇతి = (లౌకికులగు జనులుమాత్రము) నిద్రించుచున్నాఁడని, ఆచక్షతే= పలుకుదురు.

తా. గర్గగోత్రోత్పన్నుఁడగు సౌర్యాయణికి పిప్పలాదాచార్యుఁ డిట్లుబదులుచెప్పుచున్నాఁడు.ఓగార్గ్యుడా! నీవడిగిన ప్రశ్నకు సమాధానమును చెప్పుచున్నాను ఆలకింపుము:—అస్తమింపఁబోవుచున్న సూర్యునియొక్క కిరణములన్నియుం తేజోరాశిరూపమయిన యీ తేజోమండలమునందే యెటుల లయించిపోవుచున్నవో—అనఁగా ఇవి కిరణములు, ఇది తేజోమండ లము అను విభేదములేక యెటుల ఐక్యమునుపొందుచున్నవో, ఆకిరణములే మఱల ఆసూర్యుఁడే ఉదయించుచుండఁగా అతనినుండియే మఱల బయటికి వెడలి అంతట యెటుల వ్యాపించుచున్నవో ఇదేవిధముగా విషయేంద్రియస మూహారూపమయిన నీప్రపంచమంతయు శ్రేష్ఠమయినట్టియు, ప్రకాశస్వ రూపమయినట్టియుంమనస్సునందు స్వప్నకాలమునందు ఏకీభావమును పొందు చున్నవి—చక్షురాదీంద్రియములు మనస్తంత్రములగుటచేత మనస్సు ఇచట పరమని విశేషింపఁబడినది. అనఁగా సూర్యమండలమునందు సూర్యకిరణములు లయించిపోయినప్పుడు సూర్యుఁడు కిరణములు అను విభేదమెటుల నుండఁ జాలదో అట్లే స్వప్నకాలమునందు విషయేంద్రియజాతమంతయుం మనస్సునం దేకీభావమును పొందుచున్నది. ఉదయించుచున్న సూర్యమండలమునుండి కిరణములెటుల మఱల అంతటవ్యాపించుచున్నవో అదేవిధముగా జాగ్రద్దశకు వచ్చినప్పుడు ఆమనస్సునుండియే ఆయావిషయేంద్రియజాతమంతయు బహి ర్ముఖమై తమతమవ్యాపారములనొనర్చుచున్నవి.స్వప్నకాలమునందు శబ్దాది విషయములను గ్రహించునట్టి శ్రోత్రాదీంద్రియములు మనస్సునందు ఏకీ కృతమైనవానివలె తమతమ స్వాభావిక ప్రవృత్తినికూడ వదలియుంటున్నవి.

కావుననే స్వప్నకాలమునందు దేవదత్త యజ్ఞదత్తాదినామములుగలవ్యక్తులు చూచుటలేదు, వినుటలేదు, మూచూచుటలేదు, ఆస్వాదించుటలేదు, తాఁకుటలేదు, పలుకుటలేదు, గ్రహించుటలేదు, సంతోషించుటలేదు, విసర్జించుటలేదు, నడుచుటలేదు. కాని అట్టిస్థితియందున్నవానిని చూచుచున్న యితరులుమాత్రము నిద్రించుచున్నాఁడని పలుకుచుందురు.

వివరణము:—స్వప్నమునందుకూడ శ్రోత్ర, నేత్ర, వాక్పాణి, పాదాద్యవయవములయొక్క వ్యాపారము సర్వానుభవసిద్ధముగదా. అట్టి స్వప్నమునందు ఇంద్రియవ్యాపారములేదనుట అయుక్తమని కొందఱు తలంచవచ్చును కాని అది యుక్తివిరుద్ధము. ఏలయనఁగా స్వప్నమునందు గల ఇంద్రియవ్యాపారము బాహ్యములయిన శబ్దాదివిషయములకు సంబంధించినదికాదు. ఆస్వప్నగతేంద్రియవ్యాపారము వాసనామయేంద్రియ వ్యాపారముగాని ప్రత్యక్షేంద్రియవ్యాపారముగాదని సమాధానము. "శ్రోత్రాదీంద్రియములు మనస్సునందు ఏకీభూతములయినవానివలె" అని చెప్పఁబడినదానియొక్క భావమేమనఁగా ఆశ్రోత్రాదీంద్రియములు తమతమ సహజవ్యాపారములనువదలి మనోఽధీనమయి యుండుటయేగాని ఇతరముగాదు. ఇంద్రియములు తమతమ సహజవ్యాపారములను ప్రదర్శింపవు గాని వానియొక్క గుణధర్మములను సమూలముగ నాశనమొనర్చుకొనలేదనిభావము.

౪-వ ప్రశ్నము—3-వ మంత్రము.

మూ. ప్రాణాగ్నయ ఏవైతస్మిన్పురే జాగ్రతి గార్హపత్యో హవా ఏషోఽపానో వ్యానోఽన్వాహార్యపచనో యద్గార్హపత్యాత్ప్రణీయతే ప్రణయనా దాహవనీయః ప్రాణః. 3

పద. ప్రాణాగ్నయః ఏవ ఏతస్మిన్ పురే జాగ్రతి గార్హపత్యః హ వై ఏషః అపానః వ్యానః అన్వాహార్యపచనః యత్ గార్హపత్యాత్ ప్రణీయతే ప్రణయనాత్ ఆహవనీయః ప్రాణః. 3

టీ. ఏతస్మిన్ పురే = ఈదేహమునందు, ప్రాణాగ్నయః ఏవ = పంచప్రాణములను అగ్నులే, జాగ్రతి= మేలుకొనియున్నవి. ఏషః అపానః = ఈఅపానవాయువు, గార్హపత్యఃహవై = గార్హపత్యాగ్నిగదా, వ్యానః = వ్యానవాయువు, అన్వాహార్యపచనః = అన్వాహార్యపచనము—దక్షిణాగ్ని, యత్ =ఏహేతువువలన, గార్హపత్యాత్ = గార్హపత్యమునుండి, ప్రణీయతే = ప్రణయింపఁబడుచున్నదో, (అట్లే) ప్రణయనాత్ = (అపాన వృత్తివల్లనుండి) ప్రణయింపఁబడుటవలన, ప్రాణః = ప్రాణవాయువు, ఆహవనీయః = ఆహవనీయాగ్నియగుచున్నది.

తా. ఓసౌర్యాయణీ ! శ్రోత్రాదింద్రియసమూహము నిద్రించినది ఆగుచుండఁగా తొమ్మిదిద్వారములుగల దేహమనుపట్టణమునందు ప్రాణాది వాయుపంచకమను అగ్నిపంచకము, అగ్నులవలె ప్రకాశించుచుండును. అగ్నిసామాన్యమెట్లో వివరింపఁబడుచున్నది:—

౧. అపానముగార్హపత్యాగ్ని:—ఏలయనఁగా అగ్నిహోత్రకాలము నందు గార్హపత్యాగ్నినుండియే ఇతరమయిన - ఆహవనీయాగ్ని ప్రణయింపఁబడుచున్నది. దీనివల్లనుండి ప్రణయింపఁబడుచున్నదికావున ప్రణయనమనఁగా గార్హపత్యాగ్ని.

౨. ప్రాణము-ఆహవనీయాగ్ని:—అట్లే సుప్తమయిన అపానవృత్తి నుండి ప్రణయింపఁబడినదానివలె ముఖనాసికాద్వారములనుండి ప్రాణ వాయువు బయలువెడలుచున్నది కావున ప్రాణవాయువు ఆహనీయాగ్ని.

3. వ్యానము దక్షిణాగ్ని:—హృదయమునుండి దక్షిణరంధ్రద్వారముగా బయలువెడలుటచేతను, దక్షిణదిక్సంబంధముండుటచేతను వ్యానము దక్షిణాగ్ని, దీనినే అన్వాహార్యపచనమనియుం వచింతురు.

వివరణము:—హృదయముయొక్క దక్షిణపురంధ్రము వ్యానము అని వ్యాఖ్యాతమయినవిషయము ఛాందోగ్యశ్రుత్యుక్తగాయత్రీవిద్యననుసరించి యని ఎఱుంగునది.

మం. తస్యహవా ఏతస్యహృదయస్య పంచదేవసుషయః సయోఽస్య ప్రాఙ్సుషిః సప్రాణ స్తచ్చక్షుస్స ఆదిత్య స్తత్తేజో ఽన్నాద్యమిత్యుపాసీత తేజస్వ్యన్నాదో భవతి యఏవం వేద. ౧

అథయోఽస్యదక్షిణస్సుషి స్సవ్యాన స్తచ్ఛ్రోత్రగ్ం సచంద్రమా స్తదేత చ్ఛ్రీశ్చయశశ్చేత్యుపాసీత శ్రీమా న్యశస్వీభవతి య ఏవం వేద. ౨

అథయోఽస్య ప్రత్యఙ్సుషిః సోఽపానః సావాక్సోఽగ్ని స్తదేత ద్బ్రహ్మవర్చస మన్నాద్య మిత్యుపాసీత బ్రహ్మవర్చస్వ్యన్నాదో భవతియ ఏవం వేద. 3

అథయోఽస్యోదఙ్సుషిః స సమాన స్తన్మనః స పర్జన్య స్త దేతత్కీర్తి శ్చవ్యుష్టిశ్చేత్యుపాసీత కీర్తిమా న్వ్యుష్టిమాన్భవతి యఏవంవేద. ౪

అథయోఽస్యోర్ధ్వస్సుషిః సఉదానస్సవాయుః స్సఆకాశ స్తదేతదోజశ్చ మహశ్చేత్యుపాసీతౌజస్వీ మహస్వాన్భవతి యఏవంవేద. ౫

ఛాందోగ్యము. 3-అధ్యాయము. ౧3-వ ఖండము.

౪-వ ప్రశ్నము—౪-వ మంత్రము.

**మూ. యదుచ్ఛ్వాసనిశ్వాసా వేతా వాహుతీ సమం నయతీతి స సమానః, మనోహవావ యజమానః ఇష్టఫల**

మేవోదానః స ఏనం యజమాన మహరహర్బ్రహ్మ
గమయతి. ౪

పద. యత్ ఉచ్ఛ్వాసనిశ్వాసౌ ఏతౌ ఆహుతీ సమం నయతి ఇతి సః సమానః మనః హ వా వ యజమానః ఇష్టఫలం ఏవ ఉదానః సః ఏనం యజమానం అహః అహః బ్రహ్మ గమయతి. ౪

టీ. యత్ = ఎందువలన, (యః = ఏవాయువు) ఏతౌ = ఈ. ఉచ్ఛ్వాసనిశ్వాసౌ = ఉచ్ఛ్వాసనిశ్వాసములను, ఆహుతీ=ఆహుతులను, సమం = సమానముగా, నయతి ఇతి = పొందించుచున్నది కావున, సః = ఆవాయువు, సమానః = సమానవాయువగుచున్నది. (ఈ సమానవాయువు హోతృస్థానీయమగుచున్నది) మనః = మనస్సు, యజమానోవావ = యజమానుడుగదా, ఇష్టఫలం ఏవ = యాగఫలమే, ఉదానః = ఉదానవాయువగుచున్నది, సః = ఆఉదానవాయువు, ఏనం = ఈయజమానుని, అహరహః = ప్రతినిత్యము (సుషుప్తికాలమునందు), బ్రహ్మ = బ్రహ్మమును, గమయతి = పొందింపఁజేయుచున్నది.

తా. (శ్రు)తి వెనుకటిమంత్రమునందు ప్రాణపంచకమును అగ్నిహోత్రముగ రూపింపనిశ్చయించి ప్రాణ, అపాన, వ్యానవాయువులను అగ్నిత్రయముగమాత్రమే నిరూపించెను. తక్కినహోతృ,యజమాన, యాగఫలముల నీమంత్రమునందు నిరూపించుచున్నది. ఇచట హోతయనఁగా హోమకర్తయగు ఋత్విక్కని గ్రహించునది:—) హోమకర్తయగువాఁడు అగ్నిహోత్రమునందు రెండు ఆహుతులను ఎటుల సమానముగా వ్రేల్చునో ఆదేవిధముగా ఉచ్ఛ్వాసనిశ్వాసములను రెండుఆహుతులను శరీరసంరక్షణార్థము సమానముగా పొందించుచున్నది. కావున సమానమని పిలువఁబడుచున్న వాయువే హోతయగుచున్నాఁడు. ఇచట ప్రథమమున "ప్రాణాగ్నయః" అని పంచప్రాణవాయువులకు అవిశేషముగ అగ్నిత్వమునుచెప్పినను ఉచ్ఛ్వ

సనిశ్వాసరూపములగు ఆహుతులను పొందించుచుండుటచేత సమానవాయువు హోత యనంబడుచున్నది. (కావున విద్వాంసుఁడగువాఁడు నిద్రించుచున్నను ఉచ్ఛ్వాసనిశ్వాసరూపమగు ఆహుతిప్రక్షేపము సర్వదా జరుగుచునే యుండును కావున ఆవిద్వాంసునినిద్రయు అగ్నిహోత్రహవనమే యగుచున్నది కనుక విద్వాంసుని కర్మత్యాగియని చెప్పఁదగదని యభిప్రాయము.

ఈ స్వప్నకాలమునందు ప్రాణాగ్నులు జాగరూకములయియుండఁగా ఇంద్రియములను తద్విషయములను ఉపసంహరించుకొని మనస్సను యజమానుఁడు జాగరూకుఁడై (యాగకర్తయగు యజమానుఁడు) అగ్నిహోత్రఫలమగు స్వర్గమును పొందుచున్నటుల బ్రహ్మమును పొందుచున్నదానివలె నున్నది. మనస్సు యజమానునివలె కార్యకరణములందు ప్రధానముగ వ్యవహరించుటచేత మనస్సే యజమానుఁడని కల్పింపఁబడినది. ఇష్టఫలము - అనఁగా యాగఫలమే ఉదానవాయువు. ఇష్టఫలప్రాప్తి ఉదాననిమిత్తమనుట సుప్రసిద్ధము. ఎట్లనఁగా ఉదానవాయువు మనస్సను యజమానుని స్వప్నవృత్తిరూపమునుండి తొలఁగించినదై ప్రతినిత్యము (యాగఫలమగు) స్వర్గమును పొందించినటుల అక్షరమగు బ్రహ్మమును ప్రతినిత్యము సుషుప్తికాలమునందు పొందింపఁజేయుచున్నది కావున ఉదానవాయువు యాగఫలస్థానీయము.

వివరణము:—ఈమంత్రమునందు చెప్పఁబడిన 'యదుచ్ఛ్వాసనిశ్వాసావేతావాహుతీ'యను మున్నగువాక్యజాతము ననుసరించి జాగ్రదాద్యవస్థాత్రయమునందుగల ఉచ్ఛ్వాసనిశ్వాసములకు ఆహుతిత్వకల్పనము ఇచట ఉపాసనాంగముగా విధింపఁబడలేదనియు, ఇంద్రియము లుపరమించియున్న కాలమునందున్నూ ప్రాణములు జాగరూకములయి యుండునను జ్ఞానము యొక్క స్తుతి యిదియని యెఱుంగవలయును. ఈవిషయమే బృహదారణ్యకమునందు 'వాక్చితః ప్రాణశ్చితశ్చక్షుశ్చితః' ఇత్యాదికమున సర్వవిధప్రాణ

వ్యాపారములందున్నూ ప్రత్యేకముగ అగ్నిచయనదృష్టి ప్రథమమున బోధించి ఇట్టి దృష్టిగలవానికి స్వాపకాలమునందున్నూ సర్వభూతము లితనినిమిత్తము అగ్నిచయనము నొనర్చునని యెట్లు చయనదృష్టి స్తుతింపఁబడియున్నదో ఇదియు నట్లే యని యెఱుఁగునది.

౧. మనస్సు స్వప్నకాలమునందు విషయములను ఇంద్రియములను తనయందు లీనమొనర్చుకొని తాను మాత్రము జాగరూకమయి ప్రధానముగ స్వవ్యాపారము నాచరించుచుండును.

౨. అగ్నిహోత్రఫలమగు స్వర్గమును పొందఁదలచిన యజమానుఁడు వలె మనస్సు సుషుప్తికాలమునందు స్వర్గరూపమగు బ్రహ్మమును పొందెడి దానివలె ఉండును.

కావున మనస్సును యజమానునిగాఁ బోల్చుటయం దనుపపత్తియేమియుఁ లేదు.

౪-వ ప్రశ్నము—౫-వ మంత్రము.

అవ. విద్వాంసుఁడగువానికి శ్రోత్రాదీంద్రియములు తమతమ వ్యాపారములను విరమించియున్నకాలమునుండి—అనఁగా నిద్రించియున్నకాలమునుండి నిద్రనుండి మేల్కొనువఱకు ప్రాణాదివాయ్వగ్నిపంచకము ఉచ్ఛ్వాసనిశ్వాసరూపాద్యాహుతులను సర్వదా వేల్చుచునే యుండును కావున సర్వదా యాగానుష్ఠానఫలానుభవమే గాని అవిద్వాంసులకువలె కాలము వ్యర్థముగా గడచిపోవుటలేదుఅని విద్వత్త్వముమాత్రమే యీమంత్రముచేత స్తుతిచేయఁబడుచున్నది. ఏలయనఁగా నిద్రాకాలమునందు శ్రోత్రాదీంద్రియములు తమ తమ బాహ్యవ్యాపారములను వదలుటయు, ప్రాణాగ్నులుమాత్రము జాగరూకములయి శరీరరక్షణాదిరూపములగు తమతమ విధాయకకృత్యములను చేయుచుండుటయు, జాగ్రత్స్వప్నములందు మనస్సు స్వాతంత్ర్యసుఖమును అనుభవించుచుండుటయు, ప్రతినిత్యము నిద్రాసుఖమును అనుభవించుచుండుటయు ఒక్కవిద్వాంసుఁడగు వానికిమాత్రమే గాదు. ఇట్లు క్రమముగ జాగ్ర

త్స్వప్నసుషుప్తి సుఖము లనుభవించుట విద్వదవిద్వద్విభాగములేక సర్వప్రాణిసాధారణముగనే జరుగుచున్నది. (కనుక విద్వాంసుఁ డగువానికి నిద్రావస్థకూడ సర్వయాగానుష్ఠాన ఫలప్రద మనునది విద్వత్స్తుతి యనియే ఎఱుంగవలయును.) ప్రథమమున అడిగిన అయిదుప్రశ్నలలో "కతరఏష దేవ స్స్వప్నాన్పశ్యతి" అను 3–వ ప్రశ్నమునకు సమాధాన మీక్రిందిమంత్రములో చెప్పఁబడుచున్నది:—

మూ. అత్రైష దేవ స్స్వప్నే మహిమాన మనుభవతి యద్దృష్టం
దృష్ట మనుపశ్యతి శ్రుతం శ్రుతమేవార్థ మనుశృణోతి
దేశదిగంతరైశ్చ ప్రత్యనుభూతం పునఃపునః ప్రత్యను
భవతి దృష్టం చాదృష్టంచ శ్రుతం చాశ్రుతం చాను
భూతం చాననుభూతం చ సచ్చాసచ్చ సర్వం పశ్యతి
సర్వః పశ్యతి. ౫

పద. అత్ర ఏషః దేవః స్వప్నే మహిమానం అనుభవతి యత్ దృష్టం దృష్టం అనుపశ్యతి శ్రుతం శ్రుతం ఏవ అర్థం అనుశృణోతి దేశదిగంతరైః చ ప్రత్యనుభూతం పునః పునః ప్రత్యనుభవతి దృష్టం చ అదృష్టం శ్రుతం చ అశ్రుతం చ అనుభూతం చ అననుభూతం చ సత్ చ అసత్ చ సర్వంపశ్యతి సర్వః పశ్యతి. ౫

టీక. అత్ర=ఈసమయమునందు, (అనఁగా శ్రోత్రాదీంద్రియములు తమతమ వ్యాపారములనుండి ఉపరతములయియుండఁగా, ప్రాణాదివాయుపంచకము దేహసంరక్షణార్థము తమకు తమకు విహితములయినపనులను జాగరూకములయి చేయుచుండఁగా, నిద్రించుటకు ముందుగాఁగల మధ్యకాలము, నందనిభావము) ఏషః=ఈ, దేవః=ప్రకాశస్వరూపుఁడగుదేవుఁడు—మనస్సు, స్వప్నే=స్వప్నమునందు, మహిమానం=తనసామర్థ్యమును, అనుభవతి=పొందుచున్నది. యత్=ఏపుత్రమిత్రాదికము, దృష్టం=పూర్వముచూడఁబడినదో

తత్ దృష్టం=ఆచూడఁబడిన పుత్త్రమిత్త్రాదికమును, అనుపశ్యతి=(తద్వాసనావాసితమయి పుత్త్రునివలెను, మిత్త్రునివలెను) అనుసరించి చూచుచున్నది, యత్=ఏ, అర్థం=విషయము, శ్రుతం=పూర్వమువినఁబడినదో, తత్ శ్రుతం (అర్థం)ఏవ = ఆవినఁబడినవిషయమునే, అనుశృణోతి = అనుసరించి విను చున్నది. దేశదిగంతరైః చ=నానావిధప్రదేశములచేత వివిధదిక్కులచేత, అనుభూతం ప్రతి=అనుభవించిన దానినిగూర్చియే, పునఃపునః=మఱలమఱల, ప్రత్యనుభవతి = అనుభవించుచున్నది, దృష్టం=(ఈజన్మమునందు) చూడం బడినదానిని, అదృష్టంచ=(ఈజన్మమునందు) చూడఁబడనిదానిని, (అనఁగా జన్మాంతరములందు చూడఁబడినదని భావము) శ్రుతంచ=(ఈజన్మమునందు) వినఁబడినదానిని, అశ్రుతంచ=(ఈజన్మమునందు) వినంబడని దానిని—అనఁగా జన్మాంతరములందు వినఁబడినదానిని, అనుభూతంచ = (ఈజన్మమునందు) అనుభవించినదానిని, అననుభూతంచ = (ఈజన్మమునందు) అనుభవించనిదానిని—అనఁగా జన్మాంతరమునందు అనుభవించినదానిని, సత్ చ=పరమార్థమయిన ఉదకాదికమును, అసత్ చ=అసత్తయిన మరుమరీచికాదికమును(ఎండమావులను)సర్వం=సమస్తమునున్నూ, పశ్యతి=చూచుచున్నాఁడు, సర్వః=సర్వమనోవాసనోపాధిగలవాఁడై, పశ్యతి = స్వప్నములను జూచుచున్నాఁడు.

తా. (స్వప్నములను గాంచునట్టివాఁ డెవఁడను ప్రశ్నమునకు సమాధాన మీమంత్రమునందు చెప్పఁబడుచున్నది:—శ్రోత్రాదిజ్ఞానేంద్రియములున్నూ, వాగాదికర్మేంద్రియములున్నూ తమతమ నియమితవ్యాపారములనుండి విముఖములయి చేష్టారహితములయియుండఁగా ప్రాణాదివాయుపంచకము తమకు నియమితములయిన కృత్యములతో దేహసంరక్షణార్థము జాగరూకములయియుండఁగా నిద్రవచ్చుటకు ముందుగాఁగలకాలమునందు ప్రకాశమానుఁడగు మనోరూపుఁడగు దేవుఁడు సూర్యుఁడు కిరణములనువలె

శ్రోత్రాదీంద్రియసమూహమును తనయందు చేర్చుకొన్నవాఁడై స్వప్నమునందు తన సామర్థ్యమును—అనఁగా తానేవిషయముగను, విషయిగను, ద్రష్టగను, దృశ్యముగను అయ్యెడి నేర్పును ప్రకటించుచున్నాఁడు.

పూర్వపక్షము:—మహిమను అనుభవించునది జీవుఁడు, ఆజీవునకు మహిమానుభవమునకు కరణము—అనఁగా సాధనము మనస్సగుచున్నది. ఇట్లుండఁగా మనస్సు తనమహిమానుభవమును ప్రకటించుచున్నదనిచెప్పుట యుక్తముకాదు. ఇచట క్షేత్రజ్ఞుఁడు—అనఁగా జీవుఁడే మహిమానుభవాదికమునకు స్వతంత్రుఁడని యంగీకరించవలయును.

సమాధానము:—క్షేత్రజ్ఞునకు మహిమానుభవాదికమునందుఁ గల సామర్థ్యము మన ఉపాధికృతమేగాని వేఱుగాదు. పరమార్థముగా జీవుఁడు నిద్రించుటయు జాగరూకుఁడై యుండుటయు లేదు.

జీవునకు స్వప్నమనుటయు జాగరణమనుటయు మన ఉపాధికృతమే గాని స్వాతంత్ర్యముగా కాదని 'సధీః స్వప్నో భూత్వాధ్యాయతీవ లేలాయతీవ' యను బృహదారణ్యకశ్రుతియందు చెప్పఁబడినది. కావున మనస్సునకు విభూత్యనుభవమునందు స్వాతంత్ర్యముగలదనుటయే యుక్తమగుచున్నది.

పూర్వ:— స్వప్నకాలమునందు క్షేత్రజ్ఞుఁడు మనఉపాధిసహితుఁడయి యున్నాఁడనుటను మనము అంగీకరించినయెడల అతనికిగల స్వయంజ్యోతిష్ట్వమునకు—అనఁగా స్వప్రకాశత్వముగలవాఁడనుటకు బాధకము గాదా అని కొందఱందురు.

సమా:—నారట్లుతలుచుట శుక్త్యర్థాపరిజ్ఞానరూపమయిన భ్రాంతియే గాని వేఱుగాదు. ఏలయనఁగా స్వయంప్రకాశత్వాదికమగు మోక్షపర్యంతము గల వ్యవహారమంతయుం మన అన్యుపాధిజనితమయినట్టి అవిద్యావిషయమే గాని పారమార్థికము గాదు. ఏలయనఁగా రెండవదియనునది వాస్తవముగా నున్నయెడల అప్పుడు దానిని ఒకఁడుచూచుట యనునది—అనఁగా దృశ్య

వస్తుసంబంధము కలిగితీరును. 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్కేన కంప శ్యేత్' మున్నగు శ్రుతులీయర్థమునే బోధించుచున్నవి. కావున ఇట్టిసంశ యము మంద బ్రహ్మవేత్తలకేగాని వికాత్మవిదులగువారలకు కలుగఁజాలదు.

## పూర్వపక్షియొక్క సంశయాదికము.

పూర్వ:—అట్లయినయెడల 'అత్రాయం పురుషః స్వయం జ్యోతిః' అని సుషుప్తికాలమునందు పురుషునకు "స్వయంజ్యోతిః" అని విశేషణమును శ్రుతిప్రయోగించుట వ్యర్థముగదా.(అనఁగా స్వప్నమునందు మనస్సుండదని ఒకమతముగలదు.తన్మతము నభిమానించుచు సుషుప్తియందు మనస్సున్నయెడల ఆత్మ 'మనోజ్యోతిః' కావలయునుగాని స్వయం జ్యోతిః కాఁజాలఁడుగదా. అట్లయినయెడల బృహదారణ్యకశ్రుతియందు 'స్వయంజ్యోతిః' అని విశే షణమును ప్రయోగించుట అయుక్తమగునుగదా అని పృచ్ఛకుని యభిప్రా యమును గ్రహించునది.)

మఱొకపూర్వపక్షము:— మీరొక బృహదారణ్యకశ్రుతియందు గల 'స్వయంజ్యోతిః' అను విశేషణమును చూపించి అనర్థకమగును గదా యని ఆశంకించుచున్నారు. ఈవిధమయిన అనుపపత్తులు ఇంకయు చాలఁగలవు. 'య ఏషోఽంతర్హృదయ ఆకాశః తస్మిన్ శేతే' అనుశ్రుతి ఆత్మ హృదయాంతఃప్రదేశమునందు నివసించుచున్నాఁడని చెప్పుచున్నది. కావున అప్పుడు స్వయంజ్యోతిష్ట్వము అసలే చెప్పుటకు ఉపపన్నము కాఁ జాలదు.

సిద్ధాంతి:— నీవు చెప్పినప్రకారము 'స్వయంజ్యోతిష్ట్వ' శ్రుతిగత విశేషణ మిచట నీసిద్ధాంతానుసారముగా వ్యర్థమే యగుచున్నది. కాని అందులకేమి సమాధానమును చెప్పఁదలఁచినావు.

పూర్వపక్షి చెప్పెడి భంగ్యంతరసమాధానము:— స్వప్నసుషుప్తు లందు మనస్సు లేక కేవలము ఆత్మయే ఉండునని చెప్పినయెడల కొంతవఱకు

స్వయంజ్యోతిష్ట్వము స్వప్నమునందున్నూ, కొంతవఱకు సుషుప్తియందున్నూ సిద్ధించవచ్చును.

సిద్ధాంతి—వైయుక్తియందు దోషము గలదు. నీవుచెప్పిన సమాధానము సరిగాలేదు. అసుషుప్తియందున్నూ "పురీతతి నాడీషు శేతే"అని శ్రుతి గలదు కావున జీవుఁడు సుషుప్తియందు హృదయమునకు చుట్టియుంన్న పురీతత్తను దాని ననుసరించుచున్నాఁడని శ్రుతి విధించుచున్నది కావున అప్పుడుకూడ 'స్వయం జ్యోతిష్ట్వ' విశేషణమునకు బాధయేగాని అర్థభారము స్వప్నమునందున్నూ అర్థభారము సుషుప్తియందున్నూ పోవుచున్న దనుట సరిగాలేదు.

సందేహము:—సరి 'స్వయంజ్యోతిః' అను విశేషణమునకు ఇంకా మీరేమి సమాధానమును చెప్పెదరు?

పూర్వపక్షి చెప్పునట్టిసమాధానము:—'అత్రాయం పురుషః స్వయం జ్యోతిః' అనుబృహదారణ్యకశ్రుతి శుక్లయజుర్వేదాంతర్గతము, కావున 'అత్రైష దేవః స్వప్నే మహిమాన మనుభవతి' అను అథర్వణశ్రుతి వ్యాఖ్యానకాలమునందు 'అత్రాయంపురుషః స్వయంజ్యోతిః'అను బృహదారణ్యకశ్రుతి విరోధమును సమన్వయింపవలసినంత ఆవశ్యకములేదు. శాఖాంతరీయశ్రుతి కావున అశ్రుతియొక్క విరోధము నిట ఉపేక్షించవచ్చును.

సిద్ధాంతిసమాధానము:—అట్లనరాదు. సర్వశాఖోపనిషత్తులు ఒకే సిద్ధాంతమును నిర్ణయించుటకయి యేర్పడినవి. ఆయుపనిషత్తులన్నియు ఒకే సిద్ధాంతమును స్థాపించుటకుగాను ఏర్పడినవి కావున మనము వానిని ఒకే రీతిగా అవిరోధముగా సమన్వయించి చూపవలయును.

పూర్వ:—స్వప్నమునందు ఆత్మ 'స్వయంజ్యోతిస్సు' గలది అను విషయమును ఉపపత్తిపురస్సరముగా ఉపనిషత్సిద్ధాంతావిరోధముగా నిర్ణయింపుము.

## సిద్ధాంత ప్రదర్శనము.

అట్లయినయెడల అభిమానమును పరిత్యజించి శ్రుత్యర్థమును పరిగ్రహించుము. ఎట్టి తార్కికశిరోమణియైనను నూర్లకొలఁది సంవత్సరములు శ్రమపడి విమర్శించినను శ్రుతిసహాయమును అపేక్షింపని అట్టి కువిమర్శనములవలన ఆత్మతత్త్వ మెన్నటికి స్ఫురింపఁజాలదు.

హృదయాకాశమునందు నాడీద్వారము ననుసరించి పురీతత్తునందు నిద్రించుచున్నాఁడని శ్రుతిచెప్పుచున్న సందర్భమునందు (ఘటమునందున్న ఆకాశమునకు ఘటసంబంధము లేనివిధముగా) నాడీపురీతత్సంబంధము వాస్తవముగా ఆత్మకు లేకపోవుటచేత ఆహృదయ నాడీ పురీతత్తులకంటె వేఱుఁగా ఆత్మను నిరూపించుటకు వీలగుచున్నది కావున ఆత్మకు స్వయం జ్యోతిష్ట్వత్వము ఏవిధముగా అవిరుద్ధమగుచున్నదో, ఆదేవిధముగా మనస్సునందు అవిద్యచేత నిర్మితమయిన కామముచేత నిర్వర్తింపఁబడెడి కర్మలవలన వాసనలు యేర్పడును. అనఁగా ఆవాసనలు అవిద్యాసంబంధకామమువలన పుట్టినవి కావున ఆత్మస్వరూపముకంటె భిన్నములయినవిగనే విద్వాంసులగువారు తలంతురు. కావున వాసనలకంటె భిన్నుఁడగు ఆత్మ స్వయంప్రకాశుఁడని తలంచుటయందనుపపత్తి యేమియులేదు. కనుక ఇంద్రియములు అన్నియు మనస్సునందు లీనములయినవగుచుండఁగా మనస్సుమాత్రము జాగరూకమయియుండఁగా ఆత్మ మనోమయుఁడయి స్వప్నములనుగాంచుచున్నాఁడని యెఱుంగవలయును.

మనోమయుఁడయిన ఆత్మ సుఖము ననుభవించుచున్న విధానము చెప్పఁబడుచున్నది:—ఇదివఱకు చూడఁబడిన పుత్రమిత్రాదులనే స్వప్నమునందు తద్వాసనావాసితుఁడయి అపుత్రమిత్రాదివాసనలచేత తలంచఁబడిన పుత్రునిగను మిత్రునిగను అవిద్యచేత గాంచుచున్నాఁడు. ఇదివఱకు వినఁబడినవిషయముసే తద్వాసనచేత తిరిగి చూచుచున్నవానివలె తోఁచెడిని. ఆదేవిధముగా

ఆయా దేశదేశాంతరములందిదివఱకు అనుభవించిన విషయమునే మఱల అవిద్యచేత అనుభవించుచున్నట్లు తలంచును. అదేవిధముగా ఈజన్మమునం దిదివఱకు చూచినట్టియును, చూడనట్టియు—అనఁగా జన్మాంతరమునందు చూచినట్టియుం విషయములను అవిద్యచేత అనుభవించుచున్నట్లుగ భావించును. ఈజన్మమునందో జన్మాంతరమునందో చూచిన విషయమునందే వాసన యేర్పడునుగాని అత్యంతాదృష్టవిషయమునందు స్మృతి యెన్నఁడున్నూ కలుగఁజాలదుగదా. అట్లే ఈజన్మమునందు చూచినట్టియు, జన్మాంతరమునందు చూచినట్టియు, ఈజన్మమునందున్నూ జన్మాంతరమునందున్నూ మనస్సుచేత అనుభవించినట్టియును, సత్తున్నూ, అసత్తున్నూ—సత్తనఁగా పరమార్థభూతమగు జలాదికము, అసత్తనఁగా భ్రాంతిభూతమగు ఎండమావుల నీరు మున్నగునది. అదియిదియని వివక్షయేల? అన్నిఁటిని సర్వమనోవాసనోపాధిస్వరూపుఁడయి సర్వకరణాత్మకుఁడై మనస్సనుదేవుఁడు స్వప్నములను గాంచుచున్నాఁడు.

వివరణము:—ఈమంత్రముయొక్క భాష్యమునందు భాష్యకారులవారు కేవలమంత్రార్థవివరణముతో తృప్తినొందక సిద్ధాంతమునుగూర్చిన చర్చనుకూడ చాలవఱకు గావించియున్నారు. విస్తరభయమువలన అతిసంగ్రహముగ తద్భావమునుమాత్రము తెలుపుచున్నాము. మూలమునందు 'అత్రైష దేవః' అను వాక్యమునందుగల 'దేవ' పదమును 'దీవ్యతీతి' దేవః అనువ్యుత్పత్తితో గ్రహించి 'మనః' పరముగా ఆచార్యులవారు వ్యాఖ్యానమొనర్చియున్నారు. కొందఱు స్వప్నమునందు మనస్సుండదు, కేవలము క్షేత్రజ్ఞుఁడే యుండును కనుక, క్షేత్రజ్ఞపరము చెప్పవలయుననియు, లేనియెడల 'అత్రాయంపురుషః స్వయంజ్యోతిః' అని చెప్పుటకు వలనుపడదనియు, 'మనోజ్యోతిః' అనిచెప్పవలసివచ్చుననియు ఆక్షేపించిరి. స్వప్నమునందు మనస్సు లేదన్నంతమాత్ర మంగీకరించినయెడల "స్వయంజ్యోతిష్ట్వము" సార్థకము కాఁజాలదు. ఆస్వప్నమునందు "యఏషోఽంతర్హృదయ

ఆకాశః తస్మిన్నయం పురుషో మనోమయః" అను శ్రుతి ప్రమాణముచేత హృదయాకాశమునందున్నటుల శ్రుతి చెప్పుచున్నది కావున అప్పుడుకూడ 'స్వయంజ్యోతిష్ట్వమున'కు బాధఉన్నదని ప్రత్యాక్షేపము చేయఁబడఁగా నీవు చెప్పినవిధముగా స్వప్నమునందు హృదయాకాశావస్థానము చేత స్వయంజ్యోతిష్ట్వమునకు బాధయున్నను తదితరములన్నియు ఉపశాంతములయి యున్నవి కావున స్వయంజ్యోతిష్ట్వము అర్ధభాగము సిద్ధించుచున్నదనియు, సుషుప్తియందు ఆహృదయాకాశావస్థితియు నుండదు కావున శేషించిన అర్ధభాగము (ప్రతిబంధకము) కూడ పోవును కావున సంపూర్ణముగ సుషుప్తియందు 'స్వయంజ్యోతిష్ట్వము' సిద్ధించుననియు పూర్వపక్షి చేత సమాధానము చెప్పఁబడినది. కాని యీ సమాధానముకూడ అసంగతమని నిరాకరింపఁబడినది. ఏలయనఁగా ఆసుషుప్త్యవస్థయందుకూడ జీవునకు "పురీతతినాడీషు శేతే" అను శ్రుతి ప్రమాణానుసారము పురీతన్నాడీసంబంధమున్నటుల తెలియవచ్చుటచేత 'స్వయంజ్యోతిష్ట్వము' సిద్ధింపఁజాలదు. పురీతత్తనఁగా హృదయగోళమును పరివేష్టించియున్న నాడీకూటము. ఇటుల పూర్వపక్షులు చెప్పెడివాదమునందుగల అసంగతులను ప్రకటించి తరువాత సిద్ధాంతమును ప్రకటించిరి. ముందుగానే శ్రుత్యర్థమును ప్రకటింపఁగూడదా, నానావిధపక్షాన్తరశంకానిరాసాద్యుపన్యాసమేల? యని ఆశంక కలుగవచ్చును కాని ఇయ్యది కేవలము పాండిత్యాభిమానముగలవారికి శ్రుత్యర్థపరిజ్ఞాన మసంభవమని నిరూపించుటకయి నానావిధపక్ష నిరాకరణపూర్వకముగ చెప్పఁబడినది.

## ౪- ప్రశ్నము—౬-వ మంత్రము.

**మూ. స యదా తేజసా ఽభిభూతో భవతి,అత్రైష దేవ స్స్వప్నా న్న పశ్యత్యథ తదైతస్మిం చ్ఛరీర ఏతత్సుఖం భవతి.**

పద. సః యదా తేజసా అభిభూతః భవతి అత్ర ఏషః దేవః స్వప్నాన్ న పశ్యతి అథ తదా ఏతస్మిన్ శరీరే ఏతత్ సుఖం భవతి. ౬

టీక. సః=ఆమనోరూపదేవుఁడు, యదా=ఎప్పుడు, తేజసా = సూర్య తేజస్సుచేత, అభిభూతః=తిరస్కరింపఁబడినవాఁడు, భవతి=అగుచున్నాఁడో (అత్ర=అప్పుడు), ఏషదేవః=ఈమనోదేవుఁడు, స్వప్నాన్=స్వప్నములను, నపశ్యతి=చూచుటలేదు. అథ=పిమ్మట, తదా=ఆసమయమునందు, ఏతస్మిన్ శరీరే=ఈశరీరమునందు, ఏతత్ సుఖం = స్వరూపభూతమగుసుఖము, భవతి= అగుచున్నది.

తా. ఆమనోరూపుఁడగు దేవుఁ డేకాలమునందు నాడులయందున్నట్టి, పిత్తమను పేరుగల సూర్యతేజస్సుచేత ఆక్రమింపఁబడుచున్నాఁడో— అనఁగా తిరస్కరింపఁబడిన అనేక జన్మార్జితవాసనాద్వారములు గలవాఁడగుచున్నాఁడో అప్పుడు ఇంద్రియములతోడఁగలసి మనస్సుయొక్క కిరణములన్నియు అంతఃకరణమునందు ఉపసంహృతములగుచున్నవి. ఎప్పుడు మనస్సు కాష్ఠమునందగ్నివలె అవిశేషముగా జ్ఞానరూపముతో దేహమునందంతయు వ్యాపించియుండునో అప్పుడు నిద్రకలుగుచున్నది. అట్టి గాఢనిద్రావస్థయందు ఈమనోదేవుఁడు స్వప్నములను గాంచుటలేదు. ఏలయనఁగా నిద్రావస్థయందు దర్శనద్వారము తేజస్సుచేత నిరుద్ధమయియుండును. ఆనిద్రావస్థయందీశరీరమునందు బాధావిరహితమును, ప్రసన్నమును, శరీరవ్యాపకమును అగుసుఖము కలుగుచున్నది.

వివరణము:—మనోపాధి విశిష్టుఁడగు జీవుఁడు హృదయగతనాడులందు సంచరించుచు నానావిధజన్మలందు ఆర్జితములయిన వాసనలను గాంచును. దీనినే స్వప్నమని పలుకుదురు.

నిద్రయందు పిత్తమను పేరుగల సౌరతేజస్సుచేత హృదయస్థనాడీద్వారములు నిరుద్ధములయి యుండును కావున అట్టి గాఢనిద్రయందు స్వప్నములుకాని దుఃఖములుకాని కలుగఁజాలవు. సర్వదా ఆత్మానందానుభవ

రూపమగు సుఖమాత్రమే యుండుననిభావము. అనుభూతిప్రకాశయం దీమంత్రమున కిట్లే విద్యారణ్యులవారు వ్యాఖ్యాన మొనర్చియున్నారు:—

శ్లో. నాడీషు సంచరన్ జీవో నానాజన్మభిరార్జితాః
వాసనా వీక్షతే సోఽయం స్వప్న ఇత్యభిధీయతే. ౬౦

హృచ్ఛిద్రాణ్యావృతాని స్యుః సుప్తౌ పిత్తాఖ్యతేజసా,
చిత్తోపాధికజీవోఽపి పిత్తేనాత్రాభిభూయతే. ౬౧
దుఃఖవృత్త్యుదయశ్చిత్తే నాస్తిచ్ఛిద్రనిరోధతః,
ఆత్మానందః స్వప్రకాశః తదా జీవస్య తిష్ఠతి. ౬౨

అనుభూతిప్రకాశ — ౭-వ అధ్యాయము.

౪-వ ప్రశ్నము— ౭-వ మంత్రము.

అవ. ఈగాఢనిద్రావస్థయందు అవిద్యాకామకర్మనిబంధనములగు కార్యకరణములన్నియు శాంతములగుచున్నవి. అవిద్యాకారజనితములయినవి శాంతములయిన వగుచుండఁగా ఉపాధులచేత ఇదివఱకు భిన్నముగా తలంచఁబడుచున్నదియును, అద్వయమును, ఏకమును, మంగళకరమును, శాంతమును అగుబ్రహ్మమే శేషించును. ఇట్టి ఆత్మస్వరూపమును పృథివ్యాద్యవిద్యావికారములను వేఱుగాఁజూపించుచు ప్రదర్శించుటకయి దృష్టాంతముగనం బఱుచఁబడుచున్నది:—

మూ. స యథా సోమ్య వయాంసి వాసోవృక్షం సంప్రతిష్ఠంతే,
ఏవం హ వై తత్సర్వం పర ఆత్మని సంప్రతిష్ఠతే. ౭

పద. సః యథా సోమ్య వయాంసి వాసః వాసోవృక్షం సంప్రతిష్ఠంతే, ఏవం హ వా ఏతత్ సర్వం పరే ఆత్మని సంప్రతిష్ఠతే. ౭

టీక. సః=ఆదృష్టాంతము (చెప్పఁబడుచున్నది) సోమ్య=సౌమ్యుఁడ వగు ఓసౌర్యాయణీ! వయాంసి=పక్షులు, వాసోవృక్షం = నివసించుచున్న వృక్షమునుగూర్చి, యథా=ఏవిధముగా, సంప్రతిష్ఠంతే = చేరుచున్నవో, ఏవంహవై=ఈవిధముగానే, ఏతత్ సర్వం=ఈచెప్పఁబోవునదియంతయు, పరే ఆత్మని=అక్షరుఁడగు పరమాత్మయందు, సంప్రతిష్ఠతే-చేరుచున్నది.

తా. ప్రియదర్శనుఁడవగు ఓ సౌర్యాయణీ! ఒకదృష్టాంతమును చెప్పెద నాలకింపుము. పక్షులన్నియు తాముతాము నివసించియున్న నివాస వృక్షమును నేవిధముగా చేరుకొనునో ఆదేవిధముగా ముందు చెప్పఁబోవునది యంతయు అక్షరుఁడగు పరమాత్మయందే ఆశ్రయించియుండును.

౪-వ ప్రశ్నము—౮-వ మంత్రము.

అవ. ఆ సర్వమేమియో చెప్పఁబడుచున్నది:—

మూ. పృథివీచ పృథివీమాత్రా చాఽఽపశ్చాఽఽపోమాత్రా చ తేజశ్చ తేజోమాత్రాచ వాయుశ్చవాయుమాత్రా చాఽఽకాశ శ్చాఽఽకాశమాత్రాచ చక్షుశ్చ ద్రష్ట వ్యంచ శ్రోత్రంచ శ్రోతవ్యంచ ఘ్రాణంచ ఘ్రాతవ్యంచ రసశ్చ రసయితవ్యం చ త్వక్చ స్పర్శయితవ్యంచ వాక్చ వక్తవ్యం చ హస్తౌ చాదాతవ్యంచోపస్థ శ్చానందయి తవ్యంచ పాయుశ్చ విసర్జయితవ్యంచ పాదౌచ గంత వ్యంచ మనశ్చ మంతవ్యంచ బుద్ధిశ్చ బోద్ధవ్యం చా హంకారశ్చాహం కర్తవ్యంచ చిత్తంచ చేతయితవ్యం చ తేజశ్చ విద్యోతయితవ్యం చ ప్రాణశ్చ విధారయి తవ్యంచ — ౮

పద. పృథివీ చ పృథివీ మాత్రా చ ఆపః చ ఆపోమాత్రా చ తేజః చ తేజోమాత్రా చ వాయుః చ వాయుమాత్రా చ ఆకాశః చ ఆకాశ

మాత్రా చ చక్షుః చ ద్రష్టవ్యం చ శ్రోత్రం చ శ్రోతవ్యం చ ఘ్రాణం చ ఘ్రాతవ్యం చ రసః చ రసయితవ్యం చ త్వక్ చ స్పర్శయితవ్యం చ వాక్ చ కర్తవ్యం చ హస్తౌ చ ఆదాతవ్యం చ ఉపస్థః చ ఆనందయితవ్యం చ పాయుః చ విసర్జయితవ్యం చ పాదౌ చ గంతవ్యం చ మనః చ మంతవ్యం చ బుద్ధిః చ బోద్ధవ్యం చ అహంకారః చ అహంకర్తవ్యం చ చిత్తం చ చేతయితవ్యం చ తేజః చ విద్యోతయితవ్యం చ ప్రాణః చ విధారయితవ్యం చ. ౮

టీక. పృథివీచ=స్థూలరూపమయిన పృథివియున్నూ, పృథివీమాత్రాచ= (ఆపృథివికి కారణభూతమగు) గంధతన్మాత్రయున్నూ, ఆపః చ=స్థూలరూపములయిన ఉదకములున్నూ, ఆపోమాత్రాచ = (ఆజలములకు కారణభూతమగు) రసతన్మాత్రయున్నూ, తేజఃచ=స్థూలరూపమైన తేజస్సున్నూ, తేజోమాత్రాచ = (ఆ తేజస్సునకు కారణభూతమగు) రూపతన్మాత్రయున్నూ, వాయుః చ=వాయువున్నూ, వాయుమాత్రాచ = (ఆవాయువునకు కారణభూతమగు) స్పర్శతన్మాత్రయున్నూ, ఆకాశః చ=ఆకాశమున్నూ, ఆకాశమాత్రాచ=(ఆకాశమునకు కారణభూతమగు) శబ్దతన్మాత్రయున్నూ, (స్థూలసూక్ష్మభూతములు చెప్పఁబడినవి) చక్షుః చ=నేత్రేంద్రియమున్నూ, ద్రష్టవ్యంచ = ఆ నేత్రేంద్రియముచేత చూడఁదగినరూపమున్నూ, శ్రోత్రంచ = శ్రోత్రేంద్రియమున్నూ, శ్రోతవ్యంచ = శ్రోత్రేంద్రియముచేత వినఁదగిన శబ్దాదికమున్నూ, ఘ్రాణంచ=ఘ్రాణేంద్రియమున్నూ (ఘ్రాణ మనఁగా ముక్కు) ఘ్రాతవ్యంచ = ఆఘ్రాణేంద్రియముచేత తెలిసికొనఁదగిన గంధమున్నూ, రసఃచ=రసనేంద్రియమున్నూ, (రసము=నాలుక) రసయితవ్యంచ=రసనేంద్రియము చేత తెలిసికొనఁదగినరసమున్నూ, త్వక్ చ=త్వగింద్రియమున్నూ (త్వక్కు=చర్మము) స్పర్శయితవ్యంచ = ఆత్వగింద్రియముచేత తెలిసికొనఁదగినస్పర్శమున్నూ (పంచజ్ఞానేంద్రియములు చెప్పఁబడినవి)వాక్చ= వాగింద్రియమున్నూ, వక్తవ్యంచ=ఆవాగింద్రియముచేత చెప్పఁదగినవాక్కు

న్నూ, హస్తౌచ=చేతులున్నూ, ఆదాతవ్యంచ=ఆహస్తేంద్రియములచేత తీసి కొనఁదగిన ఆదానమున్నూ, ఉపస్థశ్చ=ఉపస్థేంద్రియమున్నూ, ఆనందయితవ్యంచ=ఆజననేంద్రియసాధ్యమగు ఆనందమున్నూ, పాయుశ్చ = పాయ్వింద్రియమున్నూ (పాయువనఁగా మలమును విసర్జించు ఇంద్రియము) విసర్జయితవ్యంచ = పాయ్వింద్రియసాధ్యమగు మలవిసర్జనకృత్యమున్నూ, పాదౌచ=పాదములున్నూ, గంతవ్యంచ=పాదేంద్రియసాధ్యమగు గమనాగమనమున్నూ, మనశ్చ=మనస్సున్నూ, మంతవ్యంచ=మనస్సాధ్యమయిన తలంపున్నూ, బుద్ధిశ్చ=నిశ్చయరూపమగు బుద్ధియున్నూ, బోద్ధవ్యంచ=బుద్ధిసాధ్యమగు జ్ఞానమున్నూ, అహంకారశ్చ=అహంకారమున్నూ, అహంకర్తవ్యంచ= అహంకారసాధ్యమయిన (—అనఁగా నేను నాసంబంధమయినది అనియెడి యభిమానలక్షణమగునది) అభిమానమున్నూ, చిత్తంచ=చేతనముగల అంతఃకరణమున్నూ, చేతయితవ్యంచ = ఆయంతఃకరణ సాధ్యమగు చేతనమున్నూ, తేజశ్చ=తేజస్సున్నూ, విద్యోతయితవ్యంచ = ప్రకాశింపఁజేయఁదగినది యున్నూ, ప్రాణశ్చ=ప్రాణమున్నూ, విధారయితవ్యంచ=ప్రాణసాధ్యమయిన దేహధారణమున్నూ, (అంతయు ఆపరమాత్మయందే ప్రతిష్ఠితమగుచున్నది.)

తా. (వెనుకటిమంత్రమునందు 'కస్మిన్నుసర్వేసంప్రతిష్ఠితాః?'యని సౌర్యాయణియడిగిన ప్రశ్నమునకు సమాధానముగ పిప్పలాదమహర్షి 'ఏతత్సర్వం పరే ఆత్మని సంప్రతిష్ఠతే'యని సమాధానమొసంగెను. 'ఏతత్సర్వం' అని చెప్పినప్పుడు అసర్వమేమి? యని ప్రశ్నముకలుగును కావున తద్వివరమీమంత్రమునందు స్పష్టీకరింపఁబడుచున్నది:—) పృథివీ:—అనఁగా పంచగుణాత్మకమగు స్థూలమయిన భూతమని గ్రహించవలయును. పృథివీమాత్రయున్నూ—అనఁగా ఆపృథివికి కారణమగు గంధతన్మాత్రయున్నూ, అట్లే జలములున్నూ, ఆజలమునకు కారణమగు ఆపోమాత్రయున్నూ— అనఁగా రసతన్మాత్రయున్నూ, తేజస్సున్నూ, తేజోమాత్రయున్నూ—

అనఁగా తేజఃకారణమగు రూపతన్మాత్రయున్నూ, వాయువున్నూ, వాయు తన్మాత్రయున్నూ—అనఁగా ఆవాయువునకు కారణమగు స్పర్శతన్మాత్ర యున్నూ, ఆకాశమున్నూ, ఆకాశతన్మాత్రయున్నూ—అనఁగా ఆకాశము నకు కారణమగు శబ్దతన్మాత్రయున్నూ, ఇందువలన స్థూలములును సూక్ష్మము లును అను పంచభూతములు చెప్పఁబడినవి. అట్లే నేత్రేంద్రియమున్నూ, ఆనేత్రేంద్రియముచేత గ్రహింపఁదగినరూపమున్నూ, శ్రోత్రేంద్రియమున్నూ ఆశ్రోత్రేంద్రియముచేత గ్రహింపఁదగినశబ్దమున్నూ, ఘ్రాణేంద్రియమున్నూ, ఆఘ్రాణేంద్రియముచేత గ్రహింపఁదగిన గంధమున్నూ, (ఘ్రాణమనఁగా ముక్కు) రసనేంద్రియమున్నూ, ఆరసనేంద్రియముచేత గ్రహింపఁదగిన రసమున్నూ (రసమనఁగా నాలుక) త్వగింద్రియమున్నూ, ఆత్వగింద్రియము చేత గ్రహింపఁదగిన స్పర్శమున్నూ, (ఈఅయిదు పంచవిధజ్ఞానేంద్రియ కృత్యములు) వాగింద్రియమున్నూ, వాగింద్రియముచేత పలుకఁదగినవాక్కు న్నూ, హస్తములున్నూ, ఆహస్తముల—(చేతుల) చేత గ్రహింపఁదగిన ఆ దానమున్నూ, జననేంద్రియమున్నూ, ఆజననేంద్రియముచేత గ్రహింపఁ దగిన ఆనందమున్నూ, పాయ్వింద్రియమున్నూ, ఆపాయ్వింద్రియముచేత నిర్వర్తింపఁదగిన మలాదివిసర్జనమున్నూ, పాదములున్నూ, ఆపాదములచేత చేయఁదగిన గమనాగమనములున్నూ, (ఈఅయిదు కర్మేంద్రియవిషయ ములు) దీనివలన బుద్ధీంద్రియములున్నూ తద్విషయములున్నూ, కర్మేంద్రి యములున్నూ తద్విషయములున్నూ చెప్పఁబడినవని యెఱుంగునది) సంక ల్పాత్మకమగు మనస్సున్నూ, తద్విషయమగు మంతవ్యమున్నూ, నిశ్చయా త్మకమగు బుద్ధియున్నూ, తద్విషయమగు జ్ఞానమున్నూ, అభిమానలక్షణ మగు అంతఃకరణము అహంకారమనంబడును. కావున అట్టి యహంకార మున్నూ, తద్విషయమగు నేను నాదియను అభిమానమున్నూ, చేతనముగల అంతఃకరణము చిత్తమనంబడును కావున అట్టి చిత్తమున్నూ, అట్టి యంతః కరణసాధ్యమగు చేతయితవ్యమున్నూ, తేజస్సున్నూ, దానియొక్కవిషయ

మగు ప్రకాశాత్మకమగు జ్ఞానశక్తియున్నూ, సూత్రాత్మకమగు ప్రాణమున్నూ, ఆప్రాణముచేత సాధ్యమయిన దేహధారణాదిక్రియాజాతమున్నూ ఇదియంతయుం ఆపరమాత్మయందే ప్రతిష్ఠితమయి యుండునని భావము.

వివరణము:—మూలమునందు పంచభూతములందు 'తేజః' శబ్దము ఒకపర్యాయమువచ్చినది, మఱల అంతమునందు 'తేజశ్చవిద్యోతయితవ్యంచ' అని తేజశ్శబ్దము చెప్పఁబడినది. రెండవదియగు తేజశ్శబ్దమునకు అర్థము "త్వగింద్రియ వ్యతిరేకేణ ప్రకాశవిశిష్టా యా త్వక్ తయా నిర్భాస్యో విషయః" అని భాష్యమునందు వ్యాఖ్యాతమైనది. "తేజః జ్ఞానశక్తిసామాన్యం, అంతఃకరణచతుష్టయానుగతం; విద్యోతయితవ్యం అంతఃకరణ చతుష్టయ సామాన్యస్యైవ సామాన్యం విషయభూతం" అని శంకరానందదీపికయందు వ్యాఖ్యాతమైనది. అనఁగా అంతఃకరణచతుష్టయమునందు సామాన్యముగా ఉండునట్టి జ్ఞానశక్తియే ఇట తేజశ్శబ్దముచేత తెలుపఁబడినది. ఇచట మంత్రమునందు చెప్పఁబడినవి మొత్తము ౪౨ అని గ్రహించవలయును. "ద్వాచత్వారింశచ్ఛతారా స్తావద్భిః పాదైః పర ఆత్మని సంప్రతిష్ఠంత ఇతి వాక్యార్థః." అని శంకరానందదీపికయందు వివరింపఁబడియున్నది. ఈవిషయమే అనుభూతిప్రకాశికయం దిట్లు గలదు:—

శ్లో. తన్మాత్రాణిచ భూతాని జ్ఞానకర్మేంద్రియాణ్యపి,
అంతఃకరణభేదాశ్చ శక్తీ జ్ఞానక్రియాత్మకే. ౬౪
ఏతేషాం విషయా స్సర్వే ద్రష్టృశ్రోత్రాదినామకాః,
జీవోఽంతఃకరణస్థోఽపి జగత్సర్వ మిదం భవేత్. ౬౫

అనుభూతిప్రకాశము. ౭-వ అధ్యాయము.

౪-వ ప్రశ్నము—౯-వ మంత్రము.

అవ. ఏయాత్మరూపము జలములందు సూర్యబింబము ప్రతిబింబిత మయినటుల దేహమునందు కర్తృత్వభోక్తృత్వములతో ప్రవేశించియున్న దో తద్విషయము చెప్పఁబడుచున్నది:—

మూ. ఏష హి ద్రష్టా స్ప్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మంతా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః, స పరే ఽక్షర ఆత్మని సంప్రతిష్ఠతే. ౯

పద. ఏషః హి ద్రష్టా స్ప్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మంతా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః సః పరే అక్షరే ఆత్మని సంప్రతిష్ఠతే. ౯

టీక. ఏషఃహి=ఉపాధిసహితుఁడగు నీజీవాత్మయే, ద్రష్టా=చూచు చున్నవాఁడును, స్ప్రష్టా = స్పృశించుచున్నవాఁడును, శ్రోతా=వినుచున్న వాఁడును, ఘ్రాతా=వాసనచూచుచున్నవాఁడును, రసయితా=ఆస్వాదించు చున్నవాఁడును, మంతా = తలంచుచున్నవాఁడును, బోద్ధా = తెలిసికొను చున్నవాఁడును, కర్తా=కర్తయును, విజ్ఞానాత్మా=విజ్ఞానస్వరూపుఁడును అగు, పురుషః=పురుషుఁడు; సః=ఆపురుషుఁడు, అక్షరే=నాశరహితుఁడగు, పరే ఆత్మని = పరమాత్మయందు, సంప్రతిష్ఠతే = చేరుచున్నాఁడు.

తా. దర్శన, స్పర్శన, శ్రవణ, ఆఘ్రాణ, రసన, మనన జ్ఞానముల నొనర్చుచు వీనికన్నిఁటికి కర్తయై దేహేంద్రియాదికములను తెలిసికొనుటయే స్వభావముగాఁగల విజ్ఞానాత్మకుఁడు—అనఁగా జీవుఁడు కార్యకరణసంఘాత రూపమయిన—దేహేంద్రియాదికమునందు పరిపూర్ణుఁడయి యున్నవాఁడు కావున పురుషుఁ డనంబడుచున్నాఁడు. జలప్రతిబింబితులగు సూర్యాదుల ప్రతిబింబము జలాద్యాధారము శోషించిపోయినప్పుడు సూర్యాద్యధి ష్ఠానమును చేరినటుల నీజీవుఁడు నాశరహితుఁడగు పరమాత్మయందే చేరును.

వివరణము:—'విజ్ఞానాత్మా' అనుపదమునందుగల విజ్ఞానశబ్దమునకు వ్యుత్పత్తి ద్వివిధముగ గలదు.

౧. విజ్ఞాయతే అనేనేతి విజ్ఞానం, బుద్ధ్యాది కరణభూతం.

అర్థము. దేనియొక్క సాహాయ్యముచేత విషయము నెఱింగెదరో అట్టి బుద్ధిమున్నగు సాధనము విజ్ఞాన మనంబడును.

౨. విజానాతీతి విజ్ఞానం కర్తృకారకరూపం.

అర్థ. తెలిసికొనునది విజ్ఞాన మనంబడును.

విజ్ఞానం తదాత్మా తత్స్వభావః—విజ్ఞాతృస్వభావః.

అర్థ. తెలిసికొనుటయే స్వభావముగాఁ గలవాఁడు విజ్ఞానాత్మ.

## ౪-వ ప్రశ్నము—౧౦-వ మంత్రము.

అవ.—జీవాత్మయుం బరమాత్మయు నొక్కఁడే యను విషయము నెఱింగినవానికి కలిగెడి ఫలము చెప్పఁబడుచున్నది.—

మూ. పర మేవాక్షరం ప్రతిపద్యతే స యో హ వై తదచ్ఛాయ మశరీర మలోహితం శుభ్ర మక్షరం వేదయతే యస్తు సోమ్య స సర్వజ్ఞ స్సర్వోభవతి తదేష శ్లోకః.౧౦

పద. పరం ఏవ అక్షరం ప్రతిపద్యతే సః యః హ వా ఏతత్ అచ్ఛాయం అశరీరం అలోహితం, శుభ్రం అక్షరం వేదయతే యః తు సోమ్య సః సర్వజ్ఞః సర్వః భవతి తత్ ఏషః శ్లోకః.

టీ. యఃహవై=ఎవ్వఁడు, అచ్ఛాయం=తమోవిరహితుఁడును, అశరీరం=నామరూపాదిసర్వోపాధిశరీరవర్జితుఁడును, అలోహితం=లోహితాదిసర్వగుణరహితుఁడును, (కావుననే) శుభ్రం=పరిశుద్ధుఁడును, అక్షరం=సర్వవిశేషణరహితుఁడగుటచేత అక్షరశబ్దవాచ్యుఁడునుఅగు పరమాత్మను, వేదయతే=తెలిసి

కొనుచున్నాఁడో, సః=వాఁడు, సోమ్య! = శుభదర్శనుఁడవగు ఓసౌర్యాయణీ! సర్వజ్ఞః భవతి = సర్వజ్ఞుఁడగుచున్నాఁడు, సర్వఃభవతి = సర్వస్వరూపుఁడగుచున్నాఁడు, తత్ = ఆవిషయమునుగూర్చి, ఏషశ్లోకః=ఈ చెప్పఁబోవు శ్లోకము, భవతి=అగుచున్నది.

౪-వ ప్రశ్నము—౧౦-వ మంత్రము.

మూ. విజ్ఞానాత్మా సహా దేవై శ్చ సర్వైః
ప్రాణా భూతాని సంప్రతిష్ఠంతి యత్ర,
తదక్షరం వేదయతే యస్తు సోమ్య
స సర్వజ్ఞ స్సర్వ మేవావివేశ, ఇతి. ౧౦

ఇత్యథర్వవేదీయ ప్రశ్నోపనిషది చతుర్థప్రశ్న స్సమాప్తః.

పద. విజ్ఞానాత్మా సహా దేవైః చ సర్వైః ప్రాణాః భూతాని సంప్రతిష్ఠంతి యత్ర, తత్ అక్షరం వేదయతే యః తు సోమ్య సః సర్వజ్ఞః సర్వం ఏవ ఆవివేశ ఇతి. ౧౦

టీ. విజ్ఞానాత్మా=విజ్ఞానాత్మయు (జీవుఁడు) న్నూ, సర్వైః=సమస్తమయిన, దేవైశ్చ=దేవతలతోఁడ, ప్రాణాః = చక్షురాదీంద్రియములున్నూ, భూతాని=పృథివ్యాదిపంచమహాభూతములున్నూ, యత్ర=ఏపరమాత్మయందు, సంప్రతిష్ఠంతి=ప్రవేశించుచున్నారో, తత్=అట్టి, అక్షరం = నాశములేని ఆత్మను, యః తు=ఎవ్వఁడు, వేదయతే=తెలిసికొనుచున్నాఁడో, సః=వాఁడు, సోమ్య=సౌమ్యదర్శనుఁడవగు ఓసౌర్యాయణీ! సర్వజ్ఞః=సర్వజ్ఞుఁడు, (వాఁడు) సర్వం=సర్వమును, ఆవివేశ = ప్రవేశించుచున్నాఁడు. ఇతి=ఇట్లని శ్లోకాభిప్రాయము.

తా. వెనుకటిమంత్రమునందు చెప్పఁబడిన విజ్ఞానాత్మయు, అగ్న్యాద్యధిష్ఠానదేవతాసహితములగు చక్షురాదిజ్ఞానకర్మేంద్రియములున్ను పంచమహాభూతములును అక్షరుఁడు—నాశరహితుఁడగు పరమాత్మయందు లీనమగుచున్నారో. అట్టి అక్షరస్వరూపు నెఱింగినవాఁడే సర్వజ్ఞుఁ డనంబఱఁగును. అతఁడు సర్వమును పొందుచున్నాఁడు. అనఁగా అతఁడు సర్వవ్యాపియగు పరమాత్మస్వరూపుఁ డగుచున్నాఁడని భావము.

☞ ఈప్రశ్నమునకు సంబంధించిన వివరణము అనుభూతిప్రకాశము ౭-డవ అధ్యాయమునందున్ను; ఆత్మపురాణము ౧౭-వ అధ్యాయమునందున్ను ఉన్నదని యెఱుంగవలయును.

ప్రశ్నోపనిషత్తునందు చతుర్థప్రశ్నము సమాప్తము.

శ్రీ గురుభ్యో నమః హరిః ఓమ్.

# ప్రశ్నోపనిషత్తు

## (అథర్వవేదాంతర్గతము)

## ఆంధ్రటీకాతాత్పర్య వివరణసమన్వితము.

### పంచమ ప్రశ్నము.

---

పంచమప్రశ్నము—౧-వ మంత్రము.

**మూ.** అథ హైనం శైబ్య స్సత్యకామః పప్రచ్ఛ స యో హ వై తద్భగవ న్మనుష్యేషు ప్రాయణాన్త మోంకార మభిధ్యాయీత, కతమం వావ స తేన లోకం జయతీతి తస్మై స హోవాచ. ౧

పద. అథ హ ఏనం శైబ్యః సత్యకామః పప్రచ్ఛ సః యః హ వై తత్ భగవన్ మనుష్యేషు ప్రాయణాన్తం ఓంకారం అభిధ్యాయీత కతమం వావ సః తేన లోకం జయతి ఇతి తస్మై సః హ ఉవాచ. ౧

టీ. అథహ=ఇప్పుడు, శైబ్యః=శిబియనుమహర్షి యొక్క పుత్రుఁడగు, సత్యకామః=సత్యకాముఁడు, "భగవన్ = ఓమహాత్మా! మనుష్యేషు=మను

ష్యులయందు, సః యః హ=అప్రసిద్ధుఁడగు ఎవ్వఁడు, ప్రాయణాంతం = తాను జీవించియున్నంతకాలము, ఓంకారం = ఓంకారమును, అభిధ్యాయీత వై=ధ్యానముచేయునో, సః=వాఁడు, తేన=ఆధ్యానముచేత, కతమంవావ లోకం=ఏలోకమును, జయతి=జయించుచున్నాఁడు" ఇతి= అని, ఏనం=ఈ పిప్పలాదమహర్షి నిగూర్చి, ప్రపచ్ఛ = అడిగెను. తస్మై=ఈవిధముగా తన్ను ప్రశ్న మొనర్చిన ఆసత్యకాముని కొఱకు, సః = ఆపిప్పలాదుఁడు, ఉవాచ హ=సమాధానమును చెప్పెను.

తా. ఓంకారము పరబ్రహ్మప్రాప్తికిని అపరబ్రహ్మప్రాప్తికిని సాధనభూతము కావున అట్టి ఓంకారోపాసనమును విధించుతలంపుతో ఈ ప్రశ్నము ప్రారంభింపఁబడినది:—శిబిమహర్షి పుత్త్రుఁడగు సత్యకాముఁడు పిప్పలాదమహర్షిని ఇట్లని అడుగుచున్నాఁడు:— ఓమహాత్మా! మనుష్యులలో ఎవ్వఁడేని ఓంకారమే పరబ్రహ్మమని భావించి ఎల్లప్పుడు దానినే యావజ్జీవము ధ్యానించుచుండునో అట్టివాఁడు జ్ఞానముచేతను కర్మలచేతను పొందఁదగినలోకము లేవిగలవో వానియందేలోకమును పొందును?అని యడిగెను. అందులకు పిప్పలాదుఁ డిట్లని సమాధానమును చెప్పుచున్నాఁడు. ఇచట అభిధ్యానమనఁగా తన ఇంద్రియములను బాహ్యవిషయములందు చొరనీయక స్వస్థచిత్తుఁడయి ఓంకారమునందు భక్తిపూర్వకముగ ఆవేశింపఁబడిన బ్రహ్మభావము గలవాఁడయి ఇతరచింతలచేత కలుషితముగాని చిత్తముగలవాఁడయి గాలిలేని చోటనుండు దీపమువలె నిశ్చలుఁ డయియుండుట. సత్య, బ్రహ్మచర్య,అహింస,అపరిగ్రహ,త్యాగ,సన్యాస, శౌచ,సంతోష,అమాయావిత్వాదికములు మున్నగు అనేక విధములగు యమనియమాదిగుణములను యావజ్జీవముగా వ్రతముగా నాచరించుచుండువాఁడు జ్ఞానముచేతను కర్మాచరణముచేతను పొందఁదగినలోకము లేవిగలవో వానిలో నేలోకమును పొందునని ప్రశ్నార్థము.

ణము —ఇదివఱకు నాల్గవప్రశ్నమునందు ఉత్తమాధికారియగు ...యు బ్రహ్మమును బొందునట్టివిషయము స్పష్టముగ నిరూపింపఁబడెను. ఈ ౫-వ ప్రశ్నమునందు మందవైరాగ్యము గలిగి ఓంకారమునే ఆత్మనుగా ధ్యానించునట్టి మధ్యమాధికారి మూలగ్రంథమునందు 'ప్రణవో ధను శ్శరో హ్యాత్మా' ముండక. ౨-౨-౪ మంత్రసూచితమగు ప్రణవోపాసనానుసారము బ్రహ్మలోకమునుపొంది పిదప క్రమముగా పరబ్రహ్మమును బొందునట్టి రీతి ఈ ఐదవప్రశ్నమునందు వివరింపఁబడుచున్నది.

"అభిధ్యాయీత" అను పదమునకు భాష్యకారులవారు "ఆత్మప్రత్యయసంతానావిచ్ఛేదో భిన్నజాతీయ ప్రత్యయాన్తరాఖిలీకృతో నిర్వాతస్థ దీపశిఖాసమోఽభిధ్యానశబ్దార్థః, సత్యబ్రహ్మచర్యా హింసాపరిగ్రహత్యాగసన్న్యాస శౌచసంతోషామాయావిత్వాద్యనేక యమనియమానుగృహీతః స ఏవం యావజ్జీవవ్రతధారణః" అని వివరించియున్నారు కావున ప్రత్యాహారధారణ యమ నియమాదులు సూచితములు. ఓంకారధ్యానము సైతము ధ్యానమాత్రమే కావున దహరోపాసనాదికమువలె అపరబ్రహ్మప్రాప్తికిమాత్రమే సాధనమా? లేక పరబ్రహ్మప్రాప్తికిన్ని సాధనభూతమగునా? యని పృచ్ఛకుఁడగు సత్యకాముని యభిప్రాయము.

౫-వ ప్రశ్నము—౨-వ మంత్రము.

మూ. ఏతద్వై సత్యకామ పరం చాపరం చ బ్రహ్మ యదోంకారః, తస్మాద్విద్వానేతేనైవాయతనేనైకతర మన్వేతి.

పద. ఏతత్ వై సత్యకామ పరం చ అపరం చ బ్రహ్మ యత్ ఓంకారః, తస్మాత్ విద్వాన్ ఏతేన ఏవ ఆయతనేన ఏకతరం అన్వేతి.

టీ. సత్యకామ=ఓసత్యకాముఁడా! పరంచ=సత్యమును అక్షరమును, పురుషాఖ్యమును అగు, యత్, ఏ, ఏతత్=ఈ, బ్రహ్మ=బ్రహ్మముగలదో,

అపరంచ = ప్రాణాఖ్యమును ప్రథమజమును అగు అపరబ్రహ్మము గలదో, అదియు, ఓంకారః=ఓంకారమే, తస్మాత్=అందువలన, విద్వాన్=పరబ్రహ్మము అపరబ్రహ్మము ఓంకారమే యని తెలిసికొనిన విద్వాంసుఁడు, ఆయతనేన=విస్తారమగు, ఏతేన ఏవ=ఈయోంకారాభిధ్యానముచేతనే, ఏకతరం= ఒక్కటియగు పరబ్రహ్మమునో లేక అపరబ్రహ్మమునో, అన్వేతి = పొందుచున్నాఁడు.

తా. ఓసత్యకాముఁడా! ఈయోంకారమే పరబ్రహ్మము అపరబ్రహ్మము అగుచున్నది. పరబ్రహ్మమనఁగా సత్యము, అక్షరము, పురుషాఖ్యము. అపరబ్రహ్మమనఁగా సగుణబ్రహ్మము, ప్రాణమనుపేరుగలది. (హిరణ్యగర్భుఁడనియు చెప్పెదరు. సృష్ట్యారంభమున ఉత్పన్నుఁడయినవాఁడగుటచేత ప్రథమజుఁడనియు చెప్పఁబడును.

పరబ్రహ్మము సర్వధర్మవిశేషవిహీనమగుటచేత శబ్దప్రమాణముచేతను అనుమానాదిప్రమాణములచేతను బోధించుట కశక్యము.

అతీంద్రియమయినదికావున విష్ణ్వాదిప్రతిమాస్థానీయమగు ఓంకారమునందు భక్తిపూర్వకముగ బ్రహ్మభావమునుపొంది ధ్యానించువారలకు మాత్రము ఆబ్రహ్మము ప్రాప్యమగుచున్నదని శాస్త్రప్రమాణమువలన తెలియవచ్చుచున్నది.

అదేవిధముగ అపరబ్రహ్మము పొందఁబడుచున్నది.

కావున ఓంకారమే అపరబ్రహ్మము పరబ్రహ్మము అనుట యుక్తమగుచున్నది. ఓంకారమే పరబ్రహ్మము, సగుణబ్రహ్మము అని ఎఱింగిన విద్వాంసుఁడు ఆత్మప్రాప్తికి సాధనభూతమగు ఈయోంకారాభిధ్యానముచేత పరబ్రహ్మమునుగాని సగుణబ్రహ్మమునుగాని తప్పక పొందును. శ్రుతిప్రమాణమువలన ఈయోంకారము బ్రహ్మమునకును మిక్కిలి సమీపమునందు ఆలంబనమని తెలియవచ్చుచున్నది.

వివరణము:—సత్యకామునఁ డడిగిన ప్రశ్నమునకు పిప్పలాదమహర్షి సంగ్రహముగ నిట సమాధానము నొసంగియున్నాఁడు. ఓంకారము పరబ్రహ్మమునకు సగుణబ్రహ్మమునకు శ్రేష్ఠమును అంతరంగమును అగు ఆలంబనమనియు, సగుణబ్రహ్మమునకు ఆలంబనమని భావించి తదనుసారము ధ్యానమొనర్చిన సగుణబ్రహ్మమును పొందుననియు, పరబ్రహ్మమునకు ఆలంబనమని భావించి తదనుసారము ధ్యానమొనర్చిన పరబ్రహ్మప్రాప్తికి సాధనభూతమగుననియు చెప్పఁబడినది.

3-వ ప్రశ్నము—3-వ మంత్రము.

మూ॥ సయ ద్యేకమాత్ర మభిధ్యాయీత స తేనైవ సంవేదిత
స్తూర్ణ మేవ జగత్యా మభిసంపద్యతే, తమృచో మను
ష్యలోక ముపనయంతే స తత్ర తపసా బ్రహ్మచర్యేణ
శ్రద్ధయా సంపన్నో మహిమాన మనుభవతి. 3

పద. సః యది ఏకమాత్రం అభిధ్యాయీత సః తేన ఏవ సంవేదితః తూర్ణం ఏవ జగత్యాం అభిసంపద్యతే తం ఋచః మనుష్యలోకం ఉపనయంతే సః తత్ర తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా సంపన్నః మహిమానం అనుభవతి. 3

టీ. సః=ఆఓంకారాభిధ్యానశీలుఁడు, ఏకమాత్రం = (ఓంకారముయొక్క సకలమాత్రల నెఱుంగక కేవలము ఒకమాత్రనే ఎఱింగియున్నవాఁడగుటచేత) ఒక్కమాత్రనే, అభిధ్యాయీత=ధ్యానించునో, సః=వాఁడు, తేన ఏవ=ఆఏకమాత్రగల ఓంకారముయొక్క ఉపాసనముచేతనే, సంవేదితః=బోధింపఁబడినవాఁడయి, తూర్ణంఏవ=శీఘ్రముగా, జగత్యాం=భూమియందు, అభిసంపద్యతే=సంపన్నుఁడగుచున్నాఁడు. తం=అట్టి ఏకమాత్రగల ఓంకారము నుపాసించువానిని, ఋచః = ఋగభిమానిదేవతలు, మనుష్య

లోకం = మనుష్యజన్మమును, ఉపనయంతే=పొందించుచున్నవి. సః=అతఁడు, తత్ర=ఆజన్మమునందు, తపసా=తపస్సుచేతను, బ్రహ్మచర్యేణ=బ్రహ్మచర్యముచేతను, శ్రద్ధయా = శ్రద్ధచేతను, సంపన్నః=కూడుకొనినవాఁడై, మహిమానం = సంపదలను, అనుభవతి=పొందుచున్నాఁడు.

తా. (వెనుకటి మంత్రభాష్యమునందు ఓంకారమే బ్రహ్మమునకు శ్రేష్ఠతమమగు ఆలంబనమని చెప్పినవిషయ మిట సాధింపఁబడుచున్నది:—) ఓంకారమును ధ్యానించువాఁడు ఓంకారముయొక్క సకలమాత్రావిభాగాదికము నెఱుఁగక ఏకదేశమును మాత్రమే ఎఱింగినవాఁడయి ఆఏకదేశమునే ధ్యానించుచున్నను ఆధ్యానప్రభావమువలన శ్రేష్ఠగతినే పొందునుగాని సకలమాత్రల నెఱుంగలేదని కర్మయోగభ్రష్టుఁడయి దుర్గతిని పొందఁడు. ఇఁక నేమనగా ఓంకారముయొక్క ఏకమాత్రావిభాగమునే ఎఱింగి దానినే ఎల్లప్పుడు ధ్యానించుచుండినయెడల ఆయోంకారధ్యానముచేత వానిని ఋగభిమానిదేవతలు మనుష్యలోకమునందు మఱల మనుష్యునిగానే పుట్టునటుల అనుగ్రహించును. పిదపవాఁడు ఆ మనుష్యజన్మమునందు బ్రాహ్మణశ్రేష్ఠుఁడయి జన్మించి తపస్సు బ్రహ్మచర్యము శ్రద్ధ ఇవిగలవాఁడయి గొప్పయైశ్వర్యము ననుభవించును. లోకమునందు జన్మించుట యనినతోడనే పశుపక్ష్యాదిజన్మము లనేకములు కలవు. కావున అట్టి జన్మములందు పుట్టకుండునటులను మనుష్యజన్మమునందే పుట్టునటులను ఋగభిమానిదేవత యనుగ్రహించును. యోగభ్రష్టుఁడగువాఁడు శ్రద్ధావిహీనుఁడుగను, యథేష్టాచరణశీలుఁడును ఎన్నటికిని కాజాలఁడు. దుర్గతినిన్నీ పొందఁడు అని భావము.

వివరణము:— ఓంకారముయొక్క ప్రథమమాత్ర అకారము. ఇది ఋగ్వేదాత్మకము. ఇందులకు ప్రమాణము, పృథివ్యకార స్స ఋగ్వేదః.

యోగభ్రష్టుఁడనఁగా తెలిసికొనవలసినదానియందు కొంత తెలిసికొని కొంత తెలిసికొననివాఁడు. భగవద్గీతయందుగల "నహికల్యాణకృత్కశ్చి

ర్దుర్గతిం తాత గచ్ఛతి,శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే" అనుస్మృతివాక్యమునకు ఈశ్రుతివాక్యమే మూలముగా నుండ నోపును.

౫-వ ప్రశ్నము—౪-వ మంత్రము.

**మూ. అథ యది ద్విమాత్రేణ మనసి సంపద్యతే సోఽన్తరిక్షం యజుర్భి రున్నీయతే సోమలోకం, స సోమలోకే విభూతి మనుభూయ పునరావర్తతే. ౪**

పద. అథ యది ద్విమాత్రేణ మనసి సంపద్యతే సః అన్తరిక్షం యజుర్భిః ఉన్నీయతే సోమలోకం సః సోమలోకే విభూతిం అనుభూయ పునః ఆవర్తతే. ౪

టీ. అథ=తరువాత, ద్విమాత్రేణ=ద్వితీయమాత్రయగు ఉకారమును, మనసి=మనస్సునందు, సంపద్యతేయది = ఏకాగ్రభావముకలిగి ధ్యానించిన యెడల, సః=వాఁడు, యజుర్భిః=యజురభిమానిదేవతలచేత, సోమలోకం = సోమలోకమగు, అంతరిక్షం = అంతరిక్షలోకమును, ఉన్నీయతే=పొందింపఁబడుచున్నాఁడు, (యజురభిమానిదేవతలు వానికి సోమలోకమును కలుగఁజేయుచున్నవి ) సః=అద్వితీయమాత్రాభిధ్యాత, తత్ర=ఆసోమలోకమునందు, విభూతిం=ఐశ్వర్యమును, అనుభూయ=అనుభవించి, పునః=మఱల, ఆవర్తతే=మనుష్యలోకమునుగూర్చి వచ్చుచున్నాఁడు.

తా. ఓంకారముయొక్క రెండవమాత్రయగు ఉకారమునుమాత్రమే ఎఱింగి అట్టి ఉకారమును సోమదేవతాకమును, యజుర్మయమును, స్వప్నాత్మకమును అగు మనస్సునందే ఏకాగ్రతగా ఆత్మభావము నెవ్వఁడు పొందునో అట్టివాఁడు మరణించినపిదప ద్వితీయమాత్రారూపులగు యజురభిమానిదేవతలచేత అంతరిక్షలోకమును పొందింపఁబడును. (పిదప) ఆ

యజూరభిమానిదేవతలు వానికి సౌమ్యమయినజన్మమును కలుగఁజేయును. పిదప వాఁడా చంద్రలోకమునందుండు భోగముల ననుభవించి మఱల మనుష్యలోకమునకు వచ్చును.

వివరణము:—మూలమునందు "ద్విమాత్రేణ" అనిమాత్రమే చెప్పఁబడియున్నను పూర్వోత్తరసందర్భము ననుసరించి "ద్వితీయమాత్రయగు ఉకారమును" అని అర్థము గ్రహించుట న్యాయ్యమయియుండుటచేత అట్లే చెప్పఁబడినది. ద్వితీయావిభక్తి చెప్పఁబడవలసినచోట తృతీయావిభక్తిని చెప్పుట ఛాందసము.

కొందఱు "ద్విమాత్రేణ" అనుపదమునకు రెండవమాత్రయను అర్థమును గ్రహింపక అకార ఉకారరూపమాత్రాద్వయమని గ్రహించి అకారమునందు విశ్వాభిన్నుఁడగు విరాట్పురుషుని, ఉకారమునందు తైజసాభిన్నుఁడగు హిరణ్యగర్భుని ధ్యానించుట యనుఅర్థమునుచెప్పుచు అట్టి ధ్యానము వలననే ఈఫలము లభించునని చెప్పెదరు.

దీపికయందుమాత్రము మాత్రాద్వయముయొక్క ఉపాసనమనియు, మనస్సంపత్తి యనఁగా మనస్సునందు ఏకాగ్రతగా చింతించుట యనియు వ్యాఖ్యాత మొనర్పఁబడినది.

౫-వ ప్రశ్నము—౫-వ మంత్రము.

**మూ.** యః పునరేతం త్రిమాత్రేణో మిత్యేతేనై వాక్షరేణ పరం పురుష మభిధ్యాయీత స తేజసి సూర్యే సంపన్నః యథా పాదోదర స్త్వచా వినిర్ముచ్యత ఏవం హవై సపాప్మనా వినిర్ముక్త స్ససామభి రున్నీయతే బ్రహ్మలోకం.

స ఏతస్మా జ్జీవఘనా త్పరాత్పరం పురిశయం పురుష
మీక్షతే తదేతౌ శ్లోకౌ భవతః. ౫

పద. యః పునః ఏతం త్రిమాత్రేణ ఓమ్ ఇతి ఏతేన ఏవ అక్షరేణ పరం పురుషం అభిధ్యాయీత సః తేజసి సూర్యే సంపన్నః యథా పాదోదరః త్వచా వినిర్ముచ్యతే ఏవం హ వై సః పాప్మనా వినిర్ముక్తః సః సామభిః ఉన్నీయతే బ్రహ్మలోకం సః ఏతస్మాత్ జీవఘనాత్ పరాత్పరం పురిశయం పురుషం ఈక్షతే తత్ ఏతౌ శ్లోకౌ భవతః. ౫

టీ. యః పునః=ఎవ్వఁడు, ఏతం=ఈయోంకారమును, త్రిమాత్రేణ=మాత్రాత్రయసమన్వితమగు, ఏతేన అక్షరేణ ఏవ=ఈ ఓం అనియెడి యక్షరముచేతనే, పరం=సూర్యాంతర్గతమగు, పురుషం=పురుషస్వరూపమునుగా, అభిధ్యాయీత = ధ్యానించుచునో, సః=అట్టియుపాసకుఁడు, తేజసి=తేజో విశిష్టమగు, సూర్యే=సూర్యునియందు, సంపన్నః=సంపన్నుఁడగుచున్నాఁడు. పాదోదరః=సర్పము, యథా=ఏవిధముగా, త్వచా=చర్మముచేత, వినిర్ముచ్యతే=వదలఁబడుచున్నదో, ఏవం హవై=ఈవిధముగా, సః=ఆయుపాసకుఁడు, పాప్మనా=పాపముచేతను, వినిర్ముక్తః = వదలఁబడినవాఁ డగుచున్నాఁడు. సః=ఆయుపాసకుఁడు, సామభిః = సామములచేతను, బ్రహ్మలోకం=బ్రహ్మలోకమును, ఉన్నీయతే = ఊర్ధ్వమును పొందింపఁబడుచున్నాఁడు, సః=ఆయుపాసకుఁడు, జీవఘనాత్=జీవఘనుఁడగు, ఏతస్మాత్=ఈహిరణ్యగర్భుని వల్లనుండి, పరాత్పరం =పరాత్పరుఁడగు, పురుషం=పురుషుని, పురిశయం=పురిశయునిగా, ఈక్షతే=చూచుచున్నాఁడు, తత్ = ఆవిషయమునుగూర్చి, ఏతౌ శ్లోకౌ=ఈరెండుశ్లోక(మంత్ర)ములు, భవతః=ముందు చెప్పఁబడుచున్నవి.

తా. ఓసత్యకాముఁడా! ఎవ్వఁడీయోంకారమును అకార ఉకార, మకారములను మాత్రాత్రయవిశిష్టమగు విజ్ఞానవిశేషముతో సూర్యమండలాంతర్గతుఁడగు పరమపురుషునిగా ధ్యానించునో వాఁడు ఓంకారముయొక్క తృతీయ మాత్రారూపుఁడయి తేజోరాశియగు సూర్యునియందే చేరియుండును గాని చంద్రలోకమునుండి ఫలానుభవానంతరము తిరిగి వచ్చునటుల మరణానంతరము తిరిగి సూర్యలోకమునుండి వెనుకకు రాఁజాలఁడు. ఏవిధముగా సర్పము దేహమునందున్న కుబుసముచేత వదలబడుచున్నదయి కొత్తదానివలె యెటుల గనంబడుచున్నదో అదేవిధముగా పాపముచేత వదలఁబడినవాఁడయి తృతీయమాత్రారూపములగు సామములచేత బ్రహ్మలోకమును పొందింపఁబడుచున్నాఁడు. బ్రహ్మలోకమనఁగా హిరణ్యగర్భునియొక్క సత్యలోకము. హిరణ్యగర్భుఁడు సంసారులగు సకలజీవులకు ఆత్మభూతుఁడు. ఆహిరణ్యగర్భుఁడే సమష్టిలింగరూపముచేత సర్వభూతములకు అంతరాత్మయగుచున్నాఁడు. సమష్టిలింగాత్మకుఁడగు ఆహిరణ్యగర్భునియందు జీవులందఱు చేరియున్నారు కావున ఆహిరణ్యగర్భుఁడు జీవఘనుఁడనంబడుచున్నాఁడు. త్రిమాత్రోంకారవిషయము తెలిసిన విద్వాంసుఁడు జీవఘనుఁడగు నీహిరణ్యగర్భునికంటె పరుఁడును పరమాత్మయు నగు పురుషుని గాంచుచున్నాఁడు. సర్వప్రాణి శరీరములందు ప్రవేశించియుండువాఁడు కావున పురుషుఁడని వ్యుత్పత్తి. ఈవిషయమునుగూర్చియే నీక్రింది రెండుమంత్రములు చెప్పఁబడుచున్నవి.

౫-వ ప్రశ్నము—౬-వ మంత్రము.

మూ. తిస్రో మాత్రా మృత్యుమత్యః ప్రయుక్తా
అన్యోన్యసక్తా అనవిప్రయుక్తాః,
క్రియాసు బాహ్యాంతరమధ్యమాసు
సమ్యక్ప్రయుక్తాసు న కంపతే జ్ఞః. ౬

పద. తిస్రః మాత్రాః మృత్యుమత్యః ప్రయుక్తాః అన్యోన్యసక్తాః

అనవిప్రయుక్తాః క్రియాసు బాహ్యాంతరమధ్యమాసు సమ్యక్ ప్రయుక్తాసు న కంపతే జ్ఞః. ౬

టీ. తిస్రః=మూఁడైన, మాత్రాః=(అకార, ఉకార, మకారములను ఓంకారముయొక్క,) మాత్రలు, ప్రయుక్తాః=(బ్రహ్మదృష్టిలేక) ప్రయోగింపఁబడినవై, మృత్యుమత్యః = మృత్యుగోచరములగునవి (అగుచున్నవి.) (ఆమూఁడుమాత్రలు.) అన్యోన్యసక్తాః = అన్యోన్యసంబంధము గలవిగను, అనవిప్రయుక్తాః=ప్రత్యేకము ఒక్కొకవిషయమునందే కూడుకొనకయుండునటులను, బాహ్యాంతరమధ్యమాసు=బాహ్యాంతరమధ్యములగు, క్రియాసు=క్రియలయందు, సమ్యక్ప్రయుక్తాసు = బాగుగా ప్రయోగింపఁబడినవగుచుండఁగా, జ్ఞః=తద్విషయాభిజ్ఞుఁడగు యోగి, నకంపతే=చలింపఁడు.

తా. మూఁడయిన అకార ఉకార మకారములను (ఓంకారముయొక్క) మాత్రలు ఆత్మయొక్క ధ్యానాదిక్రియలందు ప్రయుక్తములయినవయి మృత్యుగోచరము లగుచున్నవి. (బ్రహ్మదృష్టిలేక ప్రత్యేక ప్రత్యేకదృష్టితో ఉపాసించినయెడల మృత్యుగోచరము అనఁగా సంసారగతియేగాని మోక్షలాభములేదనిభావము) ఈమూఁడుమాత్రలును పరస్పరసంబంధముకలుగునటుల ఒకేధ్యానకాలమునందు బాహ్యాంభ్యంతరమధ్యములు జాగ్రత్స్వప్నసుషుప్తస్థాన పురుషాభిధ్యానలక్షణములగు యోగక్రియలయందుబాగుగా ప్రయోగింపఁబడినయెడల అనఁగా చక్కఁగా ధ్యానమొనర్చినయెడల ఆవిధముగా ఓంకారవిభాగముసెఱింగినవిద్వాంసునకు చలనమెన్నటికిన్నీ లేదు. జాగ్రత్స్వప్నసుషుప్తపురుషులు స్థానత్రయముతోడ మాత్రాత్రయరూపమగు ఓంకారాత్మరూపముచేత చూడఁబడినయెడల సర్వాత్మభూతుఁడగు ఓంకారమయుఁడగుచున్నాఁడు కావున అట్టివానికి చలనము లేదని భావము.

౫-వ ప్రశ్నము—౭-వ మంత్రము.

అవ. సర్వవిషయసంగ్రహ మీమంత్రమునందు చెప్పఁబడుచున్నది:-

మూ. ఋగ్భిరేతం యజుర్భిర న్తరిక్షం సామభిర్య త్తత్కవయో వేదయంతే, తమోంకారేణై వాఽఽయతనేనాన్వేతి విద్వాన్య త్తచ్ఛాంతమజర మమృత మభయం పరంచేతి.

ఇత్యథర్వవేదీయ ప్రశ్నోపనిషది పంచమః ప్రశ్న స్సమాప్తః.

పద. ఋగ్భిః ఏతం యజుర్భిః అంతరిక్షం సామభిః యత్ తత్ కవయః వేదయంతే, తం ఓంకారేణ ఏవ ఆయతనేన అన్వేతి విద్వాన్ యత్ తత్ శాంతం అజరం అమృతం అభయం పరం చ ఇతి. ౭

టీ. కవయః=బ్రహ్మవేత్తలగువారలు, ఋగ్భిః=ఋక్కులచేతను, ఏతం=మనుష్యోపలక్షితమగు నీలోకమునున్నూ, యజుర్భిః=యజుస్సులచేత, అంతరిక్షం = అంతరిక్షలోకమునున్నూ, సామభిః = సామములచేత, యత్ = ఎయ్యది సుప్రసిద్ధమో, తత్=అట్టి బ్రహ్మలోకమునున్నూ, వేదయంతే = తెలిసికొనుచున్నారు. విద్వాన్=విద్వాంసుఁ డగువాఁడు, తం=ఆలోకత్రయమును-అపరబ్రహ్మమును, ఓంకారేణ ఆయతనేనఏవ=ఓంకారమనుసాధనము చేతనే, అన్వేతి=పొందుచున్నాఁడు. (ఆయోంకారసాధనముచేతనే) శాంతం=శాంతమయినట్టియు, అజరం=జరారహితమును, అమృతం = అమృతమును, అభయం=భయరహితమును అగు, తత్=ఆ, పరంచ = పరబ్రహ్మమునున్నూ, (పొందుచున్నాఁడు.) ఇతి=ఈప్రశ్న మిట సమాప్తమయినది.

తా. సాధకుఁడు ఋక్కులచేత మనుష్యోపలక్షితమగు నీలోకమును, యజుస్సులచేత అంతరిక్షలోకమును, సామములచేత బ్రహ్మలోకమును పొందుచున్నాఁడని మేధావంతులు—విద్వాంసు లెఱుంగుచున్నారుగాని విద్యావిహీను లెఱుంగఁజాలరు. అపరబ్రహ్మలక్షణమగు నీత్రివిధలోకమును ఓంకార

సాధనముచేత విద్వాంసుఁడగువాఁడు పొందుచున్నాఁడు. ఓం యోంకార సాధనముచేతనే సత్యమును, పురుషశబ్దవాచ్యమును, శాంతమును, జాగ్రత్ స్వప్న సుషుప్త్యాదివిశేషణ వివర్జితమును, సర్వప్రపంచవివర్జితమును, కావున నే అజరమును-అనఁగా జరావర్జితమును, అమృతమును-అనఁగా మృత్యురహిత మును, కావున నే-అనఁగా జరామరణవిక్రియారహితమగుటచేతనే అభయ మును, కావున నే నిరతిశయమును అగు పరబ్రహ్మమునుకూడ నీయోం కారసాధనముచేతనే పొందుచున్నాఁడు. ఇతి శబ్ద మిట ప్రశ్నసమాప్తి ద్యోతకము.

ప్రశ్నోపనిషత్తునందు పంచమప్రశ్నము సటీకము సమాప్తము.

ఈప్రశ్నకు సంబంధించినగ్రంథభాగములు :—

అనుభూతిప్రకాశము ౭-వ అధ్యాయము.

ఆత్మపురాణము ౧౭-వ అధ్యాయము.

శ్రీ గురుభ్యో నమః హరిః ఓమ్.

# ప్రశ్నోపనిషత్తు

(అథర్వవేదాంతర్గతము.)

## ఆంధ్రటీకాతాత్పర్య వివరణసమన్వితము.

### షష్ఠ ప్రశ్నము.

---

౬-వ ప్రశ్నము—౧-వ మంత్రము.

మూ. అథ హైనం సుకేశా భారద్వాజః పప్రచ్ఛ భగవన్ హిర
ణ్యనాభః కౌసల్యో రాజపుత్రో మాముపేత్యైతం
ప్రశ్నమపృచ్ఛత, షోడశకలం భారద్వాజ పురుషం వే
దతమహం కుమార మబ్రువం నాహమిమం వేదయద్య
హమిమ మవేదిషం కథం తేనావక్ష్యమితి సమూలో వా
ఏషపరిశుష్యతి యోఽనృతమభివదతి తస్మాన్నార్హామ్య
నృతం వక్తుం సతూష్ణీం రథమారుహ్య ప్రవవ్రాజ తం
త్వా పృచ్ఛామి క్వాసౌ పురుషఇతి. ౧

పద. అథ హ ఏనం సుకేశాః భారద్వాజః పప్రచ్ఛ భగవన్ హిర
ణ్యనాభః కౌసల్యః రాజపుత్రః మాం ఉపేత్య ఏతం ప్రశ్నం అపృచ్ఛత

షోడశకలం భారద్వాజ పురుషం వేత్థ తం అహం కుమారం అబ్రువం న అహం ఇమం వేద యది అహం ఇమం అవేదిషం కథం తే న అవక్ష్యం ఇతి సమూలః వా ఏషః పరిశుష్యతి యః అనృతం అభివదతి తస్మాత్ న అర్హామి అనృతం వక్తుం సః తూష్ణీం రథం ఆరుహ్య ప్రవవ్రాజ తం త్వా పృచ్ఛామి క్వ అసౌ పురుషః ఇతి. ౧

టీ. అథ=తరువాత, ఏనం = ఈపిప్పలాదమహర్షిని, భారద్వాజః = భరద్వాజుని పుత్రుఁడగు, సుకేశాః = సుకేశుఁడనువాఁడు, పప్రచ్ఛహ=(ఈ చెప్పఁబోవుప్రకారము) అడిగెను. "భగవన్ = పూజ్యుఁడవగు ఓపిప్పలాద మహర్షీ! కౌసల్యః = కోసలదేశమునందు జన్మించిన, రాజపుత్రః=క్షత్రియ కుమారుఁడగు, హిరణ్యనాభః = హిరణ్యనాభుఁడనువాఁడు, మాం=నన్ను, ఉపేత్య=పొంది (అనఁగా నాదగ్గఱకువచ్చి), భారద్వాజ = ఓభరద్వాజ పుత్రుఁడా! షోడశకలం = పదునాఱుకళలుగల, పురుషం=పురుషుని-ఆత్మను, వేత్థ=తెలిసికొన్నాఁడవా!" (అని) ఏతం ప్రశ్నం=ఈప్రశ్నను, అపృచ్ఛత=అడిగెను.

అహం=నేను, తం=ఆ, కుమారం = రాజపుత్రుని గూర్చి, అహం = నేను, ఇమం = (నీవడిగిన) యీ ౧౬ కళలుగల ఆత్మపురుషుని, న వేద = ఎఱుఁగను, (అని) అబ్రువం = చెప్పితిని.

(నేనిట్లు చెప్పినప్పటికిన్ని నాకీవిషయము తెలియుననియు, తెలిసియే నేను తనకు చెప్పలేదనియు ఆరాజపుత్రుఁడు సంశయపడుచుండఁగా నేనిట్లంటిని) అహం=నేను, ఇమం = ఈషోడశకళలుగల పురుషునిగూర్చి, అవేదిషం యది=తెలిసికొనియున్నయెడల, తే = (యోగ్యుఁడవగు) నీకొఱకు, కథం న అవక్ష్యం=ఎట్లు చెప్పకయుండఁగలను, ఇతి=ఇట్లని (నేను పలికితిని).

(అప్పటికిన్ని ఆ రాజపుత్రునకు నామాటయందు నమ్మకము లేకపోవుటచేత అతనికి నమ్మకము పుట్టుటకయి మఱల నే నిట్లు చెప్పితిని.) యః=

ఎవ్వఁడు? అనృతం అభివదతి=అసత్యమును పలుకుచున్నాఁడో, సః ఏషః = ఆవీఁడు, సమూలః = సమూలముగా, పరిశుష్యతి వై = నశించిపోవునుగదా, తస్మాత్ = అందువలన, అనృతం = అసత్యమును, వక్తుం = చెప్పుటకు, నఅర్హామి = తగను. (అని చెప్పితిని. అంతట)

సః = ఆరాజపుత్త్రుఁడు, రథం ఆరుహ్య = రథమునెక్కి, తూష్ణీం ప్రవవ్రాజహ = ఊరక వెళ్ళిపోయెను.

అసౌ పురుషః = ఈ షోడశకళలుగలపురుషుఁడు, క్వ = ఎచ్చట నున్నాఁడు? ఇతి = అని, తం = ఆపురుషునిగూర్చి, త్వా = నిన్ను, పృచ్ఛామి = అడుగుచున్నాఁడను.

తా. కార్యకారణలక్షణమగు జగత్తంతయు సుషుప్తికాలమునందు విజ్ఞానాత్మస్వరూపముతో అక్షరుఁడగు పరమాత్మయందు ఉంటున్నదను విషయ మిదివఱకు చెప్పఁబడినది. ఆయక్షరుఁడే సర్వకారణభూతుఁ డగుట చేత ప్రళయకాలమునం దీ జగత్తంతయు వానియందే లయించుచున్న దనియు, మఱల ఆ యక్షరునినుండియే జగదుత్పత్తి కలుగుచున్నదనువిష యము సిద్ధమగుచున్నది. కారణము కానిదానియందు కార్యము చేరియుండఁ జాలదు గదా.

'ఆత్మన ఏష ప్రాణోజాయతే' [ప్రశ్న-3-3] అనుశ్రుతి పై విషయ మునే ప్రతిపాదించుచున్నది. జగత్తునకు కారణభూత మెయ్యదియో అట్టి దాని నెఱుంగుటవలన పరశ్రేయశ్శబ్దవాచ్య మగుమోక్షము లభించుచున్న దని సర్వోపనిషత్సిద్ధాంతమై యున్నది.అనంతరమునందు 'స సర్వజ్ఞః సర్వో భవతి' [ప్రశ్న-౪-౧౦.] అని శ్రుతి విధించుచున్నది. అనఁగా జగత్కారణ మెయ్యదియని యెఱింగినవాఁడు సర్వజ్ఞుఁడున్నూ సర్వస్వరూపుఁడున్నూ అని శ్రుత్యర్థము. సత్యమును అక్షరుఁడును అగు అపురుషునియొక్క ఉనికి ఎచ్చట యనువిషయము మనకిప్పుడు విచారించవలసియున్నది కావున ఆవిషయమును

నిర్ణయించుటకీ ఈ ఆఱవ ప్రశ్నము చెప్పఁబడుచున్నది. ఆత్మవిజ్ఞానము అతి దుర్లభమనియు, ఆ యాత్మ విజ్ఞానార్థులగు ముముక్షువులు ఆత్మప్రాప్తికయి అతిశయమయిన ప్రయత్నము నొనర్పవలయుననియు సూచింపఁబడినది:—భరద్వాజపుత్త్రుఁడగు సుకేశుఁడనువాఁడు పిప్పలాదమహర్షి సమీపమునకు వచ్చినవాఁడయి ఈ చెప్పఁబోవువిధముగా ప్రశ్నించెను:—'పూజ్యుఁడవగు ఓ పిప్పలాద మహర్షీ ! కోసలదేశమునందు జన్మించినట్టియు క్షత్త్రియకులోత్పన్నుఁ డయినట్టియు హిరణ్యనాభుఁడనువాఁడు నాదగ్గఱకువచ్చి 'షోడశకళుని అనఁగా పదునాఱుకళలు అవయవములుగాఁగల పురుషునిగూర్చి నీ వెఱుంగుదువా?' యని నన్నడిగెను. నన్నీవిధముగా ప్రశ్నించిన హిరణ్యనాభుఁడను రాజపుత్త్రుని చూచి 'నీవడిగిన షోడశకలుఁడగు పురుషునిగూర్చి నాకేమియు తెలియదని' నేనంటిని. కాని నాకావిషయము తెలియుననియు తెలిసియే తనకు నేను బోధించలేదనియు అతఁడు మనస్సునందు తలంచుచున్నటుల నాకు తోఁచినది. అప్పు డతనిమనస్సునందుఁగల అనుమానమును పోఁగొట్టుటకయి నీవడిగిన షోడశకళలుగల పురుషునిగూర్చి నే నెఱింగియున్నయెడల శిష్యునకుండవలసిన సుగుణములన్నియుంకలిగి విద్యార్థివై వచ్చి అడుగుచున్న నీకు చెప్పకయుందునా? యని నేనంటిని. నే నిట్లు చెప్పినప్పటికిన్నీ అతనికి యింకా నాకు తెలియదనుసంగతియందు విశ్వాసములేనట్లే నాకు తోఁచినది. అంతట నేనిట్లంటిని. ఎవఁడయితే తనకు తెలిసినదానిని తెలిసినట్లు తెలుపక వేఱువిధముగా పలుకునో వాఁడు సమూలముగ నశించునను విషయమును నే నెఱింగియు నీతో అసత్యవాక్యమును పలుకుదునా? అసత్యమాడుట తప్పను విషయమును నే నెఱుంగుదును. కనుక మూఢునివలె నేను తెలిసినదానిని తెలియదు అని చెప్పను. కనుక నామాటను విశ్వసింపుమని చెప్పఁగా ఆ రాజపుత్త్రుఁడు నాకీవిషయము నిజముగా తెలియదని నమ్మినవాఁడయి తెలియనివానిదగ్గఱకుఁ బోయి అడిగితినే యని లజ్జగలవాఁడయి రథమెక్కి వచ్చిన దారినే తిరిగిపోయెను. దీనివలన ఏమి తెలియుచున్నదనఁగా యోగ్యుఁడయిన

వాఁడు తగినవిధముగా వచ్చి ప్రార్థించి అడిగినయెడల తెలిసినవాఁడు వానికి విద్యను ఉపదేశించవలయుననియు, సర్వకాల సర్వావస్థలయందు అనృతము పలుకగూడదనియు సిద్ధించుచున్నది. ఆహిరణ్యనాభుఁడను రాజపుత్త్రుఁడు నన్నుప్రశ్నించిన ఆ షోడశకళలుగల పురుషునిగూర్చియే మిమ్ములను నే నడుగుచున్నాను. అతఁడు నన్నడిగినప్రశ్న నాహృదయమునం దెప్పుడు శల్యముగా నుండినన్ను పీడించుచున్నది. ఆ షోడశకళావిశిష్టుఁడగు పురుషుఁ డెచ్చటనుండును? ఆపురుషుని తెలిసికొనుట యెట్లు? అని ప్రశ్నించెను.

వివరణము:—ఈ మంత్రమునందుచెప్పిన సందర్భమునుబట్టి విచారింపఁగా అర్హుఁడయినవాఁడు తన్ను విద్యార్థియై సమీపించినప్పుడు తనకు తెలిసినవిషయమును వానికి బోధించవలయుననియు, తనకు తెలియనివిషయమును తెలిసినటుల అభినయించి ఏదోఒకరీతిగ బోధించుటకు ప్రయత్నింపఁగూడదనియు సిద్ధించుచున్నది. ఈవిషయము శల్యమువలె నాహృదయమునందు చేరి నన్ను పీడించుచున్నదని చెప్పుటచేత తెలిసికొనఁ దలఁచినవిషయము తెలిసికొననంతవఱకు హృదయమునందు శల్యము మున్నగు నదిగుచ్చుకొనియున్నయెడల అది యెటుల బాధించుచుండునో అదేవిధముగా బాధించుచుండునని భావము.

౬-వ ప్రశ్నము—౨-వ మంత్రము.

మూ. తస్మైసహోవాచ ఇహైవాన్తశ్శరీరే సోమ్య స పురుషో యస్మిన్నేతాః షోడశకలాః ప్రభవన్తీతి. ౨

పద. తస్మై సః హ ఉవాచ ఇహ ఏవ అన్తశ్శరీరే సోమ్య సః పురుషః యస్మిన్ ఏతాః షోడశకలాః ప్రభవన్తి ఇతి. ౨

టీ. సోమ్య = యోగ్యుఁడవగు ఓ భరద్వాజుఁడా! యస్మిన్ = ఏపురుషునియందు, ఏతాః = ఈ, షోడశకలాః = షోడశకళలు, ప్రభ

వంతి = పుట్టుచున్నవో, సః = ఆ, పురుషః = పురుషుఁడు, ఇహైవ = ఇక్కడనే, అంతఃశరీరే = శరీరమధ్యభాగమునందుఁగల హృదయకమలాకాశ మధ్యభాగమునందు (ఉన్నవాఁడని యెఱుంగవలయును), ఇతి = ఇట్లని, సః = ఆపిప్పలాదుఁడు, తస్మై=ఆ భరద్వాజునికొఱకు, ఉవాచహ = పలికెను.

తా. యోగ్యుఁడవగు ఓ భరద్వాజుఁడా! ఏపురుషునివల్లనుండి ముందు చెప్పఁబడుచున్న ప్రాణాదిషోడశకళలు పుట్టుచున్నవో అట్టి పురుషుఁడు ఇచ్చటనే ఈశరీరమునందే హృదయకమలాకాశ మధ్యభాగమునందు ఉన్నాఁడని ఎఱుంగవలయును. దేశాంతరమునం దెచ్చటనో ఉన్నాఁడని తలంపవలదు. వాస్తవమునకు ఆ పురుషుఁడు నిష్కళుఁడయినను ఉపాధిభూతములగు ప్రాణాదిషోడశకళలచేత కళాసహితునివలె అవిద్యావశముచేత చూడఁబడుచున్నాఁడు. ఆరోపితములయిన ఉపాధిభూతములగు కళలను విద్యాబలముచేత తొలఁగించిచూచినయెడల కేవలుఁడగుపురుషు నెఱుంగవచ్చును కావున కళలు ఆ పురుషునివల్లనుండి పుట్టుచున్నవని చెప్పఁబడుచున్నది. అద్వయమును నిర్మలమును అగు ఆత్మతత్త్వమునందు ప్రాణాదికళాధ్యారోపమును చేయనియెడల విషయగ్రహణము దుశ్శకమగుటచేత అవిద్యావిషయకములగు ప్రాణాదిషోడశకళలు ఆరోపితము లయినవి. అవిద్యావిషయకములగు ప్రాణాదిషోడశకళలు చైతన్యమునకు అవ్యతిరేకముగ పుట్టుచు వెలుగుచు నశించుచున్నవానివలె గనంబడుచున్నవి. దీనినిగాంచియే భ్రాంతులయిన కొందఱు అగ్నియొక్క ఉష్ణస్పర్శవలన నెయ్యికరిగి ద్రవీభూతమెట్లగుచున్నదో అదేవిధముగా చైతన్యముకూడ ఘటాద్యాకారములవలె ప్రతిక్షణము పుట్టుచు లయమగుచున్నదని తలంచుచున్నారు.

౬-వ ప్రశ్నము—3-వ మంత్రము.

అవ. వెనుకటి మంత్రమునందు 'యస్మిన్నేతాః షోడశకళాః ప్రభవంతి' యనువాక్యము పురుషవిశేషణముగా చెప్పఁబడినది. అనఁగా అపురు

షుఁడు ఆషోడశకళలకు ఉత్పాదకుఁ డగుటచేత తద్భిన్నుఁడను విషయము కూడ నిశ్చితమగుచున్నది. ఆ షోడశకళలయొక్క సృష్టి ఏక్రమముగా అగుచున్నదనువిషయ మీమంత్రమునందు చెప్పఁబడుచున్నది:—

**మూ.** స ఈక్షాంచక్రే కస్మిన్నహ ముత్క్రాన్త ఉత్క్రాన్తో
భవిష్యామి కస్మిన్వాప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామీతి. 3

పద. సః ఈక్షాం చక్రే కస్మిన్ అహం ఉత్క్రాన్తే ఉత్క్రాన్తః భవిష్యామి కస్మిన్ వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామి ఇతి. 3

టీ. కస్మిన్ = ఎవ్వఁడు? ఉత్క్రాంతే = శరీరమునుండి లేచిపోయినవాఁ డగుచుండఁగా, అహం = నేను, ఉత్క్రాంతః = లేచిపోవువాఁడను, భవిష్యామి = కాఁగలనో, కస్మిన్ = ఎవ్వఁడు? ప్రతిష్ఠితేవా = ఉన్నవాఁడగుచుండఁగా, అహం = నేను, ప్రతిష్ఠాస్యామి = ప్రతిష్ఠను చెందియుంటున్నాఁడనో, ఇతి = ఈప్రకారము, సః = ఆపురుషుఁడు, ఈక్షాంచక్రే = ఆలోచించెను.

తా. ఓ భరద్వాజుఁడా! నీవు షోడశకళలుగల పురుషునిగుఱించి చెప్పవలసినదిగా నన్నడిగితివి. సృష్టి చేతనపూర్వకమని— అనఁగాఁ చేతనాధిష్ఠితమని నీ వెఱింగియే యున్నాఁడవు. తద్విషయము వివరింపఁబడుచున్నది. ఆపురుషుఁ డిట్లని ఆలోచించెను. ఈదేహమునం దున్నవానిలో ఎవ్వాది దేహమునందుండి వెలుపలికి లేచిపోవునెడల నే నీదేహమునందుండి బయలువెడలిపోవుచున్నాను? ఎవ్వాది దేహమునందు నిలిచియుండఁగా నే నీదేహమునందు ప్రతిష్ఠితుఁడనయి యుంటున్నాఁడను? అని ఆలోచించెను.

పూర్వ:—జగత్సృష్టికి కర్త ఆత్మ కాఁడు. ప్రధానము జగత్కర్త. పురుషుని ప్రయోజనమును ఉద్దేశించి ప్రధానమే మహదాద్యాకారముగా పరిణమించుచున్నదనుట యుక్తమగును గాని వేదాంతులు చెప్పుచున్నట్టి సృష్టిప్రక్రియ అసంగతమగుచున్నది:—ఎలయనఁగా అసహాయుండగు పురుషుఁడు ఈక్షణపూర్వకముగా జగత్సృష్టి నొనర్చుచున్నాఁడని వేదాంతులందురు. సాధనవిహీనుఁడగు ఆత్మ జగత్తును సృజించెననుట యుక్తివిరుద్ధము. ఇదియునుఁగాక జగత్సృష్టి నొనర్చుటయనఁగా చూచిచూచి తనకు అనర్థమును తెచ్చిపెట్టుకొనుటయే కదా. బుద్ధిగలవాఁ డెవ్వఁడున్నూ తనకు అనర్థమును కలుగఁజేయుపనిని తానుగా చేసికొనఁజాలఁడుగదా. కావున మాసిద్ధాంతమే యుక్తిసమ్మతమయి యున్నది. సత్త్వాదిగుణసామ్యమయిన ప్రధానమో లేక ఈశ్వరేచ్ఛానువర్తనముగల పరమాణువులో జగత్సృష్టి నొనర్చుచున్నవి. 'సఈక్షాంచక్రే' అను శ్రుతివచనము ప్రధానకర్తృత్వవాదమునకు విరుద్ధముగదా యని యందురేని అందులకు సమాధానము నాలకింపుఁడు. రాజు యొక్క అంతరంగికసేవకుఁ డగువానినిగుఱించి ఉపచారముగా రాజని చెప్పినటుల నియతక్రమముగా సృష్టియందు ప్రవర్తించుచున్న అచేతనమగు ప్రధానమునందు ఉపచారముగా 'ఈక్షాంచక్రే' యని చెప్పుట ఉపపన్నమే.

సమాధానము:—సాధనాంతరరహితుఁడగు పురుషుఁడు సృష్టినొనర్చెననుటయు, అట్లు ఒకవేళ చేసినను బుద్ధిగలవాఁ డెవ్వఁడున్నూ తనకు అనర్థకరమగుపనిని (సృష్టిని) తానే చేసికొనుట లోకసిద్ధముగాలేదనియు మీరు వేదాంతులసిద్ధాంతమునందు చూపిన అనుపపత్తులు న్యాయ్యముగా లేవు. మేము అవిద్యాకృతనామరూపోపాధిబంధనత్వాదులను అంగీకరించుచున్నాము గాని పారమార్థికముగ అంగీకరించుట లేదు. కావున సృష్టి బంధనాదికమును అవిద్యాధీనులవిషయమునుగా అంగీకరించుటచేత మీరుచెప్పిన అసంగతత్వము వేదాంతుల పరమార్థసిద్ధాంతమును స్పృశింపఁజాలదు.

వివరణము:— ఈ ౨-వ 3-వ మంత్రములయొక్క భాష్యమునందు శ్రీమచ్ఛంకరభగవత్పాదులవారు సృష్టివిషయమయి తార్కికులు, సాంఖ్యులు, బౌద్ధులు మున్నగువారు ఉపనిషత్సిద్ధాంతమునందు ఆరోపించెడి అనుపపత్తులను పేర్కొని అవైదికులగు వైమతములవారి సిద్ధాంతమును ఆయామతసిద్ధాంతములందుగల అనుపపత్తులు మున్నగువానిని పేర్కొని ఖండించియున్నారు. ఆయామతములవారిసిద్ధాంతము తెలిసినగాని అందుగల యుక్తాయుక్తతలను నిర్ణయించుకొనుటకు శక్యముకాదు. తర్కశాస్త్ర పరిభాషను చక్కఁగా నెఱింగినగాని ఆ పూర్వపక్షసమాధానములు సులభముగా మనసునకు పట్టఁజాలవు. కావున గ్రంథవిస్తరభీతిచేతనే మావిషయము నిట ఉపేక్షించితిమి.

౬-వ ప్రశ్నము—౪-వ మంత్రము.

**మూ.** స ప్రాణ మసృజత ప్రాణా చ్ఛ్రద్ధాం ఖం వాయు
ర్జ్యోతి రాపః పృథివీన్ద్రియం, మనో ఽన్న మన్నా
ద్వీర్యం తపో మన్త్రాః కర్మ లోకా లోకేషు చ
నామ చ. ౪

పద. సః ప్రాణం అసృజత ప్రాణాత్ శ్రద్ధాం ఖం వాయుః జ్యోతిః ఆపః పృథివీ ఇన్ద్రియం మనః అన్నం అన్నాత్ వీర్యం తపః మన్త్రాః కర్మ లోకాః లోకేషు చ నామ చ. ౪

టీ. సః = ఆపురుషుఁడు, ప్రాణం = ప్రాణమును (అనఁగా హిరణ్యగర్భుని), అసృజత = సృజించెను. ప్రాణాత్ = ప్రాణమువల్లనుండి (హిరణ్యగర్భునివల్లనుండి), శ్రద్ధాం = శ్రద్ధను - ఆస్తిక్యబుద్ధిని, ఖం = (శబ్దగుణకమగు) ఆకాశమును, వాయుః = (శబ్దస్పర్శగుణకమగు) వాయువును,

జ్యోతిః = (శబ్దస్పర్శరూపగుణములుగల) అగ్నిని, ఆపః = (శబ్ద, స్పర్శ, రూప, రసగుణములుగల) జలములను, పృథివీ = శబ్దస్పర్శరూపరసగంధగుణ ములుగలభూమిని, ఇంద్రియం=జ్ఞానేంద్రియపంచకము, కర్మేంద్రియపంచ కము అను దశవిధేంద్రియసమూహమును, మనః = మనస్సును, అన్నం = అన్నమును, అన్నాత్ = అన్నమువలన, వీర్యం = వీర్యమును, (అనఁగా సర్వకర్మలనుచేయుటకు సాధనమయినబలమును) తపః = మనశ్శుద్ధికి సాధన భూతమగు) తపస్సునున్నూ, మన్త్రాః = ఋగ్యజుస్సామాది మంత్రముల నున్నూ, కర్మ = అగ్నిహోత్రాదిలక్షణమగు కర్మనున్నూ, లోకాః = కర్మ ఫలసాధ్యములగు స్వర్గాదిలోకములనున్నూ, లోకేషు = ఆలోకము లందు (సృష్టింపఁబడినప్రాణులకు), నామచ=నామధేయమును, అసృజత = సృజించెను.

తా. ౧. పరమేశ్వరశబ్దవాచ్యుఁడగు ఆ పురుషునిచేతనే సర్వాధి కారియగు ప్రాణుఁడనువాఁడు సృజింపఁబడెను. అనఁగా ఆ పరమేశ్వరుఁడు సృష్టిచేయవలయునను తలంపుగలవాఁడై సర్వప్రాణికర్మాధారుఁడును, అంత రాత్మయు నగు హిరణ్యగర్భుని సృజించెను.

౨. ఆ హిరణ్యగర్భునివల్లనుండి శ్రద్ధను సృజించెను. శ్రద్ధయనఁగా సర్వప్రాణులకు శుభకర్మలనుచేయుటకు హేతుభూతమయిన ఆస్తిక్యబుద్ధి.

3. పిదప కర్మఫలోపభోగమునకు సాధనభూతములును కారణ భూతములును అగు పంచమహాభూతములను సృజించెను. అనఁగా శబ్దగుణక మగు ఆకాశమును, వాయువును సృజించెను.

౪. తరువాత స్వగుణమగు స్పర్శము, కారణగుణమగు శబ్దము అను శబ్దస్పర్శగుణద్వయముగల వాయువును సృజించెను.

౫. తరువాత స్వగుణమగు రూపగుణము, కారణగుణములగు శబ్ద స్పర్శగుణములు—అనఁగా శబ్దస్పర్శరూపగుణములుగలతేజస్సును సృజించెను.

౬. తరువాత స్వగుణమగు రసగుణము, కారణగుణములగు శబ్దస్పర్శ రూపగుణములు — అనఁగా శబ్దస్పర్శరూపరసములను నాలుగుగుణములుగల జలమును సృజించెను.

౭. తరువాత స్వగుణమగు గంధగుణము, కారణగుణములగు శబ్ద స్పర్శరూపరసగుణములు - అనఁగా శబ్దస్పర్శరూపరసగంధములను ౫ గుణ ములు గలభూమిని సృజించెను.

౮. తరువాత ఆ భూతపంచకము చేత ఆరబ్ధమయినట్టియు, జ్ఞానేం ద్రియపంచకము కర్మేంద్రియపంచకము అని ద్విప్రకారక మయినట్టియు ఇంద్రియసమూహమును సృజించెను.

౯. తరువాత కర్మజ్ఞానలక్షణములగు దశవిధేంద్రియములకు ప్రేరక మును సంశయవికల్పాదిలక్షణమును అగు మనస్సును సృజించెను.

౧౦. ఈవిధముగా ప్రాణులకు కార్యమున్నూ కారణమున్నూ అగు నట్టివానిని సృజించి ఆప్రాణులస్థిత్యర్థము వ్రీహియవాదిలక్షణమగు అన్న మును సృజించెను.

౧౧. తరువాత తినఁబడుచున్న ఆయన్నమువలన వీర్యము-అనఁగా సామర్థ్యభూతమును, సర్వకర్మప్రవృత్తులకు సాధకభూతమును అగు బల మును సృజించెను.

౧౨. అట్టిసామర్థ్యము గలప్రాణులకు విశుద్ధిసాధనమగు తపస్సును సృజించెను.

౧౩. అట్టి విశుద్ధిసాధనమగు తపస్సుచేత పరిశుద్ధమయిన అంతర్బా హ్యేంద్రియములుగలవారికొఱకు కర్మసాధనభూతములగు ఋగ్యజుస్సామా థర్వాంగిరసము లనుమంత్రములను సృజించెను.

౧౪. ఆ మంత్రములను సృజించినపిదప అగ్నిహోత్రాదిలక్షణమగు కర్మను సృజించెను.

౧౫. పిదప ఆకర్మఫలములగు స్వర్గాదిలోకములను సృజించెను.

౧౬. ఇటుల సృజింపఁబడినప్రాణులకు వ్యవహారార్థము దేవదత్త యజ్ఞదత్తాదినామముల సృజించెను.

పైన చెప్పఁబడిన, ౧ ప్రాణ, ౨ శ్రద్ధా, ౩ ఆకాశ, ౪ వాయు, ౫ తేజో, ౬ జల, ౭ భూమి, ౮ ఇంద్రియ, ౯ మనో, ౧౦ అన్న, ౧౧ వీర్య, ౧౨ తపః, ౧౩ కర్మ, ౧౪ మంత్ర, ౧౫ లోక, ౧౬ నామములను పదియాఱున్నూ కళలని చెప్పఁబడును.

ఇటుల ఈ ౧౬ కళలు ప్రాణులయొక్క అవిద్యాది దోషబీజాపేక్ష చేత సృజింపఁబడినవి. తైమిరికదృష్టి దోషదూషితుఁ డగువానికండ్లకు ద్విచంద్రమశకమక్షికాదు లెట్లు గనంబడునో స్వప్నదృక్కునందు సృజింపఁ బడినపదార్థము లెటులనో అట్లే యీపదార్థములు నని యెఱుంగవలయును. సృజింపఁబడిన ఈ షోడశకళలున్నూ సర్వపదార్థములున్నూ వానియొక్క నామరూపాదివిభాగమును వదలి స్వకారణభూతుఁడగు ఆపురుషునియందే లయించుచున్నవి.

౬-వ ప్రశ్నము—౫-వ మంత్రము.

మూ. స యథేమానద్య స్స్యన్దమానా స్సముద్రాయణా స్స ముద్రం ప్రాప్యాస్తంగచ్ఛన్తి భిదేత్యేతాసాం నామ రూపే సముద్ర ఇత్యేవం ప్రోచ్యతే ఏవమేవాస్య పరిద్రష్టు రిమా ష్షోడశకళాః పురుషాయణాః పురుషం ప్రాప్యాస్తం గచ్ఛన్తి భిద్యేతే తాసాం నామరూపే పురుష ఇత్యేవం ప్రోచ్య తే స ఏషోఽకళో ఽమృతో భవతి తదేష శ్లోకః. ౫

పద. సః యథా ఇమాః నద్యః స్యన్దమానాః సముద్రాయణాః సముద్రం ప్రాప్య అస్తం గచ్ఛంతి భిద్యేతే తాసాం నామరూపే సముద్రః ఇతి ఏవం ప్రోచ్యతే ఏవం ఏవ అస్య పరిద్రష్టుః ఇమాః షోడశకళాః పురుషాయణాః పురుషం ప్రాప్య అస్తం గచ్ఛన్తి భిద్యేతే తాసాం నామరూపే పురుషః ఇతి ఏవం ప్రోచ్యతే సః ఏషః అకళః అమృతః భవతి తదేషః శ్లోకః. ౫

టీ. సః = (వెనుకచెప్పిన షోడశకళలవిషయమయి దృష్టాంతముఁ జెప్పఁబడుచున్నది.) యథా = ఎట్లనఁగా, (లోకే = లోకమునందు) సముద్రాయణాః = సముద్రమే ప్రాప్యస్థానముగాఁగల, ఇమాః = ఈ, నద్యః = నదులు, స్యందమానాః = ప్రవహించుచున్నవై, సముద్రం=సముద్రమును, ప్రాప్య=పొంది, అస్తం=నామరూపతిరస్కారమును, గచ్ఛంతి=ఎట్లు పొందుచున్నవో, తాసాం=ఆనదులయొక్క, నామరూపే=నామరూపములు, భిద్యేతే=ఎట్లు నశించుచున్నవో,సముద్రః ఇతి=సముద్రము అని, ఏవం=ఈవిధముగా,ప్రోచ్యతే=ఎట్లు చెప్పఁబడుచున్నదో,ఏవం ఏవ=అదేవిధముగా,అస్య=ఈ, పరిద్రష్టుః=సర్వద్రష్టయగు పురుషునియొక్క సంబంధములయినట్టియు, పురుషాయణాః = పురుషుఁడే ప్రాప్యస్థానముగాఁగల, ఇమాః=ఈ, షోడశకళాః = పదునారుకళలు, పురుషం = పురుషుని-స్వరూపమును, ప్రాప్య = పొంది, అస్తంగచ్ఛంతి=ఆపురుషునియందు లయించిపోవుచున్నవి. తాసాం = ఈకళలయొక్క, నామరూపే = నామరూపములు, భిద్యేతే చ = లయమును పొందుచున్నవి. పురుషః ఇతి ఏవం = పురుషుఁడనియే, ప్రోచ్యతే = చెప్పఁబడుచున్నాఁడు. సః = ఆ, ఏషః = ఈ పురుషుఁడు, అకళః భవతి= ప్రాణాదిషోడశకళావిరహితుఁ డగుచున్నాఁడు. అమృతః భవతి = మరణరహితుఁ డగుచున్నాఁడు. తత్=ఆవిషయమయి, ఏషశ్లోకః=ఈచెప్పఁబోవు మంత్రము. (ఇట్లుగలదు.)

తా. ఓ భరద్వాజుఁడా ! నేను చెప్పినవిషయమునకు దృష్టాంతమును చెప్పుచున్నాఁడను. లోకమునందు ప్రవహించుచున్న మహానదులన్నియుం సముద్రమునే పొందుచున్నవి. అనఁగా గంగా యమునా గోదావర్యాది మహానదులన్నియుం సముద్రమును పొందఁగానే ఆమహానదులకు తత్పూర్వ దశయందుఁగల నామరూపములు స్వరూపముతోఁడ నశించిపోయి సముద్ర రూపమును పొందుచున్నవి. ఆవిభేదమును తలంపక సముద్రమనియే అందఱు వ్యవహరించుచున్నారు. సూర్యుఁడెటుల స్వాత్మప్రకాశమునకు కర్తయని చెప్పఁబడుచున్నాఁడో అదేవిధముగా స్వరూపభూతుఁడును సర్వద్రష్టయు నగు పురుషుఁడు ప్రాణాదిషోడశకళలకు అయనభూతుఁ డగుచున్నాడు. నదులకు సముద్రమెట్లో అట్లే పురుషుఁడే అయనము—అనఁగా ఆత్మభావముగా కలిగిన ప్రాణాదిషోడశకళలు పురుషాయణము లనంబఱఁగుచున్నవి. పురుషాయణములగు ఈషోడశకళలు పురుషభావమునుపొంది అట్లే అపురుషునియందు అస్తమును-లయమును పొందుచున్నవి. ఈప్రాణాదికళలయొక్క నామరూపము లట్లే నశించుచున్నవి. నామరూపములు నశించిన తరువాత ఏ తత్త్వమునశింపకయున్నదో ఆతత్త్వమునే బ్రహ్మవేత్తలు పురుషుఁడని వ్యవహరించుచున్నారు.విద్వాంసుఁడగుముముక్షువు సద్గురునిచేత ప్రాణాదికళాప్రళయమార్గము నెఱింగినవాఁడయి గురూపదిష్టమయిన విద్యచేత అవిద్యాకామ కర్మసంజాతములగు ప్రాణాదిషోడశకళలు నశించినవగుచుండఁగా అకళుఁడనం బఱగుచున్నాఁడు. మృత్యువనునది అవిద్యాకృతకళాదినిమిత్త మగుచున్నది. నిమిత్తభూతమగు కళాత్వము నశించుటచేత అకళుఁడగుటచేతనే అమృతుఁ డనియు చెప్పఁబడుచున్నాఁడు. ఈవిషయమునే యీ క్రిందిమంత్ర మీ విధముగ నిరూపించుచున్నది.

వివరణము:— ఆత్మకళలకుఁ గల సంబంధమునకు దృష్టాంతము:— సముద్రమునకు స్వరూపభూతమగుజలమును మేఘములుఆకర్షించుకొని భూమి యందు వర్షించుచున్నవి. ఆ వర్షింపఁబడినజలము గంగా యమునాదినామ

రూపోపాధులచేత సముద్రముకంటె భిన్నమయినవిగా వ్యవహరింపఁబడుచున్నవి. ఆ గంగా యమునాది నదీజలమే మఱల సముద్రమును పొందినదై గంగాయమునాది నామరూపోపాధులనువదలి సముద్రస్వరూపమునే ఎటుల పొందుచున్నదో అదేవిధముగా అవిద్యాకల్పిత నామరూపోపాధివశముచేత ఆత్మకంటె భిన్నముగఁదోఁచుచున్న జగత్తునందు విద్యచేత నామరూపోపాధివిభాగమును నిరసింపఁగా బ్రహ్మమాత్రమే శేషించుచున్నది.

౬-వ ప్రశ్నము—౬-వ మంత్రము.

మూ. అరా ఇవ రథనాభౌ కలా యస్మిన్ ప్రతిష్ఠితాః, తం వేద్యం పురుషం వేద యథా మా వో మృత్యుః పరివ్యథా ఇతి. ౬

పద. అరాః ఇవ రథనాభౌ కలాః యస్మిన్ ప్రతిష్ఠితాః, తం వేద్యం పురుషం వేద యథా మా వః మృత్యుః పరివ్యథాః ఇతి. ౬

టీ. అరాః=బండియొక్క ఆకులు, రథనాభౌ ఇవ=రథనాభియందువలె, యస్మిన్ = ఏపురుషునియందు, కలాః=ప్రాణాదిషోడశకళలు, ప్రతిష్ఠితాః= ప్రతిష్ఠితములయియున్నవో, వేద్యం = తెలిసికొనఁదగిన, తం=ఆ పురుషుని, యథా=ఏవిధముగా, వః=మిమ్ములను, మృత్యుః=మృత్యువు, మాపరివ్యథాః= బాధింపదో. తథా = ఆప్రకారము, వేద = తెలిసికొనుఁడు.

తా. అరములనఁగా బండిచక్రమునందుండు ఆకులు. ఆయరములు రథచక్రముయొక్క నాభియం దేవిధముగా ప్రవేశించియున్నవో ఆదేవిధముగా ప్రాణాదిషోడశకళలున్ను ఉత్పత్తి స్థితి లయకాలములు మూఁడింటి యందున్ను పురుషుని ఆశ్రయించియున్నవి. ఆప్రాణాదిషోడశకళలకు ఆత్మభూతుఁడును, తెలిసికొనఁదగినవాఁడును సర్వపరిపూర్ణుఁడగుటచేతను పుర

మనఁగా దేహము నధిష్ఠించియుండుటచేతను పురుషశబ్దవాచ్యుఁడు నగు నట్టి బ్రహ్మమును మీరు చక్కఁగా నెఱింగినయెడల మీకు మృత్యువునుండి భయమనునది కలుగఁజాలదు. అట్టిపురుషుని మీరు తెలిసికొననియెడల మృత్యుసంబంధమయిన దుఃఖము ననుభవింతురు. ఓ శిష్యులారా! మీకట్టి మృత్యుబాధ కలుగకుండుటకయి మీరు తెలిసికొనఁదగిన ఆపరమపురుషుని చక్కఁగా నెఱుంగుఁడు.

౬-వ ప్రశ్నము—౭-వ మంత్రము.

మూ. తాన్ హోవాచై తావదేవాహ మేత త్పరం బ్రహ్మ వేద నాతఃపర మస్తీతి. ౭

పద. తాన్ హ ఉవాచ ఏతావత్ ఏవ అహం ఏతత్ పరం బ్రహ్మ వేద న అతః పరం అస్తి ఇతి. ౭

టీ. అహం = నేను, పరం బ్రహ్మ = పరబ్రహ్మమునుగూర్చి, ఏతావత్ ఏవ = ఇంతమాత్రమే, వేద=ఎఱుంగుదును. అతః పరం=ఇంతకంటె వేఱుగా, న అస్తి ఇతి = లేదు అని, తాన్=ఆ శిష్యషట్కమునుగూర్చి, ఉవాచ హ = (పిప్పలాదమహర్షి) పలికెను.

తా. బ్రహ్మవిద్యార్థులయివచ్చి సంవత్సరపర్యంతము బ్రహ్మచర్య మొనర్చి యథోక్తరీతిగ జిజ్ఞాసులయి ప్రశ్నించిన సుకేశాది శిష్యషట్కమునకు పిప్పలాదమహర్షి వారువారు అడిగిన బ్రహ్మవిద్యాప్రశ్నలకు తగినసమాధానములను చెప్పినవాఁడయి కడపటవారితో నిట్లనిపలికెను:—"తెలిసికొనఁదగిన బ్రహ్మమునుగుఱించి నే నెఱింగినదంతయు మీ కుపదేశించితిని. ఇంతకంటె విశేషముగ తెలిసికొనఁదగినది ఏదియులేదు" అని చెప్పెను. ఇట్లుచెప్పుట యెందుకనఁగా "గురువుగారు వారికి తెలిసినంత మనకు బోధించినారు.

వారికికూడ తెలియని విశేషరహస్యవిషయము మఱికొంత యున్నదేమో" యనుసందేహము సుకేశాది మహర్షిషట్కమునకు కలుగవచ్చును. అట్టి సంశయము వారికి కలుగకుండుటకును, తాము కృతార్థులము అయితిమని వారికి సంతృప్తి కలుగుటకున్నూ ఇటుల చెప్పుటయే యుక్తమగుచున్నది.

౬-వ ప్రశ్నము—౮-వ మంత్రము.

మూ. తే తమర్చయంత స్త్వం హి నః పితా యోఽస్మాక మవిద్యాయాః పరం పారం తారయసీతి నమః పరమఋషిభ్యః నమః పరమఋషిభ్యః. ౮

పద. తే తం అర్చయంతః త్వం హి నః పితా యః అస్మాకం అవిద్యాయాః పరం పారం తారయసి ఇతి నమః పరమఋషిభ్యః నమః పరమఋషిభ్యః. ౮

టీ. తే=ఆసుకేశాది ౬ గురుమహర్షులు,, తం=ఆపిప్పలాదమహర్షిని, అర్చయంతః = పూజించినవారలయి, యః = ఏనీవు, అస్మాకం = మమ్ములను, అవిద్యాయాః=అవిద్యయను మహాసముద్రముయొక్క, పరంపారం = అవతలిగట్టును, తారయసి ఇతి = దాటించుచున్నాడవు కావున, త్వంహి= నీవే, నః = మాకు, పితా = తండ్రివి, పరమఋషిభ్యః = బ్రహ్మవిద్యాసంప్రదాయప్రవర్తకులగు మహర్షులకు, నమః=నమస్కారము. పరమఋషిభ్యః=బ్రహ్మవిద్యాసంప్రదాయప్రవర్తకులగు మహర్షులకు, నమః=నమస్కారము (అని పలికిరి).

తా. గురువుచేత ఈవిధముగా అనుశిష్టులయిన సుకేశాది ౬ గురుమహర్షు లీవిధముగా కృతార్థులయి గురువున కివ్వఁదగిన విద్యానిష్క్రియము లేదనువిషయము కొలఁగినవారలయి ఏమిచేసిరనఁగా పుష్పాంజలులతో పాద

ములందుపూజించి పాదములందు శిరస్సుంచి "నీవే మాకు తండ్రివి,నిత్యమును, అజరామరమును, అభయమును అగు బ్రహ్మశరీరమును విద్యాదానమొనర్చి మాకు కలుగఁజేసితివి, అవిద్యారూపమయినట్టియు, విపరీతజ్ఞానమయమై నట్టియు, జన్మజరామరణరోగదుఃఖాదిరూపమయినట్టియు సంసారసముద్రమును జ్ఞానమను తెప్పచేత దాటించి పునరావృత్తిరహితమును, మోక్షాఖ్యమును అగు ఒడ్డు (అవతలిగట్టు)ను మమ్ములను పొందించితివి కావున స్థూలదేహోత్పాదకుఁడగు పితకంటె నీవే పూజ్యుఁడవు. "బ్రహ్మవిద్యాసంప్రదాయప్రవర్తకులగు మహర్షులకు నమస్కారము. బ్రహ్మవిద్యాసంప్రదాయప్రవర్తకులగు మహర్షులకు నమస్కారము" అని పలికిరి. ఇట్లు రెండుపర్యాయములు చెప్పుట ఆదరార్థమనియు, గ్రంథసమాప్తిసూచనార్థమనియు నెఱుంగునది.

## ఉత్తరశాంతిపాఠము.

మూ. భద్రం కర్ణేభి శ్శృణుయామ దేవాః
భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః,
స్థిరై రంగై స్తుష్టువాగ్ంస స్తనూభిః
వ్యశేమ దేవహితం యదాయుః,

మూ. స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః,
స్వస్తి నః పూషా విశ్వవేదాః,
స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః
స్వస్తి నో బృహస్పతి ర్దధాతు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

పద. పదచ్ఛే[illegible] తాత్పర్యవివరణములను ఉపనిషత్ప్రారంభమునఁగల పూర్వశాంతి[illegible]ందు గాంచునది.

ప్రశ్నోపనిషత్తు సమాప్తము.

ప్రశ్నోపనిషత్తు ౬-వ ప్రశ్నమునకు సంబంధించిన గ్రంథభాగములు —

అనుభూతిప్రకాశము ౭-వ అధ్యాయము.

ఆత్మపురాణము ౧౭-వ అధ్యాయము.

---

శ్లో. కనుపర్తికులోత్పన్న వేంకట్రామసుధీశితుః,
కైవల్యనవనీతాది గ్రంథకర్తుస్తనూభువా.
సుధీజనవినీతేన శ్రీమార్కండేయశర్మణా,
సంప్రేరణాచ్ఛ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిణః.
శాకాబ్దేవేదబాణేభచంద్ర (౧౮౫౪) సంఖ్యావిరాజితే,
ఆంగీరసే భాద్ర కృష్ణదశమీ భానువాసరే,
ప్రశ్నోపనిషదోవ్యాఖ్యారచితాహ్యాంధ్రభాషయా,
అనాద్యవిద్యావ్యామోహ తమోనిరసనే రవిః,
అనయా వ్యాఖ్యయా ప్రీయాచ్చిదానందసరస్వతిః.

# శ్రీ విద్యారణ్యవిరచితే
# అనుభూతిప్రకాశే

## సప్తమోఽధ్యాయః.

## ప్రశ్నోపనిషద్వివరణరూపః.

### ప్రథమప్రశ్నవివరణమ్.

ఆథర్వణే పిప్పలాద ష్షణ్మునిభ్యో యదబ్రవీత్, తత్సర్వం ప్రవివిచ్యాత్ర ప్రవక్ష్యామి పృథక్పృథక్. ౧. మునయో వేదతాత్పర్యా త్సగుణబ్రహ్మచింతకాః, పరం బ్రహ్మాపేక్షమాణాః సమిద్ధస్తా గురుం యయుః. ౨. గురూపసత్తిసంపూర్త్యై వర్షం గుర్వంతికే ఉవసన్, సమ్యక్ ఫలతి విద్యైషా వార్షిక్యా గురుసేవయా. ౩. కాత్యాయనోఽపృచ్ఛదాదౌ స్థూలదేహాజనిక్రమమ్, ఫలం త్వపరవిద్యాయా స్తత్ర సృష్టిభవిష్యతి. ౪. కర్మోపాస్తిశ్చాపరస్యాం విద్యాయాం శ్రూయతే ద్వయమ్, తత్ఫలం జన్మ కష్టం తదిత్యభిప్రేత్య వర్ణ్యతే. ౫. ప్రజాపతిః ప్రజాకామో విరాట్సృష్టే రనంతరమ్, స్రష్టవ్యాలోచనాఖ్యం త త్తపః కృత్వాఽసృజ త్ప్రజాః. ౬. భోగ్యభోక్త్రాత్మకం ద్వంద్వం రయిప్రాణాఖ్య మాదితః, సృష్ట్వాఽభిమానినౌ దేవౌ చంద్రాదిత్యౌ చ సృష్టవాన్. ౭. మూర్త మోషధ్యాది భోగ్యం శబ్దగంధరసాదికమ్, అమూర్తమనయో ర్వృద్ధిం దేవ శ్చంద్రః కరోతి హి. ౮. ఆదిత్య ఉద్య న్భోక్తౄణాం తత్తద్దిగ్వర్తినా మిమాన్, ప్రాణా న్ప్రవర్తయే ద్భోక్తౄ నేతే ఽన్నం భుంజతే తతః. ౯. చంద్రః స్థితి మహోరాత్రం

సూర్య స్సంపాదయత్యతః, తత్సమూహస్వరూపో ఽసౌ కాల స్సంవత్సరో ఽభవత్. ౧౦. యద్యదుత్పద్యతే తత్తత్స్యా దుపాధిః ప్రజాపతేః, ప్రజాపతి ర్వత్సరాత్మా స పున ర్ద్వివిధో ఽభవత్. ౧౧. అథూతాం వత్సరాంశౌ ద్వావయనే దక్షిణోత్తరే, చంద్రాదిత్యౌ తత్ర దేవౌ దక్షిణోత్తరమార్గయోః. ౧౨. ఇష్టాపూర్తకృత శ్చంద్రం యాంతి దక్షిణమార్గతః, ఆవర్తంతే పున స్తత్ర క్రముక్తి ర్న విద్యతే. ౧౩. యోగిన స్సగుణధ్యానా ద్రవి ముత్తరమార్గతః, గత్వా తన్మండలం భిత్వా బ్రహ్మలోకం వ్రజంతి హి. ౧౪. ఆసీ త్ప్రజాపతి ర్మాసః పక్షౌ శుక్లేతరౌ విభూ, యౌ తయో శ్చ రవి శ్చంద్రో ఽభిమంతారౌ పృథ క్స్థితౌ. ౧౫. రవిధ్యాయీతు కృష్ణేఽపి కుర్వఞ్శుక్లఫలం వ్రజేత్, శుక్లపక్షే ఫలాధిక్యం శాస్త్రోక్తం కామ్యకర్మణాం. ౧౬. ప్రజాపతి రహోరాత్రరూపో ఽభూ దహ్నిదేవతా, రవిశ్చంద్రో రాత్రిదేవోరాత్రావేవ రవి స్తతః. ౧౭. భోక్తృభోగ్యాత్మకం ద్వంద్వం సృష్ట్వా ఽప్యేష ప్రజాపతిః,అన్నరూపో ఽభవ త్తస్మా దన్నా ద్రేతస్సముద్భవః.౧౮. రేతసోఽమూః ప్రజా జాతా రేతస్సేకం ప్రజాపతేః, వ్రతం చరంతి చే త్పుత్రం పుత్రీం చోత్పాదయంతి హి.౧౯. బ్రహ్మచర్యరతా ఊర్ధ్వరేతసో బ్రహ్మచింతకాః, బ్రహ్మలోకం వ్రజంత్యన్యే నిస్తాపసా న యాంతి తమ్. ౨౦. కాత్యాయనేన య త్పృష్టం హేయం జన్మ తదీరితమ్.

## ద్వితీయప్రశ్నవివరణమ్.

భార్గవ స్స్వాత్మదేహస్య స్థూలే ఽప్రాక్షీ ద్వివేచనమ్. ౨౧. తస్మిన్వివేచితే స్థూలస్యానాత్మత్వం స్ఫుటం భవేత్, ధారకో ద్యోతకః శ్శ్రేష్ఠ ఇత్యప్రాక్షీ దసౌ త్రయమ్. ౨౨. దేవాః కతి స్థూలదేహం ధారయంత్యత్ర ధారణమ్, ద్వివిధం జననం తస్య ప్రేరణం చేతి తద్ద్వయమ్. ౨౩. జ్ఞానవర్గే క్రియావర్గే స్థితాః కే భాసయంతి తమ్, ప్రేరణాఖ్యే ధారణే ఽస్మిన్

శ్రేష్ఠో దేవేషు కో భవేత్. ౨౪. కాఠిన్యం చ ద్రవోష్ణత్వే చలనం ఛిద్ర మిత్యమీ, దృశ్యంతేఽంశాః పంచభూతజన్యోఽతో దేహ ఇష్యతే. ౨౫. వాక్పాణ్యాదిః క్రియావర్గః క్రియాం కుర్వన్న భాసయేత్, జ్ఞానవర్గో మనశ్చక్షురాదికో భాసయే ద్వపుః. ౨౬. ప్రేరణాఖ్యాం ధారణాం తు ప్రాణ ఏవ కరోతి హి, భూతేంద్రియాభిమానిన్యో దేవతా గర్వ మాప్నువన్. ౨౭. వయం దేహ మవష్టభ్య ప్రేరయామో గృహాదిషు, ప్రాణదేవో ఽన్యదేవానా మేతం గర్వం న్యవారయత్. ౨౮. మాఽయం మా ప్రాప్నుత భ్రాంతి మహమేవాత్ర పంచధా, ప్రాణాపానాదిభి ర్భాగై ర్ధారయామి హ్యదో వపుః. ౨౯. తా నవిశ్వసతో దేవా న్విశ్వాసయితు మేష తు, దేహా న్నిర్గంతు ముద్యుక్తో హ్యసన్ దేవాశ్చ విహ్వలాః. 3౦. స్థితే స్వరాజ్ఞి తిష్ఠంతి నిర్గచ్ఛంతిచ నిర్గతే, మధుకృ న్మక్షికా దేవా శ్చాస న్ప్రాణవశా స్తథా. 3౧. ప్రాణః సూత్రం తేన బద్ధాః సర్వే తత్తద్వశా ఇమే, ఉత్క్రాంతిం వారయంత స్తే ప్రాణం తుష్టువు రాదరాత్. 3౨. దేహో ఽకించిత్కరః ప్రాణ ఏవ సంసారకారణమ్, భార్గవో సిశ్చకాయేత్థం పిప్పలాదేన బోధితః. 33. క్రమముక్తి ర్హేతు రస్య ప్రాణస్య ధ్యాన మిత్యసౌ,

## తృతీయప్రశ్నవివరణమ్.

కౌసల్యః ప్రాణవిషయాన్ షట్ప్రశ్నా నకరో త్స్ఫుటమ్. 3౪. ప్రాణో ఽయం కుత ఉత్పన్నః కథ మేష వపు ర్వ్రజేత్, స్వరూపం ప్రవిభజ్యైష కథం దేహేఽవతిష్ఠతే. 3౫. కేన వృత్తివిశేషేణ దేహా దుత్క్రాంతి మాప్నుయాత్, బాహ్యం జగ త్కథం ధత్తే తస్యాధ్యాత్మధృతిః కథమ్. 3౬. ఉపాస్తిశ్రద్ధయా సర్వం విశేషం పృష్టవా నితి, తుష్టో గురు రువాచైషాం ప్రశ్నానాం స్పష్ట ముత్తరం. 3౭. పరమాత్మన ఉత్పన్నః ప్రాణ ఆత్మా త్వవిక్రియః, అవికృత్యైవ దేహం స్వం దేహచ్ఛాయా యథోచితా. 3౮. ఛాయా

ఽన్యత్రైవ ద్రష్టా చేత్ప్రాణో ఽప్యాత్మని కల్పితః, యథా దర్పణదీప్త్యాది ర్హాయోపాధి స్తథాఽఽత్మనః. ౩౯. పూర్వకల్పకృతం కర్మ మనసా య త్తదేవ హి, ప్రాణస్య స్థూలదేహేషు సమాగమనకారణం. ౪౦. గ్రామే ష్వధికృతా న్సమ్రా డ్వినియుంక్తే యథా పృథక్, ప్రాణో వృత్తీః స్వకీ యస్థా వినియుంక్తే యథాయథం. ౪౧. మలమూత్రవిసర్గార్థ మపానం స్థాప యే దథః, ముఖనాసికయోః కుర్వ న్స్వయం శ్వాస మవస్థితః. ౪౨. సమా నః స్థాపితో మధ్యే భుక్త మన్నం సమం నయేత్, అన్నాప్యాయనతో మూర్ధచ్ఛిద్రైః సప్తవిధో ఽభవత్. ౪౩. హృత్పుండరీకే జీవాత్మా స్థిత స్తద్బ హుభి ర్వృతం, నాడీభేదై ర్మూలనాడీసంఖ్యాచైకాధికం శతం. ౪౪. ప్రత్యేకం శతసంఖ్యా స్స్యుశ్శాఖానాడ్య స్తథా పునః, ద్వాసప్తతిసహస్రాణి ప్రతిశాఖాః ప్రకీర్తితాః. ౪౫. తాసు సర్వాస్వవస్థాయ వ్యానో ఽయం కురుతే బలం, కరోత్యుదాన ఉత్క్రాంతిం కంఠస్థో హ్యాన్యజన్మనే. ౪౬. విభజ్య పంచధాఽఽత్మాన మేవం దేహే వ్యవస్థితః, ఉదానవాయునోత్క్రాంతి రుక్తా బహి రథోచ్యతే. ౪౭. ఆపోభూమివియద్వాయుతేజసాం యే ఽభి మానినః, దేవ స్తద్రూపతః ప్రాణో ధత్తే బాహ్య మిదం జగత్. ౪౮. పున స్తద్దేవతారూపః శారీరాం శ్చక్షురాదికాన్, ప్రాణాదీ ననుగృహ్ణాతీ త్య ధ్యాత్మం ధారణం భవేత్. ౪౯. రవే రనుగ్రహ శ్చక్షుష్య స్తి తద్వ త్పరే ష్వపి, అపానాదిషు భూమ్యాదే రుపకారో ఽస్తి శాస్త్రతః. ౫౦. తేజో దేవతయోదానో ఽనుగృహీతో యత స్తతః, శారీరోష్ణ్య ప్రశాంతే ఽస్మా ద్దేహా ద్దేహాంతరం వ్రజేత్. ౫౧. మనస్యేకీభవంత్యాదా వింద్రియాణి తదాత్మనః, యం దేహం భావయే త్తత్ర యాతి ప్రాణ స్సజీవకః. ౫౨. షట్సు ప్రశ్నేషు నిర్ణీతం ప్రాణం ధ్యాయతి యః పుమాన్, సోపాధిక బ్రహ్మ వేద సక్రమేణ విముచ్యతే. ౫౩. బ్రహ్మలోకాంతసంసారో ఽపర విద్యాఫలం తతః,

## చతుర్థప్రశ్నవివరణమ్.

గార్గ్య స్తు పరవిద్యార్థం పంచ ప్రశ్నా నవోచత. ౫౪. కాని స్వపంతి కాన్యత్ర జాగ్రతి స్వప్నదృక్చకః, సుప్తౌ సుఖం భవే త్కస్య జగత్కస్మి న్విలీయతే. ౫౫. దశేంద్రియాణి బాహ్యాని స్వపంత్యంత ర్ధియా సహ, రశ్మయోఽస్తం యథా యాంతి సంధ్యాయాం రవిణా సహ. ౫౬. శ్రవణాది క్రియా నైవ సుప్తత్వా దితి గమ్యతే, తదాఽపి జాగ్రతి ప్రాణాః శ్వాసాదే రవిలోపనాత్. ౫౭. జాఠరాగ్నిః పటు ర్భూత్వా భుంక్తే జరయతే తదా, ప్రాణాన్ యాగాగ్నిరూపేణ ధ్యాత్వా యాగఫలం వ్రజేత్. ౫౮. బాహ్యేక్షాణా ముపరమే మనోఽనుపరతం యదా, జీవాత్మా తదుపాధి స్సన్ సదా స్వప్న మవేక్షతే. ౫౯. నాడీషు సంచర జ్జీవో నానాజన్మభి రార్జితాః, వాసనా వీక్షతే సోఽయం స్వప్న ఇత్యభిధీయతే. ౬౦. హృచ్ఛిద్రాణ్యావృతాని స్యుః సుప్తౌ పిత్తాఖ్యతేజసా, చిత్తోపాధికజీవోఽపి పిత్తేనాత్రాభిభూయతే. ౬౧. దుఃఖవృత్త్యుదయ శ్చిత్తే నాస్తి ఛిద్రనిరోధతః, ఆత్మానందః స్వప్రకాశ స్తదా జీవస్య తిష్ఠతి. ౬౨. సుప్తౌ చ ప్రలయే ముక్తౌ జగదాత్మని లీయతే, నివాసవృక్షే లీయంతే సంధ్యాయాం పక్షిణో యథా. ౬౩. తన్మాత్రాణి చ భూతాని జ్ఞానకర్మేంద్రియాణ్యపి, అంతఃకరణభేదాశ్చ శక్తీ జ్ఞానక్రియాత్మకే. ౬౪. ఏతేషాం విషయా స్సర్వే ద్రష్టృశ్రోత్రాదినామకాః, జీవోఽంతఃకరణస్థోఽపి జగ త్సర్వ మిదం భవేత్. ౬౫. నకించి ద్భాతి నిద్రాయాం లీనం స్యా త్తదపేక్షయా, సర్వేషాం ప్రలయే యద్వ న్ముక్తౌ తత్త్వవిద స్తథా. ౬౬. పరమాత్మా లయాధారో యథా తద్వ త్స్థితే రపి, ఆధార స్తేన జగతః పరమాత్మోపలక్ష్యతాం. ౬౭. ఉపలక్షయితా జీవో బుద్ధౌ చిత్ప్రతిబింబకః, ఉపలక్ష్యం బ్రహ్మ తత్తు స్యా దచ్ఛాయాదిరూపకం. ౬౮. ఛాయా తమ స్తేన హీనం శరీరత్రయవర్జితం, లోహిత్యాదిగుణై ర్హీనం శుభ్రం క్రోధాద్యభావతః. ౬౯. అక్షరం నాశహేతూనా

మభావా ద్బ్రహ్మ తాదృశాం, యో జానాతి స సర్వజ్ఞః సర్వాత్మా చ భవే
త్ఖలు. ౨౦.

## పంచమప్రశ్నవివరణమ్.

సత్యకామస్తు పూర్వోక్తబ్రహ్మానుభవసాధనం, ప్రణవధ్యాన మప్రాక్షీ
త్ఫలభేదేన సంయుతం. ౨౧. లోకేషు జ్ఞానకర్మభ్యాం సాధ్యేషు కతమం
వ్రజేత్, ఆమృతి ప్రణవధ్యాయీ సవిశేష మిదం వద. ౨౨. శృణ్వోంకారః
ప్రతీకంస్యా దపరస్య పరస్యచ, బ్రహ్మణో ఽన్యతర ద్బ్రహ్మ ప్రణవేన
విచింతయేత్. ౨౩. విరాడాద్యపరం తద్వ త్సత్యజ్ఞానాత్మకం పరం, మాత్రా
త్రయవిభక్తం త దపరం బ్రహ్మ చింతయేత్. ౨౪. విరాడకారః సూత్రాత్మో
కారో హ్యవ్యాకృతం పునః, మకార ఇతి విజ్ఞేయో విభాగో ఽపరచింతనే.
౨౫. సూత్రవ్యాకృతివిజ్ఞానహీనో యది విచింతయేత్, విరాణ్మాత్రం
త మోంకారం తదా ఽపి వ్యర్థతా న హి. ౨౬. ఋగాఖ్యదేవా స్సహసా
భూర్లోకం ప్రాపయంతి తమ్, పూర్వవాసనయా యోగ మభ్యస్య త్యధికం
పునః. ౨౭. విరాట్సూత్రాత్మకం మాత్రాద్వయం ధ్యాత్వా తు నీయతే,
యజుర్వేదై స్సోమలోకం పునరావృత్తిసంయుతం. ౨౮. విరాట్సూత్రా
వ్యాకృతాఖ్యం త్రిమాత్రం ప్రణవం స్మరేత్, సామవేదై ర్బ్రహ్మలోకం
నీయతే ముక్తికారణం. ౨౯. సమస్తజీవసంఘాఖ్య స్సూత్రాత్మా యః
పరో ఽన్యతః, తస్మా దపి పరం బ్రహ్మ తత్త్వం య త్త దవేక్షతే. ౩౦.
క్రమముక్తి ర్భవే దిత్థ మపరబ్రహ్మచింతనాత్, ఓంకారేణ పరం బ్రహ్మ
ధ్యాత్వైతత్త్వాచ ముచ్యతే. ౩౧. శాంతం జరామృత్యుహీన మభ
యం బ్రహ్మ యత్పరమ్, తచ్చోంకారేణ విద్వాన్ యః సో ఽన్వేతీతి
పృథక్ శ్రుతమ్. ౩౨. ముక్తా ప్రాప్యం పరం బ్రహ్మ యత్తస్య ప్రత్యగాత్మ
తామ్,

## షష్ఠప్రశ్నవివరణమ్.

బుభుత్సుస్సన్ భరద్వాజః పురుషం ప్రష్టు మిచ్ఛతి. ౧౩.రాజపుత్రః షోడశభిః కలాభిః పురుషం యుతమ్, అపృచ్ఛ న్మాం న వేదాహం వద తం పురుషం మునే. ౧౪.శృణ్వసౌ పురుషో దేహే హృన్మధ్యే భాసతే సదా, తస్మి న్ప్రాణాదినామాంతం మాయయోత్పాదితాః కలాః. ౧౫. ప్రాణః శ్రద్ధా ఖాదిభూతపంచకం చేంద్రియం మనః, అన్నం వీర్యం తపో మంత్రాః కర్మ లోకా శ్చ నామ చ. ౧౬.ఆరోపితాః కలా యస్మిన్ పూర్ణో ఒసౌ పురుష స్తతః,ఉపలబ్ధి స్తథా ఒప్యస్య దేహమధ్యే ప్రశస్యతే. ౧౭. చిద్రూపతా ఒత్ర విస్పష్టా దర్శనశ్రవణాదిభిః, ఆప్తైతి జీవతా దేహే స్థితే పూర్ణత్వబోధనాత్. ౧౮.జీవత్వోపాధికోపాధిః ప్రాణ స్తస్మా జ్జనై స్సదా, ప్రాణోత్క్రాంతిస్థితీ స్యాత్మన్యారోప్యేతే ముముక్షుభిః. ౧౯. కస్మి న్నుత్క్రాంత ఉత్క్రాంతి మాప్స్యామీతి విచారయన్, పరమాత్మా ఒసృజ త్ప్రాణా జ్జనారోపో భవే త్తతః. ౨౦.జీవత్వస్యారోపితస్య నివృత్త్యర్థం చిదాత్మని,దేహస్థే పూర్ణరూపేణ పురుషత్వం విబుధ్యతామ్. ౨౧. జగత్ప్రాణాది నామాంతం సర్వమస్మి న్ప్రకల్పితమ్, సర్వాధిష్ఠానరూపత్వాత్ పూర్ణత్వ ముపపద్యతే. ౨౨. నదీష్వబ్ధిం ప్రవిష్టాసు లీయతే రూపనామనీ, కలాస్వాత్మని బోధేన లీనస్వాత్మాఒబ్ధివత్ స్థితః. ౨౩. ఏషో ఒకలో ఒమృతః పూర్ణ శ్చిదాత్మా ముక్త ఉచ్యతే, ఏవం బోధయితుం సర్వే వేదాంతాః సంప్రవర్తితాః. ౨౪. కలాః ప్రతిష్ఠితా యస్మిన్ రథనాభౌ వరా ఇవ, తం వేద్యం పురుషం సర్వే జానీధ్వం మృత్యుహానయే. ౨౫. కాత్యాయనాదయ స్సర్వే శృణుధ్వం మునిపుంగవాః, ఏతావ దేవ బ్రహ్మాహం వేద్మి నాతో ఒధికం క్వచిత్. ౨౬. మునయో ఒప్యర్చ్యయంత స్తం పిప్పలాదం వచో ఒబ్రువన్,సంసారభయతో ఒస్మాకం పాలనా త్త్వం హి నః పితా. ౨౭. అవిద్యాయాః పరం పారం య స్తారయతి తస్య తే, శుశ్రూషా ముచి

తాం కర్తుం న శక్తాః ప్రణతిం వినా. 98. గురుభ్యః పరమర్షిభ్యో భూయో భూయో నమోనమః, ఇత్యేవం పిప్పలాద స్తా న్మునీ ననుగృహీతవాన్. ౯౯. వేదై శ్చతుర్భి రుత్పన్నా విద్యేయం బ్రహ్మగోచరా, ప్రకాశితా ఽత స్సంతుష్యా ద్విద్యాతీర్థమహేశ్వరః.

ఇతి శ్రీవిద్యారణ్యవిరచితే అనుభూతిప్రకాశే,
ప్రశ్నోపనిషద్వివరణం నామ
సప్తమోఽధ్యాయః.

శ్రీ గణేశాయనమః.

# ఆత్మపురాణే

## సప్తదశోఽధ్యాయః.

## ప్రశ్నోపనిషద్వివరణరూపః.

---

### ప్రథమప్రశ్నవివరణమ్.

శ్రుత్వా ఽథర్వోక్తవిజ్ఞానం శిష్యో గురు మభాషత, పిప్పలాదేన సంప్రోక్తం శ్రోతుకామో గురో ర్ముఖాత్. ౧. భగవ న్మైత్రేయేణ యదుక్తం బ్రహ్మవేదినా, ప్రజాసంవాదసహితం, వైరాగ్యజ్ఞానకారణం. ౨. వామదేవానుభూతే శ్చ వర్తనేన సమన్వితం, తథా కౌషీతకిప్రోక్తం యత్ర శక్రప్రతర్దనౌ. ౩. అజాతశత్రుబాలాకీ గురుశిష్యౌ మహాధియౌ, ఆదత్యస్యాపి విజ్ఞానం యత్ర వంశ స్తయో రితః. ౪. అశ్వినో ర్యత్ర సంవాదో మంత్రద్రష్ట్రా మహాత్మనా, దధ్యఙ్ఙాథర్వణో యత్ర క్లేశ మేతత్కృతే హ్యగాత్. ౫. యాజ్ఞవల్క్యభిధో భాను ర్మునిదైత్యా ననేకశః, తిరస్కుర్వ న్విదగ్ధాఖ్యం తమో యత్ర వ్యపాకరోత్. ౬. జనకస్య చ మైత్రేయ్యాః స్వగోభిర్బ్రహ్మసంతతం, వ్యదర్శయ న్మహాతేజాః స్వస్యాస్తమయతః పురా. ౭. శ్వేతాశ్వతరనామాఽపి యతీంద్రా నభ్యభాషత, కఠశ్చ ద్విజశార్దూల స్తిత్తిరిశ్చ మహామనాః. ౮. యమో యత్ర గురుః శిష్యో నచికేతాశ్చ ధీధనః, వరుణశ్చ భృగు స్తద్వ ద్వేనానుభవకీర్తనమ్. ౯. సర్వసాధనసంఘాతే భూయా స్సన్న్యాస ఇత్యపి, జాబాలాదే శ్చ విజ్ఞానం సన్న్యాసాదిసమాశ్రయమ్. ౧౦. సంవర్తాద్యై శ్చ కరణం సన్న్యాసస్య మహాత్మభిః, వైరాగ్యం

తస్య కాలశ్చ యోగాది స్తస్య కారణం.౧౧. విరక్తో ఽత్రాధికారీ చ వేషో
దండాదిధారణం, ఆచారో బ్రహ్మచర్యాది ర్బ్రహ్మజ్ఞానాం మహాం స్తథా.
౧౨. సామాధ్యాయత్రయస్యార్థో జైమిని రేతై ర్మునిసత్తమాః, గురవో ఽపిచ
శిష్యాశ్చ హ్యారుణిః శ్వేతకేతుకః. ౧౩. సనత్కుమారో భగవా న్నారదో
దేవదర్శనః, బ్రహ్మా లోకగురు స్తద్వ దుభా వింద్రవిరోచనా.౧౪.ఇంద్రస్య
బ్రహ్మవిద్యాగురోః ప్రసాదా దాత్మబోధనమ్, విచిత్రం స్వాత్మవిజ్ఞానం
యచ్చ కేనేషితేరితమ్. ౧౫. అథర్వణో చ యద్బ్రహ్మ ప్రోక్తవా న్స్వసుతా
య హి, శౌనకాంతా హి యస్యోక్తా వేదే శిష్యపరంపరా. ౧౬. మహ్య
మేత త్సమాఖ్యాతం సర్వం విస్తరశో గురో, త్వయా పునఃపునః శ్రోతు
మిద మిచ్ఛామ్యహం విభో. ౧౭. పిప్పలాదో మునీ సాహ షట్ప్రశ్నీ
ఉత్తరం హి యత్. అంతే ప్రోక్తం త్వయా మహ్యం పూర్వాధ్యాయస్య
శోభనమ్. ౧౮. ఇత్యుక్తో గురు రప్యాహ కథాం ప్రశ్నసమీరితామ్, బ్రహ్మ
జ్ఞానకరీం సమ్యఙ్నశ్శ్రోత్రసుఖావహామ్. ౧౯. కదాచి త్కుత్రచి ద్దేశే
మునయో మిలితా ఇమే, అస న్పరస్పరం స్నిగ్ధాః కృతపౌర్వాహ్ణికక్రియాః.
౨౦. భారద్వాజః సుకేశా చ సత్యకామో ఽపిశైబ్యకః, గార్గ్యః సౌర్యా
యణి స్తద్వ త్కౌసల్య శ్చాశ్వలాయనః. ౨౧. వైదర్భి ర్భార్గవ స్తద్వ
త్సుతు కాత్యాయనో ఽపిచ,కబంధీ షష్ఠ ఏతేషాం సర్వవేదార్థవేదినామ్.౨౨.
షడంగసహితా న్వేదా నధీత్య వివిధాః క్రియాః,కుర్వాణాః పరమం బ్రహ్మ
సమిచ్ఛంతో యశోఽన్వితాః. ౨౩. ఇదం విచారయామాసు రస్మభ్యం కో
ఽత్ర వక్ష్యతి,బ్రహ్మిష్ఠః శ్రోత్రియో ఽస్మత్తో గురు రప్యధిక శ్చయః.౨౪.
ఇతి చింతయతాం తేషాం పిప్పలాదో మునీశ్వరః, భగవాన్ స్వేచ్ఛయైవా
యా త్తం దేశం బ్రహ్మవిత్తమః. ౨౫. త మాయాంతం విలోక్యాథ దూరత
స్తే మునీశ్వరాః, ఇద మూచు ర్హృష్టచిత్తా ఏష సర్వం హి వక్ష్యతి. ౨౬.
తస్మిన్ సమాగతే సర్వే స్వాసనేభ్య స్సముత్థితాః, బద్ధాంజలిపుటా ఊచు
ర్నమస్కృత్య చ తం విభుమ్. ౨౭. సమిధాదికరా భూత్వా యథాశాస్త్రం

మహాధియః, భగవ న్సర్వఏవై తే వయం సంసారతాపతః. ౨౮. భీతా స్త్వాం శరణం ప్రాప్తాః శాధ్యస్మాన్ శరణాగతాన్, ఏవముక్తో ఽథ తై ర్విప్రైః పిప్పలాదో మునీశ్వరః. ౨౯. ఇదం వచన మాహైతా న్మునీ న్సర్వా న్మహామతిః, శ్రద్ధావతే ఽపి న బ్రూయా దసంవత్సరవాసినే. ౩౦. గురు శ్శిష్యాయ విప్రా స్త ద్భవద్భి రపి గమ్యతే, తతో భవంతో మునయో యద్యపి స్యుః స్వభావతః. ౩౧. తాపసా బ్రహ్మచర్యాదినిరతాః సర్వదైవహి, తథా ఽపి భూయ ఏవాపి సమీపే మేఽత్ర వత్సరం. ౩౨. బ్రహ్మచర్యాదినిరతా వాసంకుర్వంతు తాపసాః,తతో ఽహం భవతాం ప్రశ్నా న్సర్వా న్వక్ష్యామి సర్వథా. ౩౩. యావద్జ్ఞానం భవద్భి శ్చ ద్రోచతే త ద్విధీయతాం, ఏవ ముక్తే తథా చక్రు స్తే సర్వే శ్రద్ధయా ఽన్వితాః. ౩౪. ప్రణిపత్య మహాత్మానం వత్సరే విగతే సతి, కాత్యాయనః కబంధీ చ సమాగమ్యేద మబ్రువీత్. ౩౫. భగవన్ కుత ఏవేమాః ప్రజాః కారణతో జనిం, ప్రాప్నువంతీహ తన్మహ్యం వద త్వం మునిసత్తమ. ౩౬. ఏవ ముక్తే విరాజ స్స సృష్టి మాహ మునీశ్వరః, పరిత్యజ్య మహాసృష్టిం విజ్ఞాతాం తేన శాస్త్రతః. ౩౭. ప్రజాపతిః పురా సృష్టిం సిసృక్షు ర్జగ దీశ్వరః, పర్యాలోచ్య ససర్జాదా వగ్నీషోమౌ మహామతిః. ౩౮. అగ్నిః ప్రాణ స్తథా ఽఽదిత్యః సర్వదిక్కారణః పుమాన్, విశ్వరూప స్సువర్ణాభో జాతవేదాః పరాయణం. ౩౯. జ్యోతిరాత్మా సహస్రార్చి ర్బహుధా ప్రాణ శ్శతాత్మకః, సంవత్సరార్ధసంజ్ఞం యత్కథితం చోత్తరాయణం. ౪౦. ఆస్థితా యేన గచ్ఛంతి హ్యుపాస్యాత్మాన మంజసా, ఏతం భిత్వా మహాత్మాన మాదిత్య మమితౌజసం. ౪౧. తాపసా బ్రహ్మచర్యాదిసంపన్నా యత్ప్రయాంత్యదః, ప్రాణాయతన మేతద్ధి కథితం వేదవాదిభిః. ౪౨. అమృతం చాభయం చైతత్ స్థానకం పరమం తథా, బ్రహ్మలోకాభిధం సూర్యా త్పరతో యద్ధి వర్తతే. ౪౩. అస్మిన్ గతాః పునర్నైతే ఆవర్తంతే కదాచన, బ్రహ్మవిజ్ఞానసంపన్నా బ్రాహ్మణా హ్యూర్ధ్వరేతసః. ౪౪. శుక్లపక్షో ఽపి దివసః ప్రోక్తో ఽగ్నిః ప్రాణరూప

ధృక్, సోమాత్మకోఽయం భగవాం శ్చంద్రమా దక్షిణాయనం, ౪౫. యేన
యాంతి మహాత్మానో ధార్మికా శ్శ్రద్ధయాఽన్వితాః, కృష్ణపక్ష స్తథా
రాత్రి ర్యస్యాం రతి ముపేయుషాం. ౪౬. బ్రహ్మచర్యం భవే న్నిత్యం గృహ
స్థానాం స్వయోషితి, అగ్నిషోమాత్మకం యత్తు మిథునం వత్సరో హి సః.
౪౭. పంచర్తురూపీ భగవాన్ మాసద్వాదశరూపభృత్, ఋతుషట్కార ఆసీ
నః సూర్య శ్చక్రే సదైవ యః. ౪౮. ద్యులోకస్థో ఽత్ర పర్జన్యహేతు
రుక్తః పితా హి యః, అగ్నిషోమాత్మకస్యాస్య సచాన్నం స్యా న్మహాత్మనః.
౪౯. అన్నా త్సంధుక్షితా ద్రేతో రేతస శ్చ ప్రజా ఇమాః, జాయంతే
వివిధా ఏవ మగ్నిషోమా హి కారణం. ౫౦.

## ద్వితీయప్రశ్నవివరణమ్.

అథోపరత ఏతస్మి న్విదర్భి ర్భార్గవో ఽబ్రవీత్. దేవాః కత్యేవ
భగవన్ జగతో ఽస్య విధారకాః. ౫౧. కతరే వాఽత్ర కర్తారః ప్రకా
శస్య చ కః పుమాన్, ఏతేషు శ్రేష్ఠ ఏత న్మే సర్వం వద మహామునే. ౫౨.
ఏవ ముక్తో ఽథ తం ప్రాహ పిప్పలాదో మునీశ్వరః, పంచభూతాని వాగా
ద్యా ఉక్తా ఏకాదశైవ తే. ౫౩. ప్రాణశ్చ సర్వదేహానాం ధారకాః పరికీర్తి
తాః, జ్ఞానేంద్రియాణి పంచాపి తత్ప్రకాశస్య హేతవః. ౫౪. విశేషతో
మన స్తత్ర ప్రకాశే కారణం స్మృతం, శ్రేష్ఠో విధారక శ్చైవ పంచవృత్తి
ర్వపు స్థితః. ౫౫. ప్రాణ స్తేన వినిర్ముక్తే శరీరే నాస్తి ధారణం, ప్రాణే సతి
శరీరేఽస్మిన్ వాగాది రవతిష్ఠతే. ౫౬. నిర్గచ్ఛంతి చ నిర్యాతే మధునీవేహ
మక్షికాః, ప్రధానమక్షికా తత్ర యది తిష్ఠతి సంస్థితం. ౫౭. తదా ప్రజే
ద్విశంత్యాంతు సంవ్రజే న్మక్షికాగణః, అన్వయవ్యతిరేకాభ్యాం వాగాద్యై
రపి నిశ్చితం. ౫౮. విధారకత్వం ప్రాణస్య తత స్తే కుర్వతే స్తుతిం, అగ్ని స్సూర్య
శ్చ పర్జన్యో విద్యుదాదిసమన్వితః. ౫౯. మఘవా పంచభూతాని సోమో ఽపి
సదసచ్చయత్, విశ్వం త్వమసి తత్సర్వం నామరూపక్రియాత్మకం. ౬౦. త్వ

ర్యేవ రథచక్రస్య నాభౌ యద్వ దరాః స్థితాః, చతుర్విధానాం భూతానాం రూపత స్త్వం ప్రజాయసే. ౬౧. విరా డ్ఢిరణ్యగర్భశ్చ భవానేవ నచాపరః, విభూతిమంతి సత్వాని జగత్యస్మిన్ హి యాని భోః. ౬౨. స్వధాస్వాహాన్వితాన్యత్ర ప్రాణరూపాణి తాని వై, సర్వేంద్రియగతా యా తే తనుః ప్రాణాపతిష్ఠతే. ౬౩. శివాం తాం కురు తేఽస్మాత్త్వో మోత్క్రమీః కర్హిచి ద్విభో, ప్రాణస్యేదం వశే సర్వం త్రిదివే యత్ప్రతిష్ఠితం. ౬౪. మాతేవ పుత్రాన్ రక్ష త్వం శ్రియం ప్రజ్ఞాం విధేహి నః, ప్రాణం శ్రేష్ఠం వినిశ్చిత్య తస్మి న్నుపరతే సతి. ౬౫.

## తృతీయప్రశ్నవివరణమ్.

ఆశ్వలాయననామా స కౌసల్యః పృష్టవా న్మునిం, భగవన్ పిప్పలాదాయం కుతః ప్రాణో విజాయతే. ౬౬. శరీరే వా కథం గచ్ఛే దాత్మానం చ కథం హి సః, విభజ్య సర్వదేహేషు ప్రాణ స్తిష్ఠతి తద్వద. ౬౭. కేనాయ ముత్క్రమం గచ్ఛే త్కథం చైష విధారయేత్, బాహ్య మాధ్యాత్మికం సర్వం జగ దేత చ్చరాచరం. ౬౮. ఏవం పృష్ట స్తదా ప్రాహ పిప్పలాదోఽథ తం ప్రతి, అతి ప్రశ్నా నిమాన్ యస్మా త్పృచ్ఛసి త్వం మునేఽత్ర భోః. ౬౯. బ్రహ్మిష్ఠోఽసి తత స్తుభ్యం వక్ష్యామ్యేత త్త్వయేరితం, ఆత్మనో జాయతే ప్రాణః సదా ఛాయేవ దేహతః. ౭౦. మనఃకృతైః కర్మభి శ్చ సర్వదేహ మయం ప్రజేత్, మనోఽత్ర కురుతే కర్మ శుభం వాఽశుభ మేవ వా. ౭౧. భుంక్తే తదేవ నిఖిలం ఫల మాత్మప్రసాదతః, తస్యైవ కర్మణా ప్రాణః శరీరపరిరక్షకః. ౭౨. శరీరం చాప్నుయా న్నిత్య మాత్మనో రూ జనిం గతః, కర్మాణి త్రివిధాన్యత్ర పుణ్యపాపాత్మకా న్యపి. ౭౩. దేహేంద్రియమనోహేతు స్త్రైవిధ్యా త్సర్వదేహినాం, ఇంద్రియాణి చ దేహోఽపి న స్వతంత్రః కదాచన. ౭౪. కర్మ కర్తుం ప్రభుః కింతు మనసా సమధిష్ఠితః, అమనస్కస్య యత్కర్మ దేహేంద్రియగణస్య చ. ౭౫. నతత్పుణ్యంచ

పాపంవా శాస్త్రేషు పరిపఠ్యతే, యద్యప్యబుద్ధిపూర్వాణాం ప్రాయశ్చిత్తి
ర్హి కర్మణాం. ౨౬. ఉక్తా తథా ఽపి మనసా యోగే సత్యేవ సా భవేత్,
అబుద్ధిపూర్వం హి కృతం మయేత్యేవం విచార్య సః. ౨౭. మనసా కురుతే
పశ్చాత్ప్రాయశ్చిత్తం నచాన్యథా, మనోయోగా త్తత స్తస్య పుణ్యం
పాపం చ తద్భవేత్. ౨౮. అనుష్ఠిత మబుద్ధ్యా య స్స్యాన్యథా కర్హిచి
త్క్వచిత్, ఆత్మనో నైవ కర్తృత్వం భోక్తృత్వం వా ఽపి విద్యతే. ౨౯.
అవిక్రియత్వత స్తస్మా త్సర్వం తన్మనసి స్థితం, మన ఏవ తతః పాపం
పుణ్యం వా కురుతే సదా. ౩౦. తాభ్యాం చ సర్వ మేవేదం భవే ద్దేహేం
ద్రియాదికం, ప్రాణో ఽపిచ తత స్తాభ్యాం దేహ మాయాతి పాలకః. ౩౧.
ఆత్మానం ప్రవిభజ్యైష పంచధా దేహసంశ్రితః, నియుంక్తే మంత్రిణో యద్వ
ద్రాజేంద్రియగణం తథా. ౩౨. తత్ర తత్ర నియుంక్తే ఽసౌ ప్రాణో వ్యాపా
రకారకః, పాయూపస్థగతో ఽపానః ప్రాణస్తుసుషిస్థితః. ౩౩. మూర్ధ
న్యాధారయో ర్మధ్యే సమాన స్సర్వదేహగః, కోట్యో ద్వాసప్తతి స్తద్వ
త్సహస్రాణి దశైవచ. ౩౪. శత మేకాధికం నాడ్యో హృదయస్థా హి దేహి
నాం, ఏకా తత్ర తు ముఖ్యా స్యా త్తథా స్కంధా దశాపరాః. ౩౫.
దశానా మపి శాఖా స్స్యుః ప్రత్యేకం నవసంఖ్యయా, స్కంధశాఖాసమే
తానాం నాడీనాం తు శతస్య హి. ౩౬. ప్రధాననాడీం హిత్వా చ ప్రత్యే
కం స్యా చ్ఛతం శతం, ప్రత్యేకశతకానాం తు తాసాం ప్రత్యేక మేవచ.
౩౭. ద్వాసప్తతిసహస్రాణి నాడ్యః ప్రోక్తా మనీషిభిః, తాసు వ్యాన శ్చర
త్యేష ముఖ్యాం నాడీం విహాయ తాం. ౩౮. ఏకయా ఽయ ముదానో
ఽయం ప్రజత్యూర్ధ్వే సదైవ సః, సుఖదం పుణ్యతో లోకం నయే త్పాపా
చ్చ దుఃఖదం. ౩౯. సుఖదుఃఖప్రదం తద్వ దుభాభ్యా మపి దేహినః, కర్మ
ణైవ తత స్తస్య హ్యుత్క్రమో దేహతః స్మృతః. ౪౦. ఏతైః ప్రాణాదిభి
ర్భేదైశ్చక్షురాద్యై శ్చ సర్వదా, అంత ర్విధారయే దేవ ఆదిత్యాద్యై శ్చ
బాహ్యతః. ౪౧. చక్షురాదిత్యయో ర్భేదో నైవ ప్రాణస్వరూపయోః, పృథి

వ్యపానయో స్తద్వ దిహాకాశసమానయోః. ౯౨. వ్యానవాయ్వో స్తథైవ స్యా త్తథా తేజఉదానయోః. తేజస్యుపరతే యస్మా జ్జ్ఞానోష్మాదిస్వరూపిణి. ౯౩. ప్రాణం ప్రయాతి జీవో ఽయం ప్రాణో లోకాంతరం నయేత్, తేజ సోదానరూపేణ సంయుక్తో ఽత్క్రామయో ఽపిచ. ౯౪. అంతే య శ్చేత సా ఽనేన సంస్కృతః కర్మరూపతః, మానసేనాత్మనా చైక ఇంద్రియై స్సంగతేనచ. ౯౫. ప్రాణ మేవం మయో క్తం యో జానీయా త్పురుష స్సదా, తస్య విద్యాదిరూపేయం సంతతి ర్న ప్రహీయతే. ౯౬. అమృత శ్చాత్మ విజ్ఞానా త్ప్రాణవిద్యాసముత్థితాత్, భవే ద్దుఃఖం యతో భూయో న ప్రజే త్కుర్హిచి త్క్వచిత్. ౯౭.

## చతుర్థప్రశ్నవివరణమ్.

అథ తస్మి న్నుపరతే గార్గ్య స్సౌర్యాయణి ర్వచః, ఇద మాహ వినీతాత్మా పిప్పలాదం మునీశ్వరం. ౯౮. స్వపంతి కాని వపుషి కాని జాగ్రతి సర్వదా, స్వప్నా న్పశ్యే చ్చ కతరో దేవః కస్య సుఖం వ్రజేత్. ౯౯. ప్రాణాదికాశ్చ సర్వే ఽమీ ఆధారే కుత్ర తస్థి రే, ఏవం పృష్ట స్తదా తేన పిప్పలాద స్త మబ్రవీత్. ౧౦౦. చక్షురాదీని సర్వాణి స్వపంతి స్వప్నదర్శనే, గత్వైకతాం మనస్యత్ర సుషుప్తౌ సమనాంస్యపి. ౧౦౧. ప్రాణాపానాదయః పంచ జాగ్రత్యగ్నిసమన్వితాః, పచ్యతే శయనే యస్మా దన్నం జఠరసంస్థితం. ౧౦౨. ప్రాణ ఆహవనీయాఖ్యో గార్హపత్యో ఽప్యపానకః, వ్యానో ఽన్వాహార్యపచన స్సమానో ఽపి సమో ఽగ్నిషు. ౧౦౩. ఉచ్ఛ్వాసమపి నిశ్వాస మాహుతీ య న్నయే దయం, సమే అస్యాగ్నిహోత్రస్య హ్యుదానః ఫలమీరితః. ౧౦౪. యజమానో మన స్తత్ర సుషుప్తౌ త మహర్నిశం, ప్రాణాగ్నయో బ్రహ్మలోకే గమయంతి హృదంబుజే. ౧౦౫. మన ఏవ తతః స్వాత్మచైతన్యపరిదీపితం, పశ్యే త్స్వప్నం సుఖం గచ్ఛే త్సుప్తౌ సంసారవర్జితం. ౧౦౬. మనస్థితో య ఆత్మా ఽయం చైతన్య వపు రీరితః,

ప్రాణాదికం జగత్సర్వం తస్మి న్నేవావతిష్ఠతే. ౧౦౭. వాసవృక్షే యథా లోకే పక్షిణో౽నేకదిగ్గతాః, పృథివ్యాదీని భూతాని గుణై స్సర్వై ర్నిజై స్సహ. ౧౦౮. చక్షురాదీన్యపి తదా జ్ఞానకర్మేంద్రియాణి హి, చతుర్విధాంతః కరణం ప్రాణాః పంచవిధా అపి. ౧౦౯. సజీవఇంద్రియాదీనాం వ్యాపారై రపి సంయుతః, ఆత్మన్యత్ర స్థిత స్సో౽య మింద్రియై ర్వివిధై రపి. ౧౧౦. వ్యాపారాణాం హి సర్వేషాం కర్తా భేదవివర్జితః, ద్రష్టృత్వాదిగుణో జీవ సంజ్ఞో౽పి పరమేశ్వరః. ౧౧౧. య స్త్వేవం పురుషం సంతం మానసం సర్వ సంశ్రయం, స్థూలసూక్ష్మశరీరాభ్యాం రహితం మాయయా౽పిచ. ౧౧౨. అక్షరం స్వప్రకాశాఖ్య మానందాత్మాన మీశ్వరం, జానీతే సతు సర్వం హి సామాన్యాచ్చ విశేషతః. ౧౧౩. జానీతే సంస్కృతే స్తాపా ద్విముక్తశ్చ భవే త్సదా, యత్ర జీవ స్తథా ప్రాణా భూతేంద్రియసమన్వితాః. ౧౧౪. స్థితా యో వేద తం గచ్ఛే త్సర్వవి త్స పరంపదం,

## పంచమప్రశ్నవివరణమ్.

సత్యకామో౽థ శైబ్యో౽ముం పప్రచ్ఛానంతరం మునిం. ౧౧౫. భగవన్ మరణాంతం య ఓంకారధ్యానసంయుతః, కతమం తేన లోకం స జయే దేత ద్వదాధునా. ౧౧౬. ఇత్యుక్తః పిప్పలాద స్త మిదం వచన మబ్రవీత్, బ్రహ్మణః పరమస్యాయ మపరస్యచ సర్వదా. ౧౧౭. అభిధాన మభిన్న స్సనోంకార ఇతి గీయతే, అమునా బ్రహ్మ పరమ మపరం వా పుమాన్ ప్రజేత్. ౧౧౮. మాత్రాభేదా త్ఫలేభేదః కథితో వేదవాదిభిః, ఏకద్విత్రిక్రమా ద్భూస్వర్బ్రహ్మలోకాః ఫలానిహి. ౧౧౯. ఋగ్యజుస్సామభి ర్నీతః క్రమా త్ప్రాప్నోత్యుపాసకః, బ్రహ్మలోకం త్రిమాత్రేణ యతో౽నా వృత్తిసంజ్ఞితం. ౧౨౦. వ్రజే త్తేన త్రిమాత్రో౽యం ముముక్షో శ్శ్రుత ఈరితః, త్రిమాత్రః కథితః సో౽య మోంకారో బ్రహ్మలోకదః. ౧౨౧. మాత్రాద్వయంతు సంసారసుఖదం పరికీర్తితం, భూమి మృగ్భి ర్యజుర్భిః స్వః

బ్రహ్మలోకం చ సామభిః. ౧౨౨. ఓంకారా త్సర్వమేవైతి యత స్తస్మా
దయం మహాన్,

## షష్ఠప్రశ్నవివరణమ్.

భారద్వాజ స్సుకేశాఖ్యః పప్రచ్ఛైన మథాగతే. ౧౨౩. స్వస్యావసర
ఆత్మానం పిప్పలాదం మునీశ్వరం. భగవన్ షోడశకల ఆత్మా యః పరికీర్తితః.
౧౨౪. తదర్థ మహ మత్యర్థం మననాని సమాప్తవాన్, హిరణ్యనాభో నృప
తిః కోసలానాం కదాచన. ౧౨౫. మామగా త్ప్రష్టు మాత్మాన మేనం వినయ
సంయుతః, తేన పృష్టో ఽహ మప్యేన మిదం వచన ముక్తవాన్. ౧౨౬.
పురుషం షోడశకలం నాహం జానామి భూపతే, స్వప్నే ఽపి భూపతే
నాహ మనృతం వచ్మి కర్హిచిత్. ౧౨౭. పశ్య న్ననృతవాక్యస్య ఫలం
దుఃఖం సుదారుణం, సమూల ఏవ శుష్యే త్స లోకద్వయఫలం వినా. ౧౨౮.
అనృతం యో వదే త్తాదృగ్వపి పురుషః పరిమోహితః, ఇత్యుక్తే రాజపుత్ర
స్స తూష్ణీంభూతో గత స్తతః. ౧౨౯. మహ్యం తం పురుషం బ్రహ్మన్
వ్యాఖ్యాతు మధునా ఽర్హసి, ఏవం పృష్ట స్తదా ప్రాహ పిప్పలాదో మునీ
శ్వరః. ౧౩౦. భారద్వాజం పుమా నేష న దూరే కస్యచి త్క్వచిత్, ఇహై
వాంతః శ్శరీరే ఽస్మిన్ పుమా నాస్తే మహేశ్వరః. ౧౩౧. యస్మిన్ సంతి
కలా నిత్యం షోడశాపి మహాత్మని, సో ఽయ మంతశ్శరీరస్థః పురుషో జగ
దీశ్వరః. ౧౩౨. జగదుత్పత్తితః పూర్వ మీక్షాంచక్రే సిసృక్షయా, ఏవం
జరాయునిర్మాణం కర్తుకామో మహేశ్వరః. ౧౩౩. అహం సర్వగతో
దేహే స్థితః కేనాత్ర సంస్థితిం, ఉత్క్రాంత్యాదిగుణాం గంతా విక్రియా
పరివర్జితః. ౧౩౪. ఏవం విచింత్య భగవాన్ స్వస్యోత్క్రాంత్యాదిహేతుకం,
ప్రాణం పంచాత్మకం ధ్యాత్వా సృష్టవా న్ప్రథమం ప్రభుః. ౧౩౫. ప్రాణో
పాధి రయం దేవో మృత్యురూపో మహేశ్వరః, ధియ మాస్తిక్యరూపాం
తాం శ్రద్ధాం పూర్వం ససర్జ సః. ౧౩౬. పంచభూతాని తదను జ్ఞానకర్మేంద్రి

యాణిచ, మనసా సహితాన్యన్న మన్నా ద్వీర్యం శరీరిణాం. ౧౩౭. తత స్తప శ్చ కర్మాణి లోకవేదాశ్రితాని చ, వేదాధ్యయన మప్యేత త్పూర్వం యత్కర్మణాం భవేత్. ౧౩౮. వేద మంత్రాదిరూపా శ్చ ప్రాణా దేవ విని ర్గతాః, అన్నాదినా తత స్తే ఽపి స్యు రన్నాదే ర్వినిర్గతాః.౧౩౯. కర్మభ్యో నిఖిలా లోకాః సుఖదుఃఖాత్మకా హి యే, లోకేషు నామ య న్నాశం ముక్తస్యాపి న గచ్ఛతి. ౧౪౦. ఆసర్వభూతవిలయ మనంత మితి గీయతే, ముక్తస్యైతాః కలా స్సర్వాః పురుషం ప్రాప్య నిర్గుణం. ౧౪౧. స్వకారణే వినశ్యంతి సముద్ర మివ సింధవః, నద్యో యథా స్వకీయాని రూపాణి సహ నామభిః. ౧౪౨. త్యక్త్వా యాంతి సముద్రస్య నామరూపే సముద్ర గాః, ముక్తస్యైతాః కలాఃస్వస్య నామరూపవివర్జితాః. ౧౪౩. పుంస ఏవ ప్రయాంత్యేతా నామరూపే మహాత్మనః, నామరూపవిహీనస్య నిష్కలస్య పరాత్మనః. ౧౪౪. ఆనందాత్మా పుమా నేష స్వప్రభో నిష్కలో ఽమృతః, రథనాభౌ వరా యద్వ త్కలా అస్మిం స్తథా స్థితాః. ౧౪౫. ఏవం విజాన తాం పుంసాం న పున ర్మృత్యుజం భయం, భవే దేత చ్ఛరీరస్య పాతతః పరతః క్వచిత్. ౧౪౬. భారద్వాజ మిదం ప్రోచ్య పునస్సర్వా నభాషత, పిపాసా దోషమిలితాన్ షడపి ద్విజసత్తమాన్. ౧౪౭.ఏతావదేవ జానామి ద్విజా బ్రహ్మాహ మవ్యయం, నాతఃపరం కిమప్యస్తి నజానామ్యేత ఏవ తత్. ౧౪౮. ఇత్యుక్తా అర్చయామాసు స్తం మునిం తే ద్విజోత్తమాః, దేవవద్య శసా దేవ మభాషంత చ తం ప్రతి. ౧౪౯. ఛిన్నా స్తే సంశయా బ్రహ్మ న్కృతార్థా శ్చ వయం కృతాః, దర్శితం చ పరం బ్రహ్మ మాయాతః పర తో హి యత్. ౧౫౦. అద్య బ్రహ్మన్ వయం జాతా స్త్వత్తో ఽమీ బ్రాహ్మణోత్తమాః, తతో మాతా పితా చ త్వ మస్మాకం నాపరః క్వచిత్. ౧౫౧.త్వాదృశేభ్యో నమస్కారో హ్యస్మాకం భవతా త్వదా,భవతా కర్ణ ధారేణ తారితా దుస్తరం వయం. ౧౫౨. అవిద్యావారిధిం యత్ర గ్రాహాః కామాదయః శ్రితాః, ఏవముక్తే ఽథ తాన్ సర్వాన్ పిప్పలాదో వ్యవ

ర్జయత్. ౧౫౩. యథాసుఖం యథాన్యాయం స్వయం చ గతవాన్మునిః, ఆత్మజ్ఞాన మిదం శుద్ధచేతోభి స్సాత్వికై స్సదా. ౧౫౪. శ్రావ్యతే బ్రహ్మనిష్ఠేన మహాతా గురుణేరితం, నృసింహోపాసకా యద్వద్దేవా స్సంశుద్ధమానసాః. ౧౫౫. ప్రాప్తవంతః పురా బ్రహ్మగురుణా బ్రహ్మణేరితం, ఇతి తే కథితం సర్వం పిప్పలాదేన కీర్తితం. ౧౫౬. జ్ఞానం య ద్భవతా పృష్టం కిమన్యచ్ఛ్రోతు మిచ్ఛసి. ౧౫౭.

ఇతి శ్రీమత్ పరమహంసపరివ్రాజకాచార్యానందాత్మపూజ్య
పాదశిష్యేణ శంకరానందభగవతా విరచితే ఉపనిష
ద్రత్న ఆత్మపురాణే ప్రశ్నసారార్థప్రకాశే
పిప్పలాదసుకేశపరివాదో నామ
సప్తదశో ఽధ్యాయః
సమాప్తః.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే
శ్రీ 'రామ' ప్రెస్సున ముద్రితము.—1932—1000.